విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు
సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న
మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్
మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా
విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల
సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా
విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136

RNI NO:APTEL16151

జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి: 03 | సంచిక :122 | శనివారం, నవంబర్ 30, 2024 | ఎడిటర్: వేణుగోపాల్‌రెడ్డి | పేజీలు : 8 | వెల: రూ.2

నేడు పాలమూరులో రైతు పండుగ బహిరంగ సభ

హాజరుకానున్న ముఖ్యమంత్రి రేవంత్

లక్షమంది రైతులు వస్తారని అంచనా

సాంకేతిక కారణాలతో నిలిచిన రూ.2 లక్షలు.. ఆపై రుణమాఫీ నిధులు విడుదల చేసే అవకాశం

రైతు భరోసాపైనా శుభవార్త చెబుతారని అన్నదాతల్లో ఆశలు

మహబూబ్‌నగర్: రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం పూర్తికానున్న సందర్భంగా ప్రజాపాలన విజయోత్సవాలను నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా మహబూబ్‌నగర్ జిల్లా అమిస్తాపూర్‌లో ప్రతిష్టాత్మకంగా ఈ నెల 28 నుంచి మూడు రోజుల పాటు చేపట్టిన రైతు పండుగ సదస్సుకు శనివారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హాజరుకానున్నారు. వ్యవసాయం, దాని అనుబంధ రంగాలకు సంబంధించి వ్యవసాయ యాంత్రీకరణ.. నూతన సాంకేతిక విధానాలు, ప్రకృతి వ్యవసాయం వంటి అంశాలపై ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించిన అనంతరం అక్కడే మైదానంలో ఏర్పాటు చేసిన బహిరంగసభలో పాల్గొంటారు.

సీఎం రాక ఇలా.. : సీఎం రేవంత్ శనివారం మధ్యాహ్నం 3 గంటలకు ఆయన స్వగృహం నుంచి బయలుదేరి రోడ్డు మార్గంలో బేగంపేట విమానాశ్రయానికి చేరుకుంటారు. అక్కడి నుంచి హెలీకాప్టర్‌లో సాయంత్రం 3:30 గంటల వరకు మహబూబ్‌నగర్ జిల్లా అమిస్తాపూర్‌కు వస్తారు. సమీపంలోని రైతు పండుగ సదస్సుకు చేరుకొని స్టాళ్లను పరిశీలిస్తారు. అనంతరం నాలుగున్నర గంటలకు బహిరంగ సభలో ప్రజలనుద్దేశించి ప్రసంగిస్తారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి , మంత్రులు ఉత్తమ్, తుమ్మల నాగేశ్వరరావు, జూపల్లి కృష్ణారావుతోపాటు మరికొందరు మంత్రులు సైతం సదస్సుకు హాజరుకానున్నట్టు తెలుస్తోంది. బహిరంగసభ ముగిశాక సాయంత్రం ఆరుగంటలకు తిరుగు పయనమై హైదరాబాద్‌లోని తన నివాసానికి సీఎం చేరుకుంటారు.

భారీగా రైతుల సమీకరణ..

బహిరంగసభకు అధికార యంత్రాంగం భారీగా ఏర్పాట్లు చేసింది. ప్రభుత్వం రైతు పండుగను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న నేపథ్యంలో రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి రైతులను సమీకరించే బాధ్యత కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు తీసుకున్నారు. మహబూబ్‌నగర్ రీజియన్ నుంచి ఆర్టీసీ 657 బస్సులను కేటాయించింది. వీటితోపాటు ప్రైవేట్ బస్సులు, జీబులు తదితర వాహనాల్లో

(మిగతా 2వ పేజీలో)

భూచోళ్ల భరతం పడదాం!

సహకరించిన సిబ్బందిపై క్రిమినల్ కేసులు

ఎంతటివారైనా వదిలిపెట్టొద్దు.. రెవెన్యూ శాఖకు సీఎం ఆదేశాలు

22ఏ నుంచి డీ-నోటిపై చేసిన భూమి 4,21,433 ఎకరాలు!

ప్రజలు బాధలు పడేది రెవెన్యూ శాఖతోనే.. జనాలను తిప్పించుకోవడం, వేధించడం కొందరు అధికారులకు అలవాటైంది

భూ రికార్డులు, ధ్రువీకరణ పత్రాల కోసం ఇంకా మీపైనే ఆధారపడాలా?

రీవెరిఫికేషన్ నివేదిక ఆధారంగా చర్యలు.. సమీక్షలో సీఎం స్పష్టీకరణ

ప్రభుత్వ భూములను దోచుకున్న ప్రైవేటు భూరాబందులు, వారికి సహకరించిన రెవెన్యూ సిబ్బందిపై ఉక్కుపాదం మోపాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్ణయించారు. భూ దురాక్రమణదారులకు, ప్రభుత్వ భూములను అక్రమంగా స్వాహాచేసిన వారికి రెవెన్యూ వ్యవస్థను దాసోహం చేసి.. అక్రమాల్లో కీలక భాగస్వాములుగా మారిన అధికారులపై పక్కా ఆధారాలతో క్రిమినల్ కేసులు నమోదు చేయాలని రెవెన్యూ శాఖను ఆదేశించారు. అక్రమార్కులు ఎంతటివారైనా వదిలిపెట్టకూడదని, ప్రభుత్వ భూములను దోచిపెట్టినందుకు బాధ్యులైన వారు ఎట్టిపరిస్థితుల్లో తప్పించుకోకుండా చర్యలు చేపట్టాలని దిశానిర్దేశం చేశారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు క్రిమినల్ కేసు పెట్టినట్లుగా ఉండకూడదని, ఫిర్యాదును చూడగానే ఆభియోగాలు ఎదుర్కొనే అధికారి ఎంతటి చట్టఉల్లంఘనలకు పాల్పడ్డారో తెలిసేలా స్పష్టమైన ఆధారాలు జతచేయాలని స్పష్టం చేశారు. శుక్రవారం సాయంత్రం ఇక్కడి సచివాలయంలో సీఎం సమీక్ష నిర్వహించారు. రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్, స్పెషల్ సీఎస్ ఆర్.పి.సిసోడియా, సీసీఎల్ఏ జయలక్ష్మి, అదనపు సీసీఎల్ఏ ప్రభాకర్‌రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు. అసైన్డ్, చుక్కుల, షరతుగల

(మిగతా 2వ పేజీలో)

గుజరాత్ గులాములు ఓ పక్క.. ఢిల్లీ కీలుబొమ్మలు మరో పక్క

వీళ్లతో తెలంగాణ ఆత్మగౌరవం, అస్తిత్వానికి పొంచి ఉన్న ప్రమాదం

సమైక్యాంధ్ర సంచులు మోసిన తెలంగాణ ద్రోహి సీఎం రేవంత్‌రెడ్డి

సోనియా లేకుంటే.. తెలంగాణ అడుకుతినేదని సీఎం అంటుండు

ఉద్యమాన్ని అవమానిస్తున్నడు.. అదానీ తొక్కుకుంట వస్తున్నడు

భాస్వరమై మండాలె.. ఈ తరంలోనూ ఉద్యమ స్ఫూర్తి నింపాలె

తెలంగాణ గొంతు బీఆర్ఎస్ ఒక్కటే.. లగచర్ల విజయం ప్రజలదే

తెలంగాణ దీక్షా దివస్ బహిరంగ సభలో మాజీ మంత్రి కేటీఆర్

స్మగ్లింగ్‌కు అడ్డాగా కాకినాడ పోర్టు

అధికారుల నిర్లక్ష్యంతో దేశ భద్రతకు తీవ్ర ముప్పు

అత్యంత ప్రమాదకర పోర్టుగా కేంద్రానికి లేఖ రాస్తా

రేషన్ బియ్యం మాఫియా నెట్‌వర్క్‌ను కట్టడి చేస్తా

తనిఖీలకు వస్తానంటే 2 నెలలుగా అడ్డుకుంటున్నారు

సముద్రంలో ఓడపైకి వెళ్లడం కుదరదని అబద్ధాలు

డిప్యూటీ సీఎంగా నాకే అధికారులు సహకరించలేదు

కాకినాడ పోర్టులో మీడియాతో పవన్ కల్యాణ్

కాకినాడ, నవంబరు 29 : కాకినాడ పోర్టు రేషన్ బియ్యం స్మగ్లింగ్‌కు అడ్డాగా మారిపోయిందని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ధ్వజమెత్తారు. ఇంత భారీగా బియ్యం అక్రమ రవాణా జరుగుతుంటే అధికారులు ఏం చేస్తున్నారని మండిపడ్డారు. తీరప్రాంత జిల్లాల్లో ఏ మాత్రం భద్రత లేకపోవడంపై ఆందోళన వ్యక్తంచేశారు. ఇది దేశ భద్రతకే తీవ్ర ముప్పుగా పరిగణిస్తుందన్నారు. పోర్టు నుంచి యథేచ్ఛగా బియ్యం అక్రమ రవాణా జరుగుతున్నప్పుడు

(మిగతా 2వ పేజీలో)

ఒకే ఎఫ్ఐఆర్‌పై విచారణ చేపట్టండి

నరేందర్‌రెడ్డిపై కేసులో పోలీసులకు హైకోర్టు ఆదేశం

తహసీల్దార్, డీఎస్పీ ఫిర్యాదులపై ఎఫ్ఐఆర్‌లు కొట్టివేత

కుట్ర అన్న ఆరోపణే తప్ప.. ఎఫ్ఐఆర్‌లలో అతని పేరు లేదు

హైదరాబాద్: లగచర్ల ఘటనకు సంబంధించి బొంరాస్‌పేట్ పోలీస్‌స్టేషన్‌లో బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డిపై ఒకే ఎఫ్ఐఆర్(153/2024)తో దర్యాప్తు జరపాలని పోలీసులను హైకోర్టు ఆదేశించింది. అయితే ఫిర్యాదు చేసిన దుద్యాల తహసీల్దార్ కర్ర కిషన్, వికారాబాద్ డీఎస్పీ బి.జానయ్యల స్టేట్‌మెంట్ రికార్డు చేయొచ్చని దర్యాప్తు అధికారికి స్వేచ్ఛనిచ్చింది. ఒకవేళ ఇప్పటికే రికార్డు చేస్తే వాటిని కూడా 153 ఎఫ్ఐఆర్ కింద తీసుకున్నట్టే పరిగణించాలని స్పష్టం చేసింది. నరేందర్‌రెడ్డి పిటిషన్‌ను అనుమతించింది. ఈ నెల 11న లగచర్లలో కలెక్టర్ సహా పలువురు అధికారులపై జరిగిన దాడి వెనుక నరేందర్‌రెడ్డి ఉన్నారని

(మిగతా 2వ పేజీలో)

పార్టీ బలోపేతం కోసం కఠిన నిర్ణయాలు

ఈవీఎంల వల్లే ఎన్నికల ప్రక్రియపై అనుమానాలు

ప్రత్యర్థులకు మించిన వ్యూహ రచన చేయాలి

సీడబ్ల్యూసీ భేటీలో కాంగ్రెస్ చీఫ్ ఖర్గే వ్యాఖ్యలు

గుజరాత్ గులాములు ఓ పక్క.. ఢిల్లీ కీలుబొమ్మలు మరో పక్క

వీళ్లతో తెలంగాణ ఆత్మగౌరవం, అస్తిత్వానికి పొంచి ఉన్న ప్రమాదం

సమైక్యాంధ్ర సంచులు మోసిన తెలంగాణ ద్రోహి సీఎం రేవంత్‌రెడ్డి

సోనియా లేకుంటే.. తెలంగాణ అడుకుతినేదని సీఎం అంటుండు

ఉద్యమాన్ని అవమానిస్తున్నడు.. అదానీ తొక్కుకుంట వస్తున్నడు

భాస్వరమై మండాలె.. ఈ తరంలోనూ ఉద్యమ స్ఫూర్తి నింపాలె

తెలంగాణ గొంతు బీఆర్ఎస్ ఒక్కటే.. లగచర్ల విజయం ప్రజలదే

తెలంగాణ దీక్షా దివస్ బహిరంగ సభలో మాజీ మంత్రి కేటీఆర్

హైదరాబాద్, నవంబర్ 29 : 15 ఏండ్ల క్రితం కేసీఆర్ ఉకు సంకల్పంతో 'తెలంగాణ వచ్చుడో.. కేసీఆర్ సచ్చుడో' అంటూ జన సామాన్యులను తట్టి తన ప్రాణాన్ని పణంగా పెట్టి ఆమరణ దీక్ష చేసి రాష్ట్రాన్ని సాధించి పెట్టారని, పదేండ్లపాలనలో మహోన్నతంగా అభివృద్ధి చేసి చూపించారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ గుర్తుచేశారు. అబద్ధాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ 11 నెలల పాలనలోనే రాష్ట్రానికి పూడ్చలేని నష్టం కలిగిచిందని, నిన్నమొన్నటి దాకా అణగిమణగి ఉన్న కొన్ని శక్తులు కేసీఆర్ దిగిపోగానే రెచ్చిపోతున్నాయ ని, ఓవైపు గుజరాత్ గులాములు, మరోవైపు ఢిల్లీ కీలుబొమ్మలతో తెలంగాణ అస్తిత్వానికి, ఆత్మగౌరవానికి ప్రమాదం పొంచి ఉన్నదని హెచ్చరించారు. తెలంగాణ ప్రజల పరిరక్షణ కో సం మరోసారి దీక్ష చేయాల్సిన అవసరం ఉన్నదని పిలుపునిచ్చారు. ఈ దీక్షా దివస్ సందర్భంగా 14 ఏండ్ల పోరాట చరిత్రను మననం చేసుకొని ఈ తరంలోనూ ఆత్మగౌరవ స్ఫూర్తి ని రగిలించాలని కోరారు. దీక్షా దివస్ సందర్భంగా శుక్రవారం తెలంగాణభవన్, కరీంనగర్ జిల్లా అల్గునూర్‌లో ఏర్పాటు చేసిన సభ ల్లో కేటీఆర్ ప్రసంగించారు. 33 జిల్లాల్లో దీక్షా దివస్‌ను పెద్ద ఎత్తున విజయవంతం చేసిన పా ర్టీ శ్రేణులకు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో పాల్గొనేందుకు బంజారా బిడ్డలు వచ్చారని, వారి కళారూపాలను ప్రదర్శించేందుకు ప్రయత్నిస్తే ఈ ప్రభుత్వం లేకిగా ప్రవర్తించిందని ఆగ్రహం వ్యక్తంచేశారు. తెలంగాణభవన్ వద్ద లైట్లు బంద్‌జేసి, కరెంట్ తీసేసి, బీఆర్ఎస్ బ్యానర్లను చింపివేసి చాలా నీచంగా వ్యవహరించిందని మండిపడ్డారు.

భూచోళ్ల భరతం పడదాం!

పట్టా భూముల ఫ్రీహోల్డ్‌పై సీఎం చర్చించారు. విశ్వసనీయ సమాచారం ప్రకారం.. రాష్ట్రంలో గత ఆరు నెలలుగా జరుగుతున్న భూ రికార్డుల పునఃపరిశీలన (రీవెరిఫికేషన్) నివేదికను సీసీఎల్ఏ ముఖ్యమంత్రికి అందించారు.నివేదిక ప్రకారం.. పలువురు రెవెన్యూ అధికారులు ఆంధ్రప్రదేశ్ అసైన్‌మెంట్ చట్టం-1977(పీఓటీ యాక్ట్), ఆంధ్రప్రదేశ్ రిజిస్ట్రేషన్ చట్టం-1908తోపాటు పలు రెవెన్యూ చట్టాలను ఉల్లంఘించి విలువైన భూములను ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టినట్లు తేలింది. ఫైళ్ల పునఃపరిశీలనలో అక్రమార్కులకు పాల్పడిందెవరో కూడా తేలింది. అలాంటివారిపై.. పీవోటీ చట్టం, రిజిస్ట్రేషన్ చట్ట ఉల్లంఘనలు, సర్వీసు రూల్స్ అతిక్రమణ, అక్రమార్కులతో చేతులు కలిపి ప్రభుత్వానికి నష్టం కలిగించడం, తప్పుడు నివేదికలు ఇవ్వడం, తప్పుడు రిపోర్టులు సృష్టించడం, ఫోర్జరీకి పాల్పడడం, ఫైళ్లను తారుమారు చేయడం వంటి అభియోగాలతో క్రిమినల్ కేసులు పెట్టాలని రెవెన్యూశాఖ ప్రాథమికంగా ప్రతిపాదించింది. ఇందుకు ముఖ్యమంత్రి గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు. తప్పు చేసిన అధికారి ఏ స్థాయిలో ఉన్నా చర్యలు తప్పవన్నారు. 'గత ప్రభుత్వంలో అక్రమాలకు పాల్పడిన వారు ఎంజాయ్‌చేశారు. మాకేం కాదులే అన్న ధీమా ప్రదర్శించారు. ఇప్పుడు చట్టం తన పని తాను చేయాలి. అక్రమార్కులను వదిలిపెట్టకూడదు" అని సీఎం దిశానిర్దేశం చేశారు. భూముల గోల్‌మాల్, ధ్రువీకరణ పత్రాల జారీ, అవినీతి కేసుల ప్రస్తావన వచ్చినప్పుడు ఆయన రెవెన్యూ శాఖపై ఆగ్రహం వ్యక్తం చేశారని తెలిసింది. తాను రెవెన్యూ మంత్రిగా ఉన్నప్పటి నుంచి ఇప్పటి వరకు శాఖ తీరే మారడం లేదన్నారు. ఒక్కసారి కుల ధ్రువీకరణ పత్రం జారీ చేశాక.. ఆ సర్టిఫికెట్ డేటానే అవసరం ఉన్న ప్రభుత్వ శాఖలు ఉపయోగించుకునేలా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.

డిసెంబరులో రెవెన్యూ సదస్సులు..

రెవెన్యూ సదస్సులను డిసెంబరులో నిర్వహించాలని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ప్రజల నుంచి వచ్చే విన్నపాలను, వాటి పరిష్కారానికి అధికారులిచ్చే ఆదేశాలను ఆన్‌లైన్‌లో పొందుపరచాలని చెప్పారు. ఆ విన్నపాల పరిష్కారంపై థర్డ్‌పార్టీ సంస్థతో ప్రత్యేక ఆడిటింగ్ నిర్వహించాలన్నారు. దీనివల్ల ప్రజా సమస్యల పరిష్కారం నిజంగా జరిగిందా.. లేదా? ఒక వేళ జరిగితే ప్రజలకు మేలు జరిగిందో లేదో నిర్ధారణ జరగాలని తెలిపారు. రీసర్వే జరిగిన గ్రామాల్లో ప్రజల నుంచి వస్తున్న ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలన్నారు.

అసైన్డ్‌గా చూపి మరీ డీ-నోటిఫై 1,665 ఎకరాలు కొట్టేసిన వైనం

జగన్ పాలనలో ప్రభుత్వ భూముల పరాధీనానికి పరాకాష్ఠ ఇది. అసైన్‌మెంట్ చేయకుండానే రికార్డులు సృష్టించి, ఆ భూములను అసైన్డ్‌గా చూపి వాటిని 22ఏ నుంచి డీ-నోటిఫై చేశారు. ఈ కేటగిరీలో ఏకంగా 1,665.80 ఎకరాల భూమిని ప్రైవేటు వ్యక్తులు కొట్టేశారు. ఇందుకు రెవెన్యూ అధికారులు సంపూర్ణంగా సహకరించారు. చెరువుశిఖం, కాలువ పోరంబోకు, ప్రభుత్వ భూమి, అసైన్‌మెంట్ పరిధిలో లేని మరో 6,500 ఎకరాలను కూడా అసైన్‌మెంట్ కింద చూపించి 22ఏ నుంచి అక్రమంగా డీ-నోటిఫై చేయించారు. రికార్డుల పునఃపరిశీలన తర్వాత భూముల అక్రమాలకు సంబంధించి తొలి పది స్థానాల్లో ఉన్న 10 మండలాలను రెవెన్యూ శాఖ ఎంపిక చేసింది. ఇవి శ్రీసత్యసాయి, చిత్తూరు, అన్నమయ్య జిల్లాల పరిధిలో ఉన్నాయి. ప్రభుత్వ భూములను అక్రమంగా, చట్టవిరుద్ధంగా పరుల పాల్జేసిన రెవెన్యూ అధికారులపై అసైన్డ్, ఇనాం, రిజిస్ట్రేషన్ చట్టాల ఉల్లంఘన కింద క్రిమినల్ కేసులు నమోదు చేయాలని, వారిపై సీసీ రూల్స్ ప్రకారం శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు. తొలుత భూముల అక్రమాలు జరిగిన టాప్-10 మండలాలు, డివిజన్ల పరిధిలోని అధికారులను గుర్తించి వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. అసైన్డ్ భూములను అక్రమంగా డీ-నోటిఫై చేసినందుకు, భూములను పరాధీనం చేసినందుకు పీవోటీ చట్టంలోని సెక్షన్ల ఆధారంగా కేసులు పెట్టనున్నారు. రిజిస్ట్రేషన్ చట్టంలోని 22(ఏ) ఉల్లంఘనకు పాల్పడినందుకు కూడా కేసులు పెడతారు. వేల ఎకరాల భూములను అక్రమంగా డీ-నోటిఫై చేయడంతోపాటు రిజిస్ట్రేషన్ చేసినందుకు సంబంధిత సబ్‌రిజిస్ట్రార్లపైనా కేసులు పెట్టనున్నారు. ఇందుకు తొలుత రెండు కేటగిరీల్లో టాప్ 10 మండలాల జాబితానే ప్రామాణికంగా తీసుకోనున్నారు.

ఇన్ని లక్షల ఎకరాలా.. సీఎం విస్మయం

సీసీఎల్ఏ నివేదిక ప్రకారం.. జగన్ జమానాలో 13,59,805 ఎకరాల అసైన్డ్, చుక్కల, ఇనాం, షరతుగల పట్టా భూములను నిషేధ భూముల జాబితా 22ఏ నుంచి డీ-నోటిఫై చేశారు. కూటమి ప్రభుత్వం ఆ భూముల రికార్డులను డిప్యూటీ కలెక్టర్ల బృందాలతో పునఃపరిశీలన చేయిస్తోంది. ఇప్పటి వరకు 13.48,254 ఎకరాల భూముల రికార్డుల పరిశీలన జరిగింది. ఇంకా 11,551 ఎకరాల రికార్డుల పరిశీలించాల్సి ఉంది. అసైన్డ్ భూముల (బదిలీ నిషేధం-పీవోటీ) చట్టం, జీవో 596, ఇనాం చట్టాలను ఉల్లంఘించి అక్రమంగా 22ఏ జాబితా నుంచి డీ-నోటిఫై చేసిన భూమి 4,21,433.97 ఎకరాలుగా తేల్చారు. ఈ గణాంకాలను చూసి ముఖ్యమంత్రి నివ్వెరపోయినట్లు తెలిసింది. 'ఇన్ని లక్షల ఎకరాలను అక్రమంగా డీ-నోటిఫై చేశారా? ఎంత దారుణం' అని ఆయన విస్మయం వ్యక్తం చేసినట్లు సమాచారం.

స్మగ్లింగ్‌కు అడ్డాగా కాకినాడ పోర్టు

భవిష్యత్తులో పేలుడు, మత్తు పదార్థాలు దిగుమతి కావని గ్యారెంటీ ఏంటని ప్రశ్నించారు. కాకినాడ అత్యంత ప్రమాదకరమైన పోర్టు అని ప్రధాని, కేంద్ర హోంశాఖకు లేఖ రాస్తానని పేర్కొన్నారు. పోర్టులో తనిఖీలకు వెళ్లాలనుకుంటే రెండునెలలుగా తనను అధికారులు అడ్డుకుంటున్నారని, తానొస్తే పదివేల కుటుంబాల జీవితాలు అతలాకుతులం అయిపోతాయని చెబుతూ తనకు సహకరించడం లేదని మండిపడ్డారు. తనిఖీల కోసం శుక్రవారం సముద్రం లోపల నౌకపైకి వెళ్తానంటే అక్కడా అధికారులు అడ్డుకున్నారని, ఏంటని నిలదీస్తే వాతావరణం బాగోలేదంటూ డిప్యూటీ సీఎం అయిన తనకే కథలు చెప్పారన్నారు. కాకినాడ పోర్టులో శుక్రవారం ఉపముఖ్యమంత్రి పర్యటించారు. కాకినాడ యాంకరేజ్ పోర్టులోని ఓ బార్జిలో ఎగుమతికి సిద్ధంగా ఉన్న రేషన్ బియ్యాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అధికారులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంత యథేచ్ఛగా రేషన్ బియ్యం విదేశాలకు ఎగుమతి అవుతుంటే ఏం చేస్తున్నారని, మాఫియాకు కొమ్ము కాస్తున్నారా అని మండిపడ్డారు. అనంతరం డీప్‌వాటర్ పోర్టు నుంచి సముద్రం లోపలకు అల్లకల్లోల వాతావరణంలోనే 9 మైళ్లు సాహసంతో కూడిన ప్రయాణం చేశారు. అక్కడ నౌక ద్వారా పశ్చిమ ఆఫ్రికా దేశాలకు ఎగుమతి చేయడానికి సిద్ధంగా ఉన్న బియ్యాన్ని తనిఖీ చేశారు. అనంతరం పవన్ కల్యాణ్ మీడియాతో మాట్లాడారు.

మాఫియాది పెద్ద నెట్‌వర్క్

"కాకినాడ పోర్టు బియ్యం స్మగ్లింగ్‌కు హబ్‌గా తయారైంది. హెూప్ ఐలాండ్‌ను అడ్డంపెట్టుకుని బియ్యం మాపియా రెచ్చిపోతోంది. గతంలో ఇక్కడ జరుగుతున్న అక్రమాలపై పోరాడితే మమ్మల్ని అడ్డుకున్నారు. ఆ తర్వాత డ్రోన్ల ద్వారా వీడియోలు తీయించి బియ్యం మాఫియా బండారం బయటపెట్టాం. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఈ మాఫియాను అరికడతామని చెప్పాం. దానికి తగ్గట్టుగా 51 వేల టన్నుల రేషన్ బియ్యం పట్టుకున్నాం. ఇక్కడి నుంచి రోజుకు 1,100 లారీల బియ్యం వెళ్తుంటే తనిఖీ చేయడానికి 11 మంది మాత్రమే సిబ్బంది ఉన్నారు. ఈ ముసుగులో రేషన్ బియ్యం వెళ్లిపోతున్నా ఆపేవారు లేరు. అడ్డుకోవాలని మేం ప్రయత్నిస్తుంటే అధికారులు సహకరించడం లేదు. బియ్యం మాఫియా చాలా పెద్ద నెట్‌వర్క్ నడుపుతోంది. పోర్టు ఉన్నది ఎగుమతుల కోసం.. అంతేకానీ స్మగ్లింగ్ కోసం కాదు. దీనిపై పదివేల మంది కార్మికుల కుటుంబాలు ఆధారపడి ఉన్నాయి. ఇక్కడ తనిఖీల కోసం వస్తానని నేను అధికారులకు సమాచారం ఇస్తే రావద్దని రెండు నెలలుగా అడ్డుకుంటున్నారు. డిప్యూటీ సీఎం అయిన నాకే అధికారుల నుంచి అసలు సహకారం లేదు. శుక్రవారం తనిఖీల కోసం సముద్రంలో నౌక వద్దకు వెళ్లాను. తీరా అక్కడికి వెళ్లాక షిప్‌లో తనిఖీలకు వాతావరణం అనుకూలంగా లేదన్నారు. నన్ను వెళ్లకుండా అడ్డుకున్నారు. అయినా బలవంతంగా వెళ్లి భారీ నౌకలో తనిఖీ చేశా. నౌకలో తనిఖీలను అధికారులు ఏదో ఒక సాకు చెప్పి తప్పించాలని చూడడం ఆశ్చర్యం కలిగించింది. దీన్నిబట్టి బియ్యం మాఫియా ఎంత లోతుగా ఉందో అర్థమవుతుంది. నేను తనిఖీలకు వస్తే కేఎసపీఎల్ తరఫున అరబిందో సంస్థ సీఈవో కనీసం రాలేదు. దీన్నిబట్టి ఇక్కడ పరిస్థితులు చాలా దుర్భరంగా ఉన్నాయి. పీడీఎస్ బియ్యం ఉన్న భారీనౌకను సీజ్ చేయడంతోపాటు పోర్టు సీఈవోకు కూడా నోటీసులు ఇవ్వాలని ఆదేశించాను" అని పవన్ కల్యాణ్ అన్నారు.

మారీటైం పోలీసింగ్ బలహీనం

కాకినాడ పోర్టు నుంచి తనిఖీలు లేకుండా రేషన్ బియ్యం ఎలా ఎగుమతి అవుతోందని చెక్‌పోస్టులో సెక్యూరిటీ, డీఎసవోను ప్రశ్నించినా సమాధానం చెప్పలేదని డిప్యూటీ సీఎం చెప్పారు. "బియ్యం మాఫియాలో 16 కంపెనీలు పాలుపంచుకుంటున్నాయి. దీనిలో కింగ్‌ఫిన్ కంపెనీల పాత్ర కీలకంగా ఉంది. మానస ట్రేడింగ్ కంపెనీ కాకినాడ మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి సోదరుడిదిగా చెబుతున్నారు. పెద్ద నెట్‌వర్క్‌గా మారిన బియ్యం మాఫియాపై అసలు ఎవరిపై వేటు వేయాలనేది కూడా అర్థం కావడం లేదు. అంతలా ఈ మాఫియా వేళ్లూనుకుపోయింది. రాష్ట్ర ప్రభుత్వం రేషన్ బియ్యాన్ని కిలో రూ.43.50 కొనుగోలు చేసి పేదలకు ఇస్తుంటే మాఫియా ఈ బియ్యాన్ని ఆఫ్రికా దేశాల్లో కిలో రూ.70 చొప్పున విక్రయిస్తోంది. బియ్యం సముద్రం దాటి వెళ్లిపోవడానికి తీరప్రాంతంలో మారీటైం పోలీసింగ్ చాలా బలహీనంగా ఉండడమే కారణంగా కనిపిస్తోంది. కాకినాడ తీర ప్రాంతంలో కేజీ బేసిన్ ఉంది. ఓఎన్‌జీసీ వంటి కంపెనీలు ఆయిల్ ఉత్పత్తి చేస్తున్నాయి. మారీటైం సెక్యూరిటీ బలహీనంగా ఉండడంవల్ల ఈరోజు రేషన్ బియ్యం యథేచ్ఛగా ఎగుమతవుతోంది. రేపు ఆర్‌డీఎక్స్, ఆయుధాలు, డ్రగ్స్ దిగుమతి అయ్యే అవకాశం కూడా ఉంది. అసలే రాష్ట్రం గంజాయి, డ్రగ్స్‌కు కేంద్రంగా ఉంది. కాకినాడ పోర్టు నుంచి కూడా ఎంత గ్రడ్స్ ఎగుమతి, దిగుమతి అయిందో తెలియదు" అని పవన్ వ్యాఖ్యానించారు.

పీడీ యాక్ట్!

రేషన్ బియ్యం మాఫియాపై పీడీ యాక్ట్ పెట్టే ఆలోచన ఉందని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చెప్పారు. దీనిపై మంత్రివర్గంలో చర్చించిన అనంతరం గవర్నర్, రాష్ట్రపతి ఆమోదానికి పంపాల్సి ఉంటుందని, దీనిపై సమీక్షిస్తామని తెలిపారు. "సీఎం చంద్రబాబు దృష్టికి ఈ వ్యవహారం తీసుకువెళ్లా. బియ్యం మాఫియాపై సీఐడీ, సీబీఐ విచారణ చేసే విషయమై మంత్రివర్గంలో ఆలోచిస్తాం. కాకినాడపోర్టు ప్రమాదకరంగా ఉందని, భద్రతా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్, ఎస్పీకి చెప్పాను. కలెక్టర్ స్పందించారు. కానీ, జిల్లా ఎస్పీ నుంచి అసలు స్పందనే లేదు. నేను జిల్లాకు ఎప్పుడు పర్యటనకు వచ్చినా ఎస్పీ సెలవులో ఉండడం చిత్రంగా ఉంది" అని అన్నారు.

నేడు పాలమూరులో రైతు పండుగ బహిరంగ సభ

రైతులు తరలిరాను న్నారు. సుమారు లక్ష మంది వస్తారనే అంచనాతో బహిరంగసభకు తగిన ఏర్పాట్లు చేశారు. పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో 2 వేల మందితో భారీ బందోబస్తు ఏర్పాట్లు చేశారు.

రుణమాఫీ, రైతు భరోసాపై ఆశలు..

కాంగ్రెస్ ప్రభుత్వం రూ.2 లక్షలలోపు పంట రుణాలను మాఫీ చేసిన విషయం తెలిసిందే. అయితే సాంకేతిక కారణాలతో పలువురు రైతులకు రుణాలు మాఫీ కాలేదు. ఈ మేరకు అధికారులు ఇప్పటికే సేకరించిన వివరాలతో జాబితా రూపొందించగా.. దీంతోపాటు రైతు భరోసా నిధుల విడుదలపై రైతు పండుగవేళ సీఎం శుభవార్త అందిస్తారని రైతులు ఆశగా ఎదురుచూస్తున్నారు. రూ.2 లక్షలకు పైగా పంట రుణాలను మాఫీ చేస్తామని.. అయితే రూ.2 లక్షలు ప్రభుత్వమే చెల్లిస్తుందని.. మిగతా మొత్తాన్ని రైతులు భరించాలని ప్రజాప్రతినిధులు పలు సందర్భాల్లో చెప్పారు. ఈ నేపథ్యంలో రూ.2 లక్షలకు పైగా రుణాల మాఫీపై రేవంత్‌రెడ్డి ప్రకటన చేయొచ్చనే ఆకాంక్ష అన్నదాతల్లో వ్యక్తమవుతోంది.

ఒకే ఎఫ్ఐఆర్‌పై విచారణ చేపట్టండి

ఎఫ్ఐఆర్ 153 నమోదు చేసిన పోలీసులు ఆయన్ను అరెస్టు చేశారు. ఆ తర్వాత తహసీల్దార్ ఫిర్యాదు మేరకు 154, డీఎస్పీ ఫిర్యాదు మేరకు 155 ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశారు. వేర్వేరు వ్యక్తుల ఫిర్యాదు మేరకు పలు సెక్షన్ల కింద 3 వేర్వేరు ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశారు. ఇది టీటీ ఆంటోని వర్సెస్ కేరళ రాష్ట్రం కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పునకు విరుద్ధమంటూ నరేందర్‌రెడ్డి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై న్యాయమూర్తి కె.లక్ష్మణ్ శుక్రవారం తీర్పు వెలువరించారు. 'మూడు ఎఫ్ఐఆర్‌లలో పిటిషనర్ పేరు లేదు. అతనిపై వచ్చిన ఏకైక ఆరోపణ కుట్ర. మూడు ఘటనల్లోనూ భౌతికంగా ఉన్నాడని, దాడిలో పాల్గొన్నాడని అతనిపై ఎలాంటి ఆరోపణ లేదు. వాస్తవాలను పరిశీలిస్తే.. 3 నేరాల్లో పిటిషనర్‌ను ఇరికించడానికి ప్రతివాదులు ప్రయత్నిస్తున్నట్టు తెలుస్తోంది. సుప్రీంకోర్టు మార్గదర్శకాల మేరకు ఒకే ఘటనలో బహుళ ఎఫ్ఐఆర్‌ల నమోదు అనుమతించబడదు. మూడింటిలో కారణాలు, నేరాలు, వాహనాలకు నష్ట, ఫిర్యాదుదారుల మధ్య సారూప్యత ఉంది. అందువల్ల, పిటిషనర్‌పై ఒకే ఘటనకు సంబంధించి బొంరాస్‌పేట్ పోలీస్‌స్టేషన్‌లోని 154, 155 ఎఫ్ఐఆర్‌లు అనుమతించలేం. రద్దు చేస్తున్నాం'అని న్యాయమూర్తి పేర్కొన్నారు.

లంచ్‌మోషన్ రూపంలో మరో పిటిషన్

ఇదే కేసులో తనపై ఎఫ్ఐఆర్‌ను కొట్టివేయాలని కోరుతూ నిందితుడు(ఏ%-%33) కావలి శేఖర్ పిటిషన్ దాఖలు చేశారు.సెక్షన్ 307 కింద ఎఫ్ఐఆర్ నమోదు చేయడం తగదన్నారు. లంచ్‌మోషన్ రూపంలో దాఖలు చేసిన ఈ పిటిషన్‌పై జస్టిస్ కె.లక్ష్మణ్ విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా పిటిషనర్ నేరుగా దాడిలో పాల్గొన్న ఫొటోలను పీపీ పల్లె నాగేశ్వర్‌రావు న్యాయమూర్తికి అందజేశారు. దీంతో పిటిషనర్ అభ్యర్థనను న్యాయమూర్తి తిరస్కరించారు.

పార్టీ బలోపేతం కోసం కఠిన నిర్ణయాలు

ఈవీఎంల వల్లే ఎన్నికల ప్రక్రియపై అనుమానాలు

ప్రత్యర్థులకు మించిన వ్యూహ రచన చేయాలి

సీడబ్ల్యూసీ భేటీలో కాంగ్రెస్ చీఫ్ ఖర్గే వ్యాఖ్యలు

న్యూఢిల్లీ: కాంగ్రెస్ పార్టీని అట్టడుగు స్థాయి నుంచి సంస్థాగతంగా బలోపేతం చేయాలంటే కఠిన చర్యలు తీసుకోవడం తప్పనిసరని ఆ పార్టీ చీఫ్ మల్లికార్జున ఖర్గే స్పష్టం చేశారు. ఇందుకోసం ముందుగా పార్టీ నేతలు ఐకమత్యంతో, జవాబుదారీతనంతో వ్యవహరించాలని, ఒకరినొకరు బహిరంగంగా విమర్శించుకోవడం మానాలని హితవు పలికారు. అదేవిధంగా, ఈవీఎంల వల్లే ఎన్నికల ప్రక్రియను అనుమానించాల్సి వస్తోందని చెప్పారు. ఈ పరిస్థితుల్లో దేశంలో స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహించాల్సిన రాజ్యాంగ బాధ్యత ఎన్నికల కమిషన్‌దేనని ఖర్గే నొక్కి చెప్పారు. అత్యున్నత నిర్ణాయక మండలి కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ(సీడబ్ల్యూసీ) సమావేశం శుక్రవారం ఢిల్లీలోని పార్టీ ప్రధాన కార్యాలయంలో జరిగింది. ఇటీవల జరిగిన మహారాష్ట్ర, హరియాణా అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ వైఫల్యంపై ఈ సమావేశంలో ప్రధానంగా నేతలు చర్చించారు. ఈ భేటీలో ఖర్గే ప్రసంగించారు.

నేతల మధ్య కలహాలతోనే పార్టీకి చేటు

కాంగ్రెస్ పార్టీలో అంతర్గత కుమ్ములాటలపై ఖర్గే మండిపడ్డారు. నేతల్లో ఐకమత్యం లేకపోవడం, ఒకరిపై ఒకరు దుమ్మెత్తి పోసుకునే పెడపోకడలు పార్టీకి చేటు తెస్తున్నాయన్నారు. ఎన్నికల సమయంలో ఒక్కతాటిపై నిలబడకుండా, ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటూ ఉంటే రాజకీయ ప్రత్యర్థులను ఎలా ఓడించగలం?అని ప్రశ్నించారు. 'ఎన్నికల ఫలితాల నుంచి పాఠాలు నేర్చుకుని, లోపాలను సరి చేసుకోవాలి. ప్రత్యర్థుల దుష్ప్రచారాన్ని తిప్పికొడుతూ, సరైన వ్యూహంతో ముందుకు సాగాలి ఎట్టి పరిస్థితుల్లోనూ ఐకమత్యం, క్రమశిక్షణ కలిగి ఉండటం ఎంతో ముఖ్యమైంది. పార్టీ గెలుపును తమ గెలుపుగా, ఓటమిని సొంత ఓటమిగా ప్రతి ఒక్కరూ భావించాల్సిన అవసరం ఉంది. పార్టీ బలమే మన బలం'అని ఖర్గే చెప్పారు. అదే సమయంలో ఇటీవలి ఎన్నికల ఫలితాలను చూసి నిరుత్సాహ పడరాదని ఆయన పార్టీ శ్రేణులను కోరారు. 'అట్టడుగు స్థాయి నుంచి ఏఐసీసీ స్థాయి వరకు సమూలంగా మార్పులు చేస్తూ పార్టీని బలోపేతం చేయాలి. ఈ ప్రక్రియలో ఏఐసీసీ కీలక నిర్ణయాలు తీసుకుంటుంది.

అవి ఊహించని ఫలితాలు

లోక్‌సభ ఎన్నికల్లో మెరుగైన ఫలితాలను సాధించి, మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో సాధించిన ఫలితాలు పార్టీని ఒక్కసారిగా కుదిపేశాయని ఖర్గే అన్నారు. 'మహా వికాస్ అఘాడీ సాధించిన ఫలితాలు రాజకీయ పండితులు సైతం ఊహించనివి. ఇలాంటి ఫలితాలు ఏ అంచనాలకూ అందనివి. నాలుగు రాష్ట్రాల్లో పోటీ చేసిన ఇండియా కూటమి పార్టీలు రెండు రాష్ట్రాల్లో ప్రభుత్వాలను ఏర్పాటు చేశాయి. కానీ, మనం సాధించిన ఫలితాలు ఆశించిన స్థాయిలో లేవు. మన పార్టీ భవిష్యత్తుకు ఇదో సవాల్. ఈ ఫలితాలు మనకో గుణపాఠం. వీటిని బట్టి సంస్థాగతంగా మనకున్న బలహీనతలను, లోపాలను సరిచేసుకోవాలి. ఎన్నికల సమయంలో పరిస్థితులన్నీ మనకు అనుకూలంగానే ఉన్నట్లు కనిపించినా ఆ మేరకు విజయం సాధించలేకపోయాం. అనుకూల వాతావరణాన్ని అనుకూల ఫలితాలను సాధించేలా మనం మార్చుకోలేకపోయాం.దీనిపై ఆత్మ విమర్శ చేసుకోవాలి'అని ఖర్గే తెలిపారు. ఈ సమావేశంలో పార్టీ అగ్ర నేత రాహుల్ గాంధీ, ప్రధాన కార్యదర్శులు ప్రియాంకా గాంధీ వాద్రా, కేసీ వేణుగోపాల్, జై రామ్ రమేశ్ పాల్గొన్నారు.

ఎన్నికల ప్రక్రియ విశ్వసనీయతపై ఉద్యమం

యావత్తూ ఎన్నికల ప్రక్రియ విశ్వసనీయత దారుణంగా దెబ్బతిందని సీడబ్ల్యూసీ పేర్కొంది. ఈ అంశంపై త్వరలో దేశవ్యాప్త ఉద్యమం చేపట్టాలని నిర్ణయించింది. ఈ మేరకు ఒక తీర్మానం ఆమోదించింది. 'సమాజంలోని అన్ని వర్గాల్లో నిరాశ, నిస్పృహలు పెరుగుతున్నాయి. ప్రజల ఆందోళనలకు కాంగ్రెస్ జాతీయ స్థాయి ఉద్యమ రూపం తీసుకువస్తుంది'అని ఆ తీర్మానం తెలిపింది. ఎన్నికలను స్వేచ్ఛాయుత వాతావరణంలో నిష్పక్షపాతంగా జరపాలనే రాజ్యాంగ నిర్దేశం అమలు ఎన్నికల సంఘం పక్షపాత ధోరణితో ప్రశ్నార్థకంగా మారిపోయిందని తీర్మానం పేర్కొంది.దాదాపు నాలుగున్నర గంటలపాటు జరిగిన సీడబ్ల్యూసీ భేటీ దేశంలోని రాజకీయ పరిస్థితులపై చర్చించి, తీర్మానం ఆమోదించిందని జైరాం రమేశ్, పవన్ ఖేరా, కేసీ వేణుగోపాల్ మీడియాకు చెప్పారు.

రాయచోటి ఇస్తిమా ఏర్పాట్లును పరిశీలించిన వైఎస్ఆర్ సీపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి

రాయచోటి పట్టణం – జనసముద్రం డైలీ న్యూస్ – నవంబర్ ,29 డిసెంబర్ 7,8 తేదీ లలో రాయచోటి పట్టణంలో జరగనున్న ఇస్తిమా కార్యక్రమానికి ముస్లిం సోదరులు చేస్తున్న ఏర్పాట్లను శుక్రవారం మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాష , కౌన్సిలర్లు, మైనారిటీ నాయకులతో కలసి వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి పరిశీలించారు. ఇస్తిమా నిర్వహణా ఏర్పాట్లుపై మత గురువులుతో ఆయన చర్చించారు.ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ రెండు రోజుల పాటు రాయచోటి పట్టణంలోని మదనపల్లె రహదారి మార్గంలోని గొర్లముదివీడు క్రాస్ సమీపంలో అత్యంత పవిత్రంగా, భక్తి శ్రద్ధలతో జరిగే ఇస్తిమా కార్యక్రమానికి దాదాపు ఒకటన్నర లక్షల మంది వచ్చేలా ఏర్పాట్లు చేస్తుండడం అభినందనీయం, హర్షణీయమన్నారు.దైవభక్తి, క్రమశిక్షణ, శ్రమతో ఏర్పాట్లు చేయడంతో పాటు ఆరోగ్య శిబిరాలు, ఎక్కడా ఎటువంటి లోటు పాట్లు, కొరత లేకుండా సమన్వయంతో కార్యక్రమాలు చేస్తుండడం హర్షదాయక మన్నారు. ప్రపంచ మానవాళికి శాంతి కలగాలని, ఇస్తిమాలో పాల్గొనే ప్రతి ఒక్కరికీ అల్లా దేవుడి కరుణా కటాక్షాలు ఉండాలని ఆకాంక్షించారు. ఇస్తిమా కార్యక్రమానికి తన వంతు సహకారం అందిస్తామని శ్రీకాంత్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఫయాజుర్ రెహమాన్, మైనారిటీ జిల్లా అధ్యక్షుడు బేపారి మహమ్మద్ ఖాన్,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కొలిమి హారూన్ బాష,

కౌన్సిలర్లు కొలిమి చాన్ బాష,గౌస్ ఖాన్,అల్తాఫ్, రౌనక్, వండాడి సర్పంచ్ ముసల్ రెడ్డి,జాకీర్, ఫయాజ్ అహమ్మద్, అన్నా సలీం,మాజీ కో ఆప్షన్ జాఫర్ అలీ ఖాన్, జి ఎం డి ఇర్షాద్, నవాజ్, యూసుఫ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు

ప్రతి టిడిపి సభ్యునికి అండగా ఉంటాం

పార్లమెంట్,అసెంబ్లీ ప్రథమ స్థానంలో ఉండడం కార్యకర్తల కృషే .

భవిష్యత్తులో తిరుగులేని శక్తిగా టిడిపి

వర్గాలకు అతీతంగా ప్రతి కార్యకర్తకు అండగా ఉంటా

సభ్యత్వ నమోదులో ప్రథమ స్థానం నిలిచినందుకు ఘనంగా సంబరాలు

రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు

రాజంపేట: పార్లమెంట్ క్యాంప్ కార్యాలయం – జనసముద్రం డైలీ న్యూస్–నవంబర్ ,29రాజంపేట పార్లమెంట్,అసెంబ్లీ నియోజకవర్గాలలో టిడిపి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సభ్యత్వ నమోదులో ప్రథమ స్థానం సాధించి కొనసాగుతున్న చాలా ఆనందంగా ఉందని,ఇదంతా కార్యకర్తల కృషి ఫలితంగానే సాధ్యమైందని,టిడిపి కుటుంబ సభ్యుని ప్రతి ఒక్కరికి ఎల్లప్పుడూ అండగా అందుబాటులో ఉంటానని రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేశారు. శుక్రవారం పార్లమెంట్ క్యాంప్ కార్యాలయం ఆవరణంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు.భారిగా హాజరైన నాయకులు కార్యకర్తలు అభిమానుల సమక్షంలో కేక్ కట్ సంబరాలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి టిడిపి కుటుంబ సభ్యుని చొరవతో,కృషితో రాష్ట్రంలోనే రాజంపేట పార్లమెంట్ నియోజకవర్గానికి అసెంబ్లీ నియోజకవర్గానికి మొదటి స్థానం అందించి రాజంపేటను రాష్ట్రంలో ఒక గౌరవంగా నిలబడ్డారని అందుకు ప్రతి ఒక్క కార్యకర్తకు రుణపడి ఉంటానని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో క్షత్రియ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ అద్దేపల్లి ప్రతాప్ రాజు,టిడిపి రాష్ట్ర కార్యదర్శి ఇడిమడకల కుమార్,పార్లమెంట్ అధికార ప్రతినిధి అమ్మినేని విజయ్, కమ్మ సంఘం జిల్లా అధ్యక్షులు శివ నారాయణ చౌదరి,పట్టణ

అధ్యక్షులు దగ్గుబాటి సుబ్రహ్మణ్యం నాయుడు, పార్లమెంట్ మహిళా అధ్యక్షురాలు అనసూయదేవి, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరి వేణుగోపాల్,మండల అధ్యక్షులు శనివారపు మోహన్ రెడ్డి,భానుగోపాల్ రాజు,జంగం శెట్టి సుబ్బయ్య,క్లస్టర్ ఇంచార్జ్ దశరథ నాయుడు,మార్కెట్ కమిటీ చైర్మన్ టెక్సమో మల్లికార్జున నాయుడు,సీనియర్ నాయకులు వెంకటయ్య నాయుడు,పట్టణ ప్రధాన కార్యదర్శి అబూబకర్,కొల్లి రెడ్డయ్య,సర్పంచ్ నాగార్జున ఆచారి,మాజీ జెడ్పిటిసి చలమయ్య యాదవ్, పట్టణ యువ నాయకులు తేజాల ఆనంద్,మల్లెల సురేంద్ర యాదవ్, శ్రీధర్ రెడ్డి,నాగ సుబ్బయ్య నాయుడు, వీరబల్లా మహిళా అధ్యక్షురాలు నాగ సుబ్బమ్మ, ప్రధాన కార్యదర్శి సురేంద్ర,మాజీ ఎంపీటీసీ మోహన్ బాబు నాయుడు,సుండుపల్లె శివరామనాయుడు,ఒంటిమిట్ట శివారెడ్డి,హరినాథ్ రెడ్డి తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

బాల్యవివాహాల నివారణపై ప్రజలకు అవగాహన కల్పించాలి

బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం

బాల్యవివాహాలు జరిగితే ఎఫ్ఐఆర్ నమోదు

బాల్య వివాహాలను ప్రోత్సహించే వారిపై కఠిన చర్యలు

రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

రాయచోటి,– జన్మదిన సముద్రం డైలీ న్యూస్ నవంబర్ 29:–బాల్యవివాహాల నివారణపై ప్రజలకు అవగాహన కల్పించాలని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు.శుక్రవారం రాయచోటి పట్టణంలోనిఫయాజ్ ఫంక్షన్ హాల్ నందు స్త్రీ శిశు సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో కిషోర్ వికాసం కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ....బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని బాల్యవివాహాలు జరిగితే ఎఫ్ఐఆర్ నమోదు చేసి కఠినంగా శిక్షించడం జరుగుతుందన్నారు. జిల్లాలో ఎక్కడైనా బాల్యవివాహాలు జరిగినట్లయితే ఎఫ్ఐఆర్ నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. బాల్య వివాహాలను ప్రోత్సహించే వారిని సహించేది లేదని హెచ్చరించారు. ప్రజలు, ప్రజాప్రతి నిధులు ప్రతి ఒక్కరు బాల్య వివాహాల నిర్మూలనకు టోల్ ఫ్రీ నెంబర్ 1098 కు ఫోన్ చేసి సహకరించాలన్నారు.ఎన్జీవోలు బాల్య వివాహాలు అధికంగా జరిగే ప్రాంతాలలో ప్రజలకు అవగాహన కల్పించి వివాహం చేసుకోబోయే అమ్మాయిలకు అబ్బాయిలకు కౌన్సిలింగ్

ఇవ్వాలన్నారు.బాల్య వివాహాల వల్ల అమ్మాయి, అబ్బాయి జీవితం నాశనం అవుతుందని తల్లిదండ్రులు గుర్తించాలన్నారు. 18 సంవత్సరాల లోపు బాలికలకు 21 సంవత్సరాలలోపు అబ్బాయికి వివాహం చేస్తే పెళ్లి కుమారునికి, వారి తల్లిదండ్రులకు పెళ్లిలో పాల్గొన్న వారికి రెండు సంవత్సరాలు జైలు శిక్ష, లక్ష రూపాయల జరిమానా విధించడం జరుగుతుందన్నారు. వసతి గృహాలలో చదివే విద్యార్థులకు న్యాప్కిన్స్ ఉచితంగా ఇచ్చేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రస్తుత సమాజంలో మహిళలు మగవారికి ఏమాత్రం తీసుకోకుండా అని రంగాలలో ముందున్నారని రాబోయే రోజుల్లో మహిళలు మరింత పైకి ఎదిగేందుకు ప్రభుత్వం పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందన్నారు. మహిళలు అన్ని రంగాలలో ముందు ఉండడం వల్ల ప్రపంచంలో ఏ దేశానికి దక్కని గౌరవం మన దేశానికి దక్కుతుందన్నారు. ప్రస్తుతం స్త్రీలపై వివక్ష చాలావరకు తగ్గిందని ఈ వివక్ష పూర్తిగా తగ్గిపోయేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. రాబోయే రోజులలో మహిళా అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు.

యువత దేశానికి శక్తి లాంటివారని యువత అన్ని రంగాలలో ముందుండాలి

యువత డ్రగ్స్ కు దూరంగా ఉండాలి

యువత రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలి

విద్యార్థులు చదువుపైనే కాకుండా క్రీడలలో కూడా రాణించాలి

అంగరంగ వైభవంగా జిల్లాలో యువజనోత్సవాలు

రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

రామపురం రిపోర్టర్ రాయచోటి నియోజకవర్గం జనసముద్రం న్యూస్ , నవంబర్ 29:–యువత దేశానికి శక్తి లాంటివారని యువత అన్ని రంగాలలో ముందుండి రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలనిరాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు.శుక్రవారం రామాపురం మండల పరిధిలోని బిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో అన్నమయ్య జిల్లా యువజనోత్సవాలు అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ...ప్రతి విద్యార్థికి ఒక కల ఉంటుందని వారి కలను నిరూపించుకోవడానికి ఇలాంటి యువజన ఉత్సవాలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. అన్నమయ్య నూతన జిల్లాలో యువజన ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. యువత అనుకుంటే సాధించలేనిది ఏదీ లేదని యువత మంచి మార్గాన్ని ఎంచుకొని సమాజానికి ఉపయోగపడే మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలన్నారు. నేడు మన యువత ప్రపంచంలోని అన్ని దేశాలతో పోటీ పడుతూ వివిధ రంగాలలో ముందుకు వెళ్లడం

జరుగుతుందన్నారు. ఇలాంటి యువత మంచి మార్గాన్ని ఎన్నుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు. ప్రతి ఒకరు ఇప్పటినుంచే ఒక లక్ష్యాన్ని ఎంచుకొని ఆ లక్ష సాధన దిశగా ముందుకు వెళ్లాలన్నారు. ముఖ్యంగా యువత గంజాయి వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. స్వామి వివేకానంద గారిని యువత ఆదర్శంగా తీసుకొని ఆయన బాటలో నడవాలన్నారు. ప్రతి విద్యార్థి చదువు పైనే కాకుండా క్రీడలలో కూడా రానించి మంచి క్రీడాకారులుగా ఎదగాలన్నారు.సమాజంలో ప్రమాదాలు జరుగుతూ కొన్ని సమయాలలో రక్తం దొరకక కొంతమంది అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అలాంటి వారందరికీ యువత రక్తదానం చేసి మరొకరికి ప్రాణదాతలు కావాలన్నారు. ప్రతి ఒక్కరూ సంవత్సరానికి ఒక్కసారైనా రక్తదానం చేయాలన్నారు. రక్తదానం చేయడం వల్ల ఆరోగ్యంగా శరీర దారుడంగా ఉంటారన్నారు.ఈ కార్యక్రమానికి ముందు మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి స్వామివివేకానంద చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో స్టెప్ సీఈవో సాయి గ్రేస్, బిట్స్ కళాశాల కరస్పాండెంట్ భాస్కర్, ప్రిన్సిపల్ సిఎస్ రెడ్డి, విద్యార్థిని విద్యార్థులు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వెల్దుర్తి డిఆర్ డిఏ(వెలుగు) ఆఫీసులో జరిగిన జనరల్ ప్రోగ్రాం

జనసముద్రంన్యూస్, వెల్దుర్తి, నవంబర్ 29, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం.

మండల కేంద్రమైన వెల్దుర్తి మండల మహిళా సమాఖ్య కార్యాలయం (వెలుగు) లో శుక్రవారం జనరల్ ప్రోగ్రాం జరిగింది. ఈసందర్భంగా ఏపియం అంజి నాయక్ మాట్లాడుతూ వారికి పలు సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగింది. అలాగే గ్రామంలోని మహిళల పట్ల గౌరవం గా ఉండాలన్నారు. బాల్య వివాహాల పై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. అలాగే అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు జరగటానికి గల కారణాలను ఎలా తెలుసుకోవాలి, గ్రామాల్లోని పరిశుభ్రత గురించి శనివారం నర్సరావుపేట లో జరిగే కార్యక్రమంలో పాల్గొంటే వాటి గురించి వివరాలు తెలుసుకోవచ్చని అన్నారు. ఈసందర్భంగా సందర్భంగా కార్యక్రమానికి హాజరైన వారితో కలిసి ప్రతిజ్ఞ చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో వెల్దుర్తి మండల సమాఖ్య అధ్యక్షురాలు శ్రీదేవి , ఏపియం అంజి నాయక్, ఏఎల్ సి అమరలింగేశ్వర రావు , సీసీలు , సీసిఎస్ లు, వివోఎస్ లు పాల్గొన్నారు.

చిన్నమండెం మండలంలో ఆర్ ఓ ప్లాంట్ ను ప్రారంభించిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

చిన్నమండెం, –జనసముద్రం డైలీ న్యూస్ నవంబర్ 29:–చిన్నమండెం మండలం, చిన్నమండెం గ్రామపంచాయతీలో శుక్రవారం రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆర్ఓ ప్లాంట్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లిరాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ.... ప్రజలకు స్వచ్ఛమైన శుద్ధి జలాలు అందించాలని ఉద్దేశంతో చిన్నమండెం గ్రామపంచాయతీలో ఆర్వో ప్లాంట్ ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారికి చిన్నమండెం గ్రామ ప్రజలు గజమాలతో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

దళిత క్రిస్టియన్లను ఎస్సీలుగా గుర్తిస్తూ చట్టం చేయాలి:- దళిత ప్రజా సమితి. వ్యవస్థాపకుడు కాపు దశ రవి కుమార్

జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్. నవంబర్ 29

సుప్రీంకోర్టు తీర్పు వెలువడిన నేపథ్యంలో దళిత క్రిస్టియన్లను ఎస్సీలుగా గుర్తిస్తూ చట్టం చేయాలని దళిత ప్రజా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు కాపుదాసి రవికుమార్ డిమాండ్ చేశారు. 'స్థానిక కార్యలయంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో మతం మారినంత మాత్రాన ! కులవివక్ష పోలేదని, అంటరానితనం కొనసాగుతూనే ఉందని, కులదురంకార దాడులు, అత్యాచారాలు జరుగుతూనే ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. భారత రాజ్యాంగంలో దళితులకు కల్పించిన మౌలిక హక్కులను మతంతో నిమిత్తం లేకుండా అందరికి వర్తించేలా చట్టాన్ని.సవరించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కాపుదాసి రవికుమార్ డిమాండ్ చేశారు.మతం మరినంత మాత్రాన కులం మారదని మతం మారారు అని కులం మారినట్లు చూడకుండా దళిత క్రైస్తవులను ఎస్.సి లుగా గుర్తిస్తూ చట్టం చెయ్యాలని దళిత ప్రజా సమితి అధ్యక్షులు కాపుదాసి రవికుమార్ తెలిపారు.

అంగన్వాడీ కేంద్రలలో చిన్నారులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలి

అంగన్వాడి టీచర్లు, సిబ్బంది సమయపాయలన పాటించాలి

రాయచోటి, జనసముద్రం డైలీ న్యూస్ నవంబర్ 29:–అంగన్వాడీ కేంద్రాలలో చిన్నారులకు నాణ్యమైన పౌష్టికాహారాన్ని అందించాలని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం రాయచోటి మండల పరిధిలోని పెమ్మాడపల్లి అంగన్వాడి కేంద్రాన్ని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడి కేంద్రాల బలోపేతానికి ప్రత్యేక శ్రద్ధ చూపడం జరుగుతుందని అంగన్వాడి కేంద్రాలలో చిన్నారులకు నాణ్యమైన పౌష్టికాహారాన్ని ఇవ్వాలన్నారు. అంగన్వాడి టీచర్లు, సిబ్బంది సమయపాలన పాటించి సక్రమంగా విధులు నిర్వహించాలన్నారు.

లక్ష టిడిపి సభ్యత్వాలు పూర్తిచేసుకున్న శుభసందర్భంలో సుండుపల్లిటీడీపీ నాయకులు సుగవాసి అనుచరులు

సుండుపల్లి – జనగముద్రం డైలీ న్యూస్ నవంబర్,29

ఆయన అభిమానులు పెద్ద ఎత్తున సంబరాలు జరుపుకున్నరురాజంపేట నియోజక వర్గం సభ్యత్వ నమోదులో ఇన్చార్జి సుబ్రమణ్యం సహకారంతో ఒక లక్ష సభ్యత్వ నమోదు పూర్తి చేసి రాష్ట్రం లో ఎన్నడూ లేని రికార్డు నెలకొల్పడం జరిగింది.. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు అందరూ కలసి సుండుపల్లి పట్టణం లోని కార్యాలయంవద్ద ఈ రోజు ఉదయం10 గంటలకు కేక్ కటింగ్ చేసిన తదనంతరం నాయకులు ఒకరికి ఒకరు కేక్ తినిపించుకొని శుభాకాంక్షలు తెలియచేసుకున్నారు ఈ కార్యక్రములో రాజమ్మ, శివరామిరెడ్డి, మధు రెడ్డి రాజగోపాల్ ,కంచన రెడ్డయ్య ,నాగసుబ్బయ్య ,వెంకటనారాయణ,ఆనంద్ నాయక్ ,దామోదర్ నాయుడు ,మడితాడు భాష,మేకలభాషా ,ఫయాజ్ మిగతా టీడీపీముఖ్య నాయకులు కార్యకర్తలు అందరూ పాల్గొనికార్యక్రమాని విజవంతంచేసినారు.

కొత్త వ్యవసాయ బోర్లుకు విద్యుత్ కనెక్షన్లు మంజూరు చేయాలి

ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం డిమాండ్

జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్ నవంబర్29

ఏలూరు నవంబర్ 29 కొత్త వ్యవసాయ బోర్లుకు విద్యుత్ కనెక్షన్లు వెంటనే మంజూరు చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కట్టా భాస్కరరావు, కె.శ్రీనివాస్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఏలూరు అన్నే భవనంలో వ్యవసాయ బోర్లకు విద్యుత్ కనెక్షన్ల సమస్యపై వారు మాట్లాడారు. జిల్లాలో 720 కొత్త వ్యవసాయ బోర్లకు విద్యుత్ కనెక్షన్ మంజూరు చేయకపోవడం వలన రైతులు ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. బోర్లు పైన ఆధారపడి వ్యవసాయం చేస్తున్న రైతులకు పంటలకు నీరు అందడం లేదన్నారు. వ్యవసాయ బోర్లకు విద్యుత్ కనెక్షన్లు కోసం రైతులు కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. కొన్నిచోట్ల రైతుల నుండి విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది విద్యుత్ కనెక్షన్ల మంజూరు కోసం లంచాలు తీసుకోవడం దారుణమని విమర్శించారు. విద్యుత్ కనెక్షన్ల మంజూరుపై జరుగుతున్న అవినీతిపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కొత్త వ్యవసాయ బోర్లకు పెండింగ్ లో ఉన్న దరఖాస్తులకు వెంటనే విద్యుత్ కనెక్షన్లు మంజూరు చేయాలని కోరారు. లేని పక్షంలో రైతుల సమీకరించి ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

నామాల గుట్టపై అయ్యప్ప భక్తులకు భిక్ష ఏర్పాటు చేసిన గోల్డ్ షాప్ జిలాన్ బాష

లక్కిరెడ్డిపల్లి రిపోర్టర్ రాయచోటి నియోజకవర్గం జనసమూత్రం నవంబర్ 29

నామాలగుట్ట పైన శుక్రవారం PJK జూలర్స్ జిలాన్ భాష అయ్యప్ప మాలదరణ భక్తులకు బిక్ష కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. గురుస్వాములు వెంకటేష్, గంగయ్య గురుస్వామి గంగరాజు బుజ్జి గురుస్వామి శ్రీకాంత్ స్వామి లు అయ్యప్ప స్వామికి పూజాది కార్యక్రమాలు నిర్వహించి అనంతరం బిక్ష కార్యక్రమాన్ని నిర్వహింప చేశారు. దాతలు సాకారంతో ప్రతి సంవత్సరం నామాలగుట్టపై కార్తీకమాసం మొదలుకొని సంక్రాంతి వరకు బిక్ష చేస్తుండడం అభినందనియమని దాతలు అన్నారు. దాతల సహకారంతోనే నూతన అయ్యప్ప ఆలయం నిర్మాణం జరుగుతుంది అన్నారు

బావ బావమరిదిలు పుట్టినరోజు సందర్భంగా స్వాములు కి అన్నదానం

జనసముద్రం న్యూస్: బిక్కవోలు,నవంబర్:29 తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామంలో శ్రీ అయ్యప్పస్వామి ఆలయం లో గత 15 సంవత్సరాలు గా కార్తీకమాసం లో మాలధారణ చేసిన స్వాములుకు అన్నదాన కార్యక్రమం నిర్వహించబడుతుంది.. 35వరోజు మాలధారణ చేసిన స్వాములు కి కార్తీక గురు వారం మరియు (బావ బావమరిదిలు) కర్రి లక్ష్మణ్ సాయి సిద్దార్థ్ రెడ్డి,మల్లిడి హరిదుర్గా సూర్య నారాయణరెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఇరు కుటుంబాలు కలిసి భిక్ష ఏర్పాటు చేశారు. ఈ అన్నదానం కార్యక్రమంలో సుమారు గా 120 మంది స్వాములు, సబ్బేళ్ళ బాను ప్రకాష్ రెడ్డి,కర్రి లక్ష్మణ్ సాయి సిద్దార్థ్ రెడ్డి,కర్రి హాసిని రెడ్డి,మల్లిడి హరిదుర్గా సూర్య నారాయణరెడ్డి, మల్లిడి దస్మిత్ రెడ్డి మరియు ఇరు కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు, పాల్గొన్నారు.. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ సబ్బేళ్ల రామారెడ్డి (గురుస్వామి)మాట్లాడుతు ఈ అన్నదాతలు కు ఆ అయ్యప్పస్వామి వారి కరుణ కటాక్షాలు ఎల్లవేళలా ఉండాలని వారికి వారి కుటుంబ సభ్యులు కి ధన్యవాదాలు తెలియజేశారు.స్వాములు అందరూ కర్రి లక్ష్మణ్ సాయి సిద్దార్థ్ రెడ్డి కి మల్లిడి హరిదుర్గా సూర్యనారాయణ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.. అలాగే శ్రీ అయ్యప్పస్వామి వారి నూతన ఆలయం నిర్మాణం లో ఉందిఅని భక్తులు కమిటీ వారికి సహాయ సహకారాలు అందించి ఆలయ అభివృద్ధి కి సహకరించాలి అని కోరారు..

అంబులెన్స్ ఓనర్స్ కు రవాణా శాఖ సీరియస్ వార్నింగ్

జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్ నవంబర్ 29

ఏలూరు జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రి వద్ద రోగుల వద్ద డబ్బులు వసూలు చేస్తే కఠిన చర్యలుమానవతా దృక్పథంతో ఆలోచించాలిబీ ఏలూరు జిల్లా ఉప రవాణా శాఖ అధికారి షేక్ కరీంఏలూరు జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రి వద్ద అధిక డబ్బుల కోసం రోగుల బంధువులను పట్టిపీడిస్తున్న అంబులెన్స్ యాజమాన్యాల ఆట కట్టించేందుకు ఏలూరు రవాణాశాఖ కఠిన చర్యకు సిద్ధమైంది. ఏలూరు జిల్లా ఉప రవాణా శాఖ అధికారి షేక్ కరీం అంబులెన్స్ ఓనర్లు మరియు డ్రైవర్లకు సీరియస్ వార్నింగ్ ఇచ్చారు. శుక్రవారం అంబులెన్స్ ఓనర్స్ మరియు డ్రైవర్లతో వారి యూనియన్ నాయకులతో జిల్లా ఉప రవాణా శాఖ అధికారి షేక్ కరీం మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ బి. భీమారావు తో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిటిసీ షేక్ కరీం మాట్లాడుతూ ఎన్నో అనారోగ్య సమస్యలతో ఏలూరు జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగుల బంధువుల వద్ద మెరుగైన వైద్యం కోసం ఆసుపత్రులకు చేర్చే విషయంలో అధిక డబ్బులు డిమాండ్ చేస్తూ నిబంధనలకు విరుద్ధంగా నడిచే అంబులెన్స్ యాజమాన్యాల కఠిన చర్యలు తీసుకుని వారి లైసెన్సులు రద్దు చేస్తామని తీవ్ర స్థాయిలో హెచ్చరించారు. మానవతా దృక్పథంతో ఆలోచించి రోగుల వద్ద డబ్బులు దండుకునే విధానాన్ని మార్చుకోవాలని రవాణా శాఖ నిబంధనలు పాటిస్తూ రోగులను గమ్యస్థానాలకు చేర్చాలని సూచించారు. ఏలూరు జిల్లా వ్యాప్తంగా అంబులెన్స్ వాహనాలపై

ప్రత్యేక డ్రైవ్ ఏర్పాటు చేయడం జరుగుతుందని రవాణా శాఖ అనుమతులు లేకుండా లైసెన్సులు లేకుండా వాహనాలు నడిపే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ బి.భీమారావు, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ జి ప్రసాద్, మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ బి శేఖర్, అసిస్టెంట్ మోహన్ వెహికల్ ఇన్స్పెక్టర్ మహమ్మద్ జమీర్ మరియు అంబులెన్స్ యాజమాన్యాల ప్రెసిడెంట్, సెక్రటరీ తదితరులు పాల్గొన్నారు.

కార్తీక మాసం సందర్భంగా అవి ముక్తేశ్వర స్వామి దేవాలయం లో

భారీ అన్నసమారాధన కార్యక్రమం.. జనసేన పార్టీ ఇంచార్జ్ . రెడ్డి అప్పలనాయుడు నాయుడు

జన సముద్రం న్యూస్. ఏలూరు జిల్లా రిపోర్టర్ నవంబర్ 29

స్థానిక 40 వ డివిజన్ లో ఉన్న అవి ముక్తేశ్వర స్వామి వారి దేవాలయం నందు కార్తీక మాసోత్సవం శుభ సందర్భంగా ఈరోజు భారీ అన్నసమారాధన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏపీఎస్ఆర్టీసీ విజయవాడ జోన్ చైర్మన్, ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా అధికార ప్రతినిధి ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జీ శ్రీ రెడ్డి అప్పల నాయుడు హాజరయ్యారు.. తొలుత రెడ్డి అప్పల నాయుడు కి ఆలయ కమిటీ సభ్యులు, ఆలయ అర్చకులు ఘన స్వాగతం పలికి, ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం రెడ్డి అప్పల నాయుడు చేతుల మీదుగా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.. ఈ సందర్భంగా రెడ్డి అప్పల నాయుడు మాట్లాడుతూ అతి పవిత్రమైన ఈ కార్తీక మాసంలో భారీ సంఖ్యలో భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం, దీనికి మమ్మల్ని ఆహ్వానించడం చాలా సంతోషదాయకం అని అన్నారు.. ప్రతి మనిషి యొక్క ఆత్మలోనే పరమాత్ముడు ఉంటారని భోళా శంకరుడిని నమ్మి కొలిచిన వారికి ఎల్లవేళలా ఆయన రక్షణగా ఉంటారని పేర్కొన్నారు.. కార్తీక మాసంలో శివుని నామ స్మరణం ప్రతి ఒక్కరు జపించాలని, ఈ నామాలను నిత్యం స్మరిస్తే సదాశివుడు అనుగ్రహం లభిస్తుందన్నారు.. ఆ పరమేశ్వరుడు అనుగ్రహం ప్రజానీకం మీద ఉండాలని, ప్రజలందరికీ ఆయురారోగ్యాలు,అష్ట ఐశ్వర్యాలు ప్రసాదించాలని ఆయన కోరారు.. భారీ సంఖ్యలో వందలాది మంది భక్తులకు అన్నదానం కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన ఆలయ కమిటీ సభ్యులకు, గ్రామస్థులకు ఈ సందర్భంగా

ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు గుండాల దుర్గారావు, బొరోతు బాలాజీ, ఆకుల రంగారావు, యుగంధర్ ప్రసాద్,సరిది రాజేష్, జనసేన నాయకులు నిమ్మల జ్యోతి కుమార్, ప్రసాద్, ఎట్రించి ధర్మేంద్ర, జనసేన రవి,ఇద్దం చిరంజీవి మరియు వివిధ హోదాల్లో ఉన్న జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు..

ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ లిమిటెడ్ డైరెక్టర్ నియమితులైన మై ఫోర్స్ మహేష్

మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పుష్ప గుచ్చం అందజేసిన అన్నమయ్య జిల్లా రాయచోటి నియోజకవర్గం చిరంజీవి యువత అధ్యక్షులు జనసేన రాయచోటి మండల అధ్యక్షులు జయరాం చిన్నారి

రాయచోటి – జనసముద్రం డైలీ నవంబర్ ,29

రాయచోటి జనసేన యూత్,,,లీడర్ బుల్లెట్ విజయ్,,,మై ఫోర్స్ మహేష్ మాట్లాడుతూ రాయచోటి నియోజకవర్గంజనసేన కార్యకర్తలను, అభిమానులు కలసి పార్టీని మరింత ముందుకు తీసుకొని వెళ్ళాలి అని పిలుపు నిచ్చారు.జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారి ఆశయసాధన కోసం అహర్నిశలు కష్టపడుతూ క్యాడర్లో నూతన ఉత్సాహాన్ని నింపి క్షేత్రస్థాయిలో పార్టీని మరింత ముందుకు తీసుకెళ్లాలని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో జనసేన నాయకుడు రెడ్డి ప్రసాద్, వీర మహిళ రూప , నాయుడు, ప్రదీప్, భరత్,కొండా, దినేష్, వీరేంద్ర,సంజీవ, నరసింహులు, అజయ్,యశ్వంత్, గణేష్,నాగేంద్ర బాదుల్లా,అశోక్ జనసైనికులు ,వీరమహిళలు తదితరులు పాల్గొన్నారు.

ఖాళీఅయిన మూడు రాజ్యసభ సీట్లలో ఒకటి ఒడ్డెరలకు కేటాయించాలి.

ఎ.పి ఓడ్ర మేధావులఫోరం రాష్ట్ర కన్వీనర్ కె.జీవానందం.

రాయచోటి –జనసముద్రం న్యూస్ నవంబర్,29 ప్రజాగళం మరియు యువగళం పాదయాత్ర లో భాగంగా నారా.చంద్రబాబునాయు డు మరియు తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధానకార్యదర్శి నారా లోకేష్ ఒడ్డెర్లకు చట్టసభల్లో ప్రాధా న్యతనిస్తామన్న హామీని నిలబెట్టు కోవాలని ఎ.పి.ఓడ్ర మేధావుల ఫోరం రాష్ట్ర కన్వీనర్ కె.జీవానందం డిమాండ్ చేశారు.రాయచోటి పట్టణంలోని ఒక ప్రైవేటు సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మేధావుల ఫోరం యువజన విభాగం నాయ కులతో కలిసి మాట్లాడుతూ తాజా గా ఎలక్షన్ కమిషన్ ప్రకటించిన రా ష్ట్రంలోని ఖాళీఅయిన మూడు రా జ్యసభస్థానాల్లో ఒకదానిని ఒడ్డెర లకు కేటాయించి సామాజికాంషాల లో అత్యంత వెనుకబడి హక్కులు కోల్పోయిన అణగారిన కులాలపట్ల వారికున్న చిత్తశుద్ధిని ప్రకటించుకో వాలని ఆయనన్నారు.సామాజిక, ఆర్థిక,రాజకీయ,సాంస్కృతిక విద్య, ఉద్యోగ,ఉపాధి అవకాశాలలో ఒడ్డె రలు చాలావెనుకబడి ఉన్నందున ఒడ్డెరలను అన్నివిధాల ఆదుకుం టామని తెలుగుదేశం పార్టీ అగ్రనా యకులు ఇచ్చిన హామీలను ఆయ న ఈసందర్భంగా గుర్తుచేశారు.గత ప్రభుత్వం ఆశించినంత స్థాయిలో సీట్లు ఇవ్వక పోయినా ఎంతోకొంత ప్రాధాన్యత కల్పించిందని ఈసంద ర్భంగా ఆయన గుర్తుచేశారు.ము ఖ్యమంత్రిపట్ల తమకు విశ్వాసము న్నందున రాజ్యసభ సీటును తమకే కేటాయిస్తారనే పూర్తి విశ్వాసముం దని ఆయనన్నారు.ఈ సమావేశం లో గాలివీడు మండల నాయకుడు రవీంద్రబాబు యువజన నాయ కులు మారుతి ప్రసాద్,రాజోళ్ళ. సాయిక్రిష్ణ కె.లోకేశ్వర పాల్గొన్నారు.

జర్నలిస్టుల సమస్యలపై చర్యలు తీసుకుంటాం : గుర్తింపు పొందిన జర్నలిస్ట్ యూనియన్ నేతల సమావేశంలో మంత్రి పార్థ సారథి

జనసముద్రం న్యూస్ , విజయవాడ, నవంబర్ 29.

రాష్ట్రంలోని జర్నలిస్టులకు అవసరమైన అన్ని సంక్షేమ కార్యక్రమాలు అమలయ్యేలా చర్యలు తీసుకుంటామని రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి పేర్కొన్నారు. శుక్రవారం అమరావతి సచివాలయం లోని మీటింగ్ హాల్ లో గుర్తింపు పొందిన జర్నలిస్ట్ సంఘాల నాయకుల సమావేశంలో పార్థసారథి మాట్లాడుతూ జర్నలిస్తుల భీమా 10 లక్షలకు పెంచే యోచనతో పాటు అక్రిడేషన్ ల ప్రక్రియ పూర్తి అవ్వగానే ఇళ్ల స్థలాల విషయం పరిష్కారం లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూడా ప్రత్యేక శ్రద్ధతో ఉన్నట్లు చెప్పారు. ఈ సమావేశంలోసమాచార డైరెక్టర్ హిమాన్స్ శుక్ల కూడా పాల్గొన్నారు.

11వ వార్డులో సైడ్ కాలువల ఏర్పాటుకు కృషి చేస్తాం : పోలూరి, ధూళిపాళ్ల

జన సముద్రం న్యూస్, మాచర్ల, నవంబర్ 29.

మాచర్ల పట్టణంలోని 11వ వార్డులో సైడ్ కాలువలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు వార్డు ప్రజలు తెలిపారు. ఈ క్రమంలో బూత్ ఇంచార్జ్ కృష్ణ మరియు వార్డు ప్రజలు మున్సిపల్ చైర్మన్ పోలూరి నరసింహారావుకి, కమిషనర్ ధూళిపాళ్ల వేణుబాబుకు సమస్యను పరిష్కరించాలంటూ విజ్ఞప్తి చేశారు. వారి విజ్ఞప్తి మేరకు మున్సిపల్ చైర్మన్, కమిషనర్ శుక్రవారం ఆ వార్డును సందర్శించారు. త్వరలోనే సైడ్ కాలువలు ఏర్పాటు చేస్తామని ఆ వార్డు ప్రజలకు హామీ ఇచ్చారు.

వైఎస్ఆర్ ఎస్టీ కాలనీలో పూరిగుడిసె దగ్ధం

చిట్వేలి జనసముద్రం నవంబర్ 29అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం మైల పల్లె పంచాయతీ వైఎస్ఆర్ ఎస్ టి కాలనీలో ప్రమాదవశత్తు ఓ గిరిజన కుటుంబం నివాసం ఉంటున్న ఇల్లు పూర్తిగా కాలిపోయి ఆ గిరిజన కుటుంబానికి తీవ్ర నోకాన్ని మిగిల్చింది ఆ ఇంటి యజమాని తుపాకుల వెంకటయ్య పూరి గుడిసె దగ్ధమయ్యే టైం లో ఆ ఇంటిలో టీవీ పదివేల రూపాయలు డబ్బులు నిత్యవసర సరుకులు బట్టలు పూర్తిగా దగ్ధమైపోవడం వలన కట్టు బట్టలతో నిరాశ్రయులై దీనంగా ఎదురుచూస్తున్నారు స్థానికుల ద్వారా విషయం తెలుసుకున్న మానవత్వం పరోపకారం సహాయం చేయడమే పరమావధిగా అలవాటు చేసుకున్న రాజుగుంట సర్పంచ్ గుత్తి నరసింహ తక్షణమే స్పందించి పదివేల రూపాయల సహాయాన్ని వారికి అందించడం ఆయన కు ప్రజల మీద ఉన్న అభిమానాన్ని తెలియజేస్తుంది తక్షణమే ప్రభుత్వం కూడా స్పందించి ఆ గిరిజన కుటుంబాన్ని ఆదుకోవాలని వైఎస్ఆర్ ఎస్టి కాలనీవాసులు ముక్తకంఠంతో డిమాండ్ చేస్తున్నారు అలాగే ఎటువంటి ఆధారం లేని ఆ కుటుంబానికి సమాజ సేవకులు మానవతా మూర్తులు చిట్వేలలో కొదవలేదు కాబట్టి ఏదో ఒక రకంగా కుటుంబాన్ని ఆదుకోవాలని వారు ఆశిస్తున్నారు

వెలుగు ఆఫీసులో జనరల్ మీటింగ్ నిర్వహించిన మండల సమైక్య అధ్యక్షురాలు శ్రీదేవి

పాల్గొన్న ఏపియం అంజి నాయక్, యం.అమరలింగేశ్వరరావు, సీసీలు సీసిఎస్ లు, వివోఎస్ లు

జనసముద్రం న్యూస్, వెల్దుర్తి, నవంబర్ 29 పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గంలోని మండల కేంద్రమైన వెల్దుర్తి లో మండల మహిళా సమాఖ్య (వెలుగు) కార్యాలయంలో 29.11.2024 అనగా శుక్రవారం మండల సమైక్య అధ్యక్షురాలు శ్రీదేవి ఆధ్వర్యంలో జనరల్ మీటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఏపియమ్ అంజి నాయక్ మాట్లాడుతూ ఆడపిల్లలు, కుటుంబసభ్యులు సమాజంలో ఎలా నడుచుకోవాలనే అంశాలపై, అలాగే పిల్లల విషయంలో తల్లిదండ్రులు ఎలా నడుచుకోవాలనే విషయాలపై, పిల్లలకు ఎలా ధైర్యంగా ఉండాలో, ఇప్పుడున్న సమాజంలో ఎలా జీవించాలో అనే అంశాలపై, మహిళలు ఒంటరిగా ఉన్నప్పుడు ఎలా ధైర్యంగా ఉండాలో అనుకోకుండా ఏదైనా ప్రమాదం జరిగినా ఆ ప్రమాదం నుండి ఎలా బయటపడాలని అంశాలపై జాతీయ రాష్ట్ర ప్రభుత్వం జిల్లా కేంద్రమైన నరసరావుపేటలో అవగాహన సదస్సు ఏర్పాటు చేయడమైనది, కావున శనివారం అక్కడికి వెళ్ళవలసి ఉందని, అలాగే పరిసరాల శుభ్రత గురించి మన గ్రామంలో ఉన్న వారికి తెలియజేస్తూ మనం మన గ్రామాలను శుభ్రంగా ఉంచుకోవాలని ఆమె అన్నారు. తదనంతరం ఈ మీటింగ్ కు హాజరైన ప్రతి ఒక్కరు కూతురనీ కొడుకు అనే తారతమ్యం లేకుండా సమాన విద్య ఎదుగుదల కోసం కూతురు, కొడుకు ఇద్దరికీ సమన హక్కు కల్పిస్తామని బాల్య మరియు బలవంతపు వివాహాలు, గృహహింసను మేము వ్యతిరేకిస్తామని మేము మా కొడుకులకు కూడా మహిళలు మరియు పాలితులను గౌరవించేలా నేర్పిస్తాము. మహిళలపై జరిగే ఏ రకమైన హింసనైనా మేము వ్యతిరేకిస్తామని సమస్యల నుండి బయటపడిన వారికి న్యాయం చేయడానికి ఎటువంటి వారినైనా వదిలిపెట్టము. సమస్యల నుండి బయటపడిన ప్రతి ఒక్కరిని గౌరవంగా రక్షిస్తాము. అలాగే ఆమె కథనాన్ని గోప్యంగా ఉంచుతాము. మేము ఎప్పటికీ చట్టాన్ని మా చేతుల్లోకి తీసుకోము. మరి ప్రతి ఇంటికి మరియు ప్రతి గ్రామానికి శాంతి మరియు సంఘీభావ సందేశాన్ని వ్యాప్తి చేస్తాము. కూతురు, కొడుకులకు సమాన ఆర్థిక కల్పిస్తాం రాజ్యాంగం ద్వారా అందించబడిన మానవ హక్కులు మరియు ప్రాథమిక హక్కులు మరియు విధులపై మేము అవగాహన కల్పిస్తాము. బలహీనులు మరియు నిరుపేదలకు అండగా ఉంటామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో మండల సమైక్య అధ్యక్షురాలు శ్రీదేవి, అంజి నాయక్, ఎల్ సి ఎం. అమరలింగేశ్వరావు, సిసి లు, సిసియస్ లు, ఓబీలు పాల్గొన్నారు.

ఘనంగా ఉక్కు సత్యాగ్రహం సినిమా విడుదల.

మాచర్ల, జనసముద్రం న్యూస్ నవంబర్ 29.జనం ఎంటర్టైన్మెంట్ బ్యానర్ లో జనం స్టార్ పల్నాడు ప్రాంతవాసి ప్రస్తుతం విశాఖ పట్నంలో స్థిరపడిన పి.సత్యారెడ్డి స్వీయ దర్శకత్వంలో, నిర్మాతగా వ్యవహరిస్తూ హీరోగా నటించిన విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అనే నినాదంతో తెరకెక్కిన ఉక్కు సత్యాగ్రహం సినిమా శుక్రవారం ప్రపంచ వ్యాప్తంగా 450 థియేటర్లకు పైగా ఘనంగా విడుదల అవుతూ మాచర్ల పట్టణంలో కూడా రిలీజ్ అయి సందడి చేసింది. ఉక్కు సత్యాగ్రహం సినిమాను ప్రజలు ఉత్సాహంగా తిలకించారు. సినిమాలో పాటల రచయితగా, మరియు రచన సహకారం అందించిన వేముల శ్రీనివాసరావు((శ్రీ వేముల) మాచర్ల పట్టణ వాసి కావటం విశేషం రిటైర్డ్ డి ఈ ఓ గాదే రామకృష్ణారావు, పల్నాడు జిల్లా వ్యవసాయ సలహా మండలి మాజీ చైర్మన్ కుర్రి సాయి మార్కొండారెడ్డి సినిమాను తిలకించి కాన్సెప్ట్ అద్భుతంగా ఉందని, పాటలు డైలాగ్స్ చాలా బాగున్నాయని తెలియజేసారు. సినిమా రచయిత వేముల శ్రీనివాసరావు మాట్లాడుతూ ఉక్కు సత్యాగ్రహం సినిమా చాలా బాగా వచ్చిందని తప్పకుండా కార్మికులు కర్షకులు రైతన్నలు విద్యార్థులు యువకులు ఆదరిస్తారని ఈ సినిమాలో 3 పాటలు రాసి, పాడి స్వయంగా నటించిన ప్రముఖ విప్లవ గేయ రచయిత గద్దర్ గారు ఈ సినిమాకు ప్రాణం పోసారని వారికి ఇదే చివరి చిత్రమని సినిమా టీం తరపున వారికి ఘన నివాళులర్పిస్తున్నామని తెలిపారు. పి సత్యారెడ్డి సినిమాకు నిర్మాతగా దర్శకునిగా హీరోగా పూర్తి న్యాయం చేశారని అన్నారు. రచయితగా తనకు అవకాశం కల్పించిన హీరో పి. సత్యారెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. గాదే రామకృష్ణారావు మాట్లాడుతూ సత్యారెడ్డి మొదటినుంచి ప్రజల్లో చైతన్యం కలిగించే సినిమాలు తీస్తున్నారని అన్నారు. కుర్రి సాయి మార్కొండారెడ్డి మాట్లాడుతూ ఉక్కు సత్యాగ్రహం సినిమా ఆద్యంతం చాలా బాగుందని, తాను కూడా ఈ సినిమాలో లాయర్ పాత్ర చేయటం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. సత్యారెడ్డి పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వాసి కావడం సంతోషించదగ్గ విషయం అన్నారు. మున్ముందు సత్యారెడ్డి ఎన్నో మంచి సినిమాలను ప్రజలకు అందించాలని, అలాగే మాచర్ల పట్టణవాసి వేముల శ్రీనివాసరావు ((శ్రీ వేముల) కలం పేరుతో సినిమాలో రచయితగా స్థానం పొంది అద్భుతంగా పాటలు రచనా సహకారం అందించారని వారికి కూడా మంచి భవిష్యత్తు సినిమా రంగంలో ఉండాలని ఆకాంక్షించారు. ఈ సినిమా చూసిన ప్రేక్షకుల కూడా సినిమా బాగుందని మంచి స్పందన వ్యక్తం చేశారు.

వివిధ ప్రభుత్వ శాఖల ప్రణాళిక పనుల లక్ష్యసాధన పై సమీక్ష

జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి

జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్ నవంబర్ 29ఏలూరు, నవంబర్ 29 : జిల్లాలోని అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు వారి శాఖల ప్రణాళికలో నిర్దేశించిన లక్ష్యాల సాధన పూర్తి చేసేందుకు కృషి చేయాలనీ జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ లోని గౌతమీ సమావేశపు హాలులో జిల్లాలోని అన్ని ప్రభుత్వ శాఖల అధికారులతో వారి శాఖల ప్రణాళిక లక్ష్య సాధనపై కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ ప్రభుత్వ శాఖల ప్రణాళికలో భాగంగా జిల్లాలోని వ్యవసాయం, ఉద్యానవన శాఖ, మత్స్యశాఖ, పరిశ్రమలు, విద్యా, వైద్యం, రోడ్లు, భవనాలు, ఐసిడిఎస్, పౌర సరఫరాలు, పంచాయతీరాజ్, రోడ్లు భవనాలు, డి ఆర్ డి ఏ, ఆర్డబ్ల్యూఎస్, ఇరిగేషన్, గ్రామీణ అభివృద్ధి, తదితర శాఖల పరిధిలో ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఆ శాఖల ద్వారా కేటాయించిన నిర్దేశించిన లక్ష్యాలలో పూర్తిచేయవలసిన లక్ష్యాలను సమీక్షించారు. ఆయా పనుల లక్ష్యాలను నిర్దేశించిన సమయంలోగా పూర్తి చేయాలనీ కలెక్టర్ అధికారులను ఆదేశించారు. శాఖల కేటాయింపు ప్రణాళిక అమలులో ఏలూరు జిల్లాను రాష్ట్ర స్థాయిలో ముందుస్థానంలో నిలిపేలా అధికారులు కృషి చేయాలని. లక్ష్యాల సాధనపై ఆయా శాఖలు రూపొందించిన నివేదికలను పరిశీలించి సంబంధిత అధికారులకు తగు సూచనలను కలెక్టర్ జారీ చేశారు. సమావేశంలో డీఆర్డీఏ పీడీ విజయరాజు, డిఎంహెచ్ఓ డా.శర్మిష్ఠ, డీఈఓ వెంకట లక్ష్మమ్మ, జిల్లా వ్యవసాయశాఖాధికారి హబీబ్ భాషా, పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ ఆదిశేషు, ఉద్యానవనాలు శాఖాధికారి రామ్మోహన్, ఐసిడిఎస్ పద్మావతి, గృహనిర్మాణ శాఖాధికారి శ్రీనివాస్, ఏలూరు నగరపాలక సంస్థ కమీషనర్ ఏ . భానుప్రతాప్, తదితర శాఖల అధికారులు సమీక్షలో పాల్గొన్నారు .

మహాభారతాన్ని తలపించేదే పల్నాటి యుద్ధం

దాయాదుల పోరుతో గురజాల, మాచర్ల రాజ్యాలు ఏర్పాటు

పౌరుషానికి ప్రతీక పల్నాటి కార్యమపూడి ఉత్సవాలు

రాచగావుతో ప్రారంభం కానున్న పల్నాటి వీరారాధన ఉత్సవాలు

జనసముద్రంన్యూస్, కారంపూడి, నవంబర్ 29.పౌరుషాల పురిటిగడ్డ పలనాటి సీమ. నాటి రణ క్షేత్రమే ఒకప్పటి కార్యమపూడి నేటి కారంపూడి. యుద్ధంలో అసువులు బాసిన వీరులను స్మరించుకుంటూ జరిపే ఉత్సవాలే పల్నాటి వీరాచార ఉత్సవాలు. ఇలాంటి ఉత్సవాలు ప్రపంచంలో రోమ్ దేశంలో జరపగా భారతదేశం లోని ఆంధ్రప్రదేశ్ లోని పల్నాడు జిల్లా కారంపూడి లో ఈ ఉత్సవాలు 5 రోజుల పాటు జరుగుతాయి. కార్తీకపౌర్ణమి నాడు పోతురాజుకు పడిగాం కట్టి ఉత్సవాలకు అంకురార్పణ ప్రారంభం అవుతుంది. ఆ తరువాత కార్తీక అమావాస్య రోజున ఈ ఉత్సవాలను ప్రారంభిస్తారు. రాచగావు, రాయబారం, మందపోరు, కోడిపోరు, కల్లిపాడు అనే నామాలతో ఈ ఉత్సవాలు ఎంతో ఘనంగా జరుగుతాయి. 11వ శతాబ్దంలో కారంపూడి నాగులేరు ఒడ్డునే గల రణభూమి లో యుద్ధం జరిగినట్లు చరిత్ర చెపుతుంది. కార్తీక అమావాస్య రోజునే పల్నాటి ఉత్సవాలు ఎందుకు ప్రారంభం అవుతాయి అంటే పల్నాటి యుద్ధ సమయంలో కార్తీక అమావాస్య నుండి ఐదు రోజుల పాటు యుద్ధం జరిగింది అని అందువలనే పల్నాటి వీరారాధన ఉత్సవాలు ఐదు రోజులు జరుగుతాయి అని పలనాటి వీరాచారాపీఠం తెలుపుతుంది. కారంపూడి కి ఒక ఘనమైన చరిత్ర ఉంది .యుద్ధంలో వీరులుగా నిలిచిన అమరులను స్మరించుకునేందుకు వీర్లదేవాలయం నిర్మించారని చరిత్ర చెపుతుంటే, వీరుల ఉత్సవాల భాధ్యతను పిడుగు వంశం వారికే సాక్షాత్తు ఆ బాధ్యతలు బ్రహ్మనాయుడునే అప్పగించినట్లు చరిత్ర ద్వారా తెలుస్తుంది. మహాభారతాన్ని తలపించేదే ఈ పల్నాటి చరిత్ర ఈ యుద్దానికి అనేక కారణాలు ఉన్నాయి. అనుగురాజు పాలన గురజాలను రాజ్యాంగ చేసుకోని బ్రహ్మనాయుడు ని మంత్రి వర్గంలో పాలించిన సమయంలో నాగమ్మ ఆతిధ్యం స్వీకరించి కానుకను కోరుకోవటం అనంతరం కాలంలో అనుగురాజు కొడుకు అయినా నలగాముడి పరిపాలనలో కానుకగా మంత్రి పదవిని నాగమ్మ అడగటంతో పల్నాడు చరిత్రకు అంకురార్పణ జరిగింది. అప్పటికే వైష్ణవం ద్వారా ప్రజలలో సమసమాజ స్థాపనకు బ్రహ్మన్న సుస్థిర స్థానం పొందాడు. ఇదే క్రమంలో శైవమతాన్ని ప్రబోధిస్తూ నాగమ్మ పల్నాడు లో ముఖ్య స్థానం సంపాదించింది. ఈ క్రమంలో పల్నాటి రాజ్యం రెండు ముక్కలు అయింది. అలుగురాజు మొదటి భార్య సంతానమైన నలగామరాజుకు గురజాల రెండవ భార్య సంతానమైన మలిదేవులకు మాచర్ల రాజ్యాంగా పంపకాలు జరిగాయి .మాచర్ల రాజ్యానికి మంత్రిగా బ్రహ్మనాయుడు గురజాల రాజ్యానికి నాయకురాలు నాగమ్మ మంత్రి గా పనిచేసింది. దాయాదుల మధ్య పోరే ఈ పల్నాటి యుద్ధం. నాగమ్మ పన్నిన కుట్రలు కుతంత్రాలతో బ్రహ్మనాయుడు వనవాసం చేసినట్లు కూడా చరిత్ర చెపుతుంది. కోడిపోరు తో ఓడిన మాచర్ల రాజ్యాన్ని తిరిగి మలిదేవులకు అప్పగించాలని గురజాల రాజు నలగాముని వద్దకు సంధికి వెళతాడు. ఈ క్రమంలో నాగమ్మ ప్రభావంతో చర్లగుడిపాడు వద్ద సంధికి వెళ్లిన వ్యక్తి హత్యకు గురవ్వటం ఈ సంఘటన తో గురజాల, మాచర్ల రాజ్యాల మధ్య మరింత వైరం పెరిగి పల్నాటి యుద్దానికి దారితీసింది అని చరిత్ర చెపుతుంది. ఈ వీర్ల దేవాలయానికి నాటి నుండి వంశపార్యపర్యంగా పిడుగు వంశం వారే ఈ ఉత్సవాలను ఎంతో ఘనంగా నిర్వహిస్తున్నారు. యుద్ధంలో అమరులైన వీరులను ఇప్పటికి స్మరించుకోవడం గొప్ప విషయం అలనాటి యుద్ధ ఘట్టాలను కళ్ళకు కట్టినట్లు వీరచారవంతులు ఐదు రోజుల ఉత్సవాలలో ప్రదర్శిస్తారు. పల్నాటి యుద్ధంలో మరో ప్రాముఖ్యత కూడా సంతరించుకుంది రాజుల మధ్య దాయాదపోరు మంత్రుల మధ్య వైష్ణ శైవ మతాల పోరు పలనాడు యుద్దానికి అంకురార్పణగా చెప్పవచ్చు. కులమతాలకు అతీతంగా మాచర్ల రాజ్యాన్ని బ్రహ్మనాయుడు కాపాడుతుంటే కుట్రలు కుతంత్రాలతో మాచర్ల రాజ్యాన్ని వాసం చేసుకునేందుకు గురజాల రాజ్యం ప్రయత్నిస్తుంది కులమతాలకు అతీతంగా అలనాడు బ్రహ్మనాయుడు సమసమాజ స్థాపనకు సపంతి భోజనాలను ఏర్పాటు చేయటమే కాకుండా దళితుడైన కన్నమదాసు ను దత్తపుత్రునిగా స్వీకరించి ఒక వీరునిగా తయారుచేసిన ఘనత కూడా అలనాడు బ్రహ్మనాయుడు కే దక్కాయి. ఇది జీర్ణించుకోలేని నాయకురాలు నాగమ్మ గురజాల, మాచర్ల రాజ్యాల మధ్య రాజద్వేషాలను పెంపొందించేది అని చరిత్ర చెపుతుంది. ప్రతి ఏటా రాష్ట్రంలో వివిధ ప్రాంతాలలో ఉన్న వీరాచారవంతులు కార్తీక అమావాస్య రోజున రణక్షేత్రమైన కార్యమపూడి చేరుకొని ఐదు రోజుల పాటు ఉత్సవాలను జరుపుకుంటారు. ఏదిఏమైనా దాయాదుల పోరు నాయకురాలు నాగమ్మ, బ్రహ్మనాయుడు రాగద్వేషాల మధ్య జరిగిందే ఈ పల్నాటి యుద్ధం.

సిసి రోడ్ల నిర్మాణం నాణ్యతను పరిశీలించిన టిటిడి బోర్డు మెంబర్ ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజు

అగలి ప్రతినిధి జనసముద్రం దినపత్రిక, నవంబర్ 29 మడకశిర నియోజకవర్గం శాసనసభ్యుడు ఎమ్మెస్ రాజు సుడిగాల పర్యటన చేశారు,లఅగళి మండలంలోని కసాపురం రామనపల్లిలో నూతనంగా వేసిన సీసీ రోడ్ల నాణ్యతను పరిశీలించడం జరిగినది, అనంతరం రోళ్ల దగ్గర ఉన్న అంబేద్కర్ గురుకులం పాఠశాలల్లోకి ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు వెళ్లి విద్యార్థులతో వారి సమస్యలు ఏవైనా ఉన్నాయని తెలుసుకునే ప్రయత్నం చేశారు కొద్దిసేపు పాఠశాల విద్యార్థులతో ముచ్చటించారు, ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ కుమార్ స్వామి , జడ్పిటిసి ఉమేష్, మాజీ సింగల్ విండో ప్రెసిడెంట్ శ్రీనివాస్ , మాజీ సర్పంచ్ రవికుమార్, మధుడి తిప్పేస్వామి, రమేష్, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

స్టోర్ డీలర్ల సమస్యలను తాసిల్దార్ తో మాట్లాడి పరిష్కరించిన ఎమ్మెల్యే

అగలి ప్రతినిధి, జన సముద్రం దినపత్రిక, నవంబర్ 28 అగళిమండలంలోని తాసిల్దార్ కార్యాలయ న్ని ఆకస్మికంగా తనిఖీ చేసి, స్టోర్ డీలర్ల సమస్య మరియు డీలర్లకు పంపిణీ చేసే బియ్యం తక్కువ రావడంతో తాసిల్దార్ గారితో మాట్లాడిన ఎమ్మెల్యే టీటీడీ బోర్డు మెంబర్ ఎమ్మెస్ రాజు, ఎమ్మెల్యే వెంట స్థానిక టిడిపి నాయకులు మండల కన్వీనర్ కుమారస్వామి జెడ్పిటిసి ఉమేష్, క్లస్టర్ ఇంచార్జ్ శివకుమార్ తదితరులు పాల్గొన్నారు

గుడివాడలో మండల ఉపాధ్యాయులతో అవగాహన సమావేశం నిర్వహించిన గుడివాడ రూరల్ ఎస్ఐ.

జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి. నవంబర్.29.

కృష్ణా జిల్లా ఎస్పీ ఆర్. గంగాధరరావు ఆదేశాల మేరకు, గుడివాడ మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎంపీ డివో కార్యాలయంలో మండల ఉపాధ్యాయులతో అవగాహన సమావేశం నిర్వహించిన గుడివాడ రూరల్ ఎస్ఐ ఎన్. చంటి బాబు. ఈ సమావేశంలో గుడ్ టచ్ – బ్యాడ్ టచ్, సైబర్ భద్రత మరియు మహిళా భద్రత అంశాలపై ఉపాధ్యాయులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమం లో ఎస్ఐ ఉపాధ్యాయులు, పిల్లలకు అవగాహన కల్పించే విధానాలను వివరించారు. పిల్లలకు గుడ్ టచ్ – బ్యాడ్ టచ్ పైన అవగాహన కల్పించడం ద్వారా బాలల భద్రతను మెరుగుపరచడం అనేది ఈ కార్యక్రమ ప్రధాన లక్ష్యం. సైబర్ భద్రత పైన ఉపాధ్యాయులకు వివరించి, ప్రస్తుత సాంకేతిక యుగంలో పిల్లలపై దృష్టి పెట్టే సముచిత మార్గాలను తెలియజేశారు. మహిళా భద్రత పైనా చర్చించి, మహిళలపై జరిగే దాడులను నివారించేందుకు తీసుకోవాల్సిన చర్యలను తెలియజేశారు.

ఒకరోజు ముందుగానే ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమం. కమిషనర్ వేణుబాబు.

మాచర్ల జనసముద్రం న్యూస్ నవంబర్ 29.

నవంబర్ 1 ఆదివారం కావడం వలన ఒకరోజు ముందుగానే పెన్షన్ దారులు అందరికీ ఎన్టీఆర్ భరోసా పెన్షన్ ను పంపిణీ చేయడం జరుగుతుందని మాచర్ల మున్సిపల్ కమిషనర్ డి. వేణుబాబు తెలిపారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాచర్ల పురపాలక సంఘ పరిధిలో నవంబర్ 2024 నెలకు సంబంధించిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు ది 30 –11 –2024 న ఉదయం 6 గంటల నుండి పంపిణీ చేయబడును. లబ్ధిదారులు అందరూ ఇంటి వద్దనే ఉండవలసినదిగా తెలియ జేయడమైనది. పురపాలక సంఘ పరిధిలో 106 మంది సచివాలయల సిబ్బందితో 647 మంది పెన్షన్దారులకు సుమారు రూ .2 కోట్ల 77 లక్షల 93 వేల రూపాయలు పంపిణీ చేయబడును మరియు సెప్టెంబరు మరియు అక్టోబర్ 2024 నెలలో పింఛను తీసుకొని లబ్ధిదారులకు సెప్టెంబరు అక్టోబరు మరియు నవంబర్ నెలల నగదు మొత్తమును పంపిణీ చేయబడునని తెలియజేశారు.

సౌర విద్యుత్తు ప్రాజెక్టుకు స్థలం కేటాయింపు.

జన సముద్రం న్యూస్ రెంటచింతల నవంబర్ 29. సత్రశాల టైల్పాండ్ విద్యుత్తు ప్రాజెక్టు సమీపంలో నిర్మించనున్న సౌర విద్యుత్తు ప్రాజెక్టుకు స్థలం కేటాయింపు సర్వే చేసినట్లు పల్నాడు జిల్లా సర్వే శాఖ ఏడీ భానుకీర్తి వెల్లడించారు. సర్వే నెంబరు 883లో సర్వే అధికారులు శుక్రవారం ఉదయం నుండి సాయంత్రం వరకు వంద ఎకరాలకు హద్దులు గుర్తించారు మరియు రికార్డులు పరిశీలించారు. ప్రభుత్వ భూమి కావటంతో ఎటువంటి ఆటంకాలు లేవన్నారు. సమగ్ర నివేదికను గురజాల ఆర్డీఓ మురళీకృష్ణకు అందజేస్తామన్నారు. పది ఏళ్లుగా ఎదురుచూస్తున్న సౌర ప్రాజెక్టుకు మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి కృషితో పనులు శరవేగంగా జరుగుతున్నాయి. సర్వేపనులు ఇన్స్పెక్టర్ వెంకటేశ్వరరావు, శ్రీనివాసరావు, ప్రసాదరావు, రవీంద్రారెడ్డి, అర్జున్, సైదావలి తోడ్పాటునందించారు.

బ్రాహ్మణ వీధిలో లో ఘనంగా ఆయ్యప్ప స్వామి పడిపూజ

జనసముద్రం న్యూస్ నవంబర్ 29 (పామిడి)

స్థానిక పామిడి పట్టణంలో ఉన్న బ్రాహ్మణ వీధికి చెందిన మండ్ల ఎర్రిస్వామి, తన ఇంటినందు శుక్రవారం నాడు ప్రసాద్ గురు స్వామి ఆయ్యప్ప స్వాముల ఆధ్వర్యంలో పడిపూజ కార్యక్రమాన్ని ఘనంగా భక్తితో అయ్యప్ప స్వామి మాల ధరించిన భక్తులు శివమాల ధరించిన భక్తులు ఆంజనేయస్వామి మాల ధరించిన భక్తులు ఘనంగా పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారికి గణపతిపూజ, లక్ష అర్చన, పంచామృతాభిషేకం సుబ్రహ్మణ్యం స్వామి అమ్మవారి అభిషేకం వంటి పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమనికి అన్నదానం దాత మండ్ల ఎర్ర స్వామి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ పడిపూజ కార్యక్రమాన్ని భక్తులు పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

గెస్ట్ హౌస్ నిర్మాణానికి భూమిపూజ చేసిన ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం

జనసముద్రం న్యూస్ నవంబర్ 29 (పామిడి) గుత్తి బాట సుంకులమ్మ దగ్గర శుక్రవారం రోజున గుంతకల్లు నియోజకవర్గం శాసనసభ్యులు, గుమ్మనూరు జయరాం ఆయన తనయుడు యువ నాయకుడు గుమ్మనూరు ఈశ్వర్, మరియు గుమ్మనూరు నారాయణ , గుత్తి బాట సుంకులమ్మ వద్ద ఆలయ కమిటీ వారి ప్రత్యేక ఆహ్వానం మేరకు హాజరై ఆలయ ప్రాంగణం లో నూతన గెస్ట్ హౌస్ కి భూమి పూజ చేయడం జరిగింది. ఈ సందర్భంగా గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ గుత్తి మండలంలో ఎంతో ప్రసిద్ధి చెందిన బాట సుంకులమ్మ ఆలయ ప్రాంగణంలో నూతన గెస్ట్ హౌస్ నిర్మించడం ఎంతో ఆనందించదగ్గ విషయమని తెలిపారు. ఈ కార్యక్రమం లో గుత్తి పట్టణ మరియు మండల టిడిపి జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు అందరూ పాల్గొనడం జరిగింది.

నేడు ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి కారంపూడి పర్యటన వివరాలు

జనసముద్రంన్యూస్, నవంబర్ 29, పల్నాడు జిల్లా, కారంపూడి. మాచర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి నేటి పర్యటనలో భాగంగాఉదయం 10.30 గంటలకు వీర్ల అంకాలమ్మ గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. అనంతరం10.45 గంటలకు చెన్నకేశవ స్వామి దేవాలయం లో పూజా కార్యక్రమంలో పాల్గొంటారు.ఇక 11.00 గంటలకు వీరుల గుడిని సందర్శిస్తారు. ఆ తర్వాత 11.30ని.లకు బస్టాండ్ ఆవరణలో తెలుగు రాష్ట్రాల ఎడ్ల పందాలు ప్రారంభం కార్యక్రమాలలో పాల్గొంటారు. కావున అన్ని గ్రామాల కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయగలరని కోరడమైనది.

శాసనసభ్యులుడాక్టర్ తెల్లంవెంకట్రావు దంపతులకువివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు.

జనసముద్రంనవంబర్ 29 బ్యూరో చీఫ్ టిజి %ఽ% ఎపి.

మంచిడాక్టర్ గా సేవలందిస్తూ పేద బడుగు బలహీన వర్గాల వారి మన్ననలను పొందుతు ప్రజలమద్ద త్తుతోభద్రాచలం శాసనసభ్యునిగా ఎన్నికై నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజలకు సేవలు అందిస్తున్న భద్రాచలం శాసన సభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు దంపతులకు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియచేస్తున్నట్లు గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు రామావజ్జల. రవికుమార్ శర్మ, కార్యదర్శి రామాచార్యులు తెలిపారు.శ్రీ సీతారామచంద్ర స్వామి వారి శుభాశీస్సులతో ఉన్నత పదవులు పొంది ప్రజా సేవలో పాల్గొనాలని వారు కోరారు.

రైతు పండుగ ను విజయవంతం చేయండి - పీఏసీఎస్ అధ్యక్షులు - చిన్నం శెట్టి సత్యనారాయణ

జనసముద్రం న్యూస్. అశ్వారావుపేట

తెలంగాణ రైసింగ్ నినాదంతో మహబూబ్ నగర్ లో తెలంగాణ ప్రభుత్వం ఈ నెల 30 న నిర్వహిస్తున్న రైతు పండుగ ముగింపు సభను రైతులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని అశ్వారావుపేట పీఏసీఎస్ అధ్యక్షులు చిన్నంశెట్టి సత్యనారాయణ గురువారం పిలుపునిచ్చారు.ఈ మేరకు రైతు పండుగ సభ విజయవంతం కోరుతూ ప్లెక్సీ ఏర్పాటు చేసిన అనంతరం ఆయన విలేఖర్లతో మాట్లాడారు.ఇప్పటికే ఋణ మాఫీ చేసిన ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి సన్న రకాలకు బోనస్ అందిస్తుంది అన్నారు.ఈ నేపథ్యంలో నిర్వహిస్తున్న భహిరంగ సభకు సీఎం రేవంత్ రెడ్డి,వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హాజరు కానున్నారని,కావున యావన్మంది రైతులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని అన్నారు.ఆయన వెంట సీఈవో విజయ్ బాబు ఉన్నారు

తెలంగాణ అజరామర చరిత్రకు వీరోచిత సంతకం దీక్ష దివస్

నేడు కేసీఆరే కావాలని అన్ని వర్గాల ప్రజలు కోరుకుంటున్నారు

రేవంత్ రెడ్డి ప్రభుత్వం 9నెలల్లో ప్రజల విశ్వాసాన్ని కోల్పోయింది

బిఆర్ఎస్ 9ఏండ్ల పాలన తెలంగాణకు స్వర్ణయుగం లాంటిది

కాంగ్రెస్ కబంధహస్తాల నుండి తెలంగాణను కాపాడుకోవడానికి మరో సంకల్ప దీక్ష అవసరం

ఉద్యమం నాటి నిర్బంధాలు కాంగ్రెస్ పుణ్యమాని.. తెలంగాణలో తిరిగి జీవం పోసుకున్నాయి

మాజీ రాజ్యసభ సభ్యులు వొడితల లక్ష్మీకాంతరావు,మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ విమర్శలు

జనసముద్రం న్యూస్ హుస్నాబాద్ నవంబర్ 29:తెలంగాణ గతిని మలుపు తిప్పిన ఘట్టం దీక్షా దివస్ అని,నేడు ఆనాటి ఉద్యమ చైతన్యాన్ని మరోసారి గుర్తుకు తెచ్చుకుందామని,తెలంగాణ అజరామర చరిత్రకు.. వీరోచిత సంతకం దీక్షా దివస్ అని రాజ్యసభ మాజీ సభ్యులు కెప్టెన్ వొడితల లక్ష్మీ కాంతారావు అన్నారు. హన్మకొండ లో మొదటగా తెలంగాణ అమరవీరుల స్థూపాపానికి, కాళోజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం బాల సముద్రంలోని బీఆర్ఎస్ జిల్లా పార్టీ కార్యాలయంలో నిర్వహించిన దీక్ష దివస్ కార్యక్రమానికి కెప్టెన్ లక్ష్మీ కాంతారావుతో హాజరై మాట్లాడారు.రాష్ట్ర స్వీయ రాజకీయ అస్తిత్వం కోసం.. దీక్షా దివస్ స్ఫూర్తిగా పునరంకితం అవ్వాలని పిలుపునిచ్చారు.తెలంగాణ గతిని మలుపు తిప్పిన ఘట్టం దీక్షా దివస్ అని చెప్పారు. నాటి ఉద్యమ చైతన్యాన్ని మరోసారి గుర్తుకు తెచ్చుకుందామని తెలిపారు.దేశాభివృద్ధికి..తెలంగాణను ఒక మోడల్‌గా నిలిపేందుకు ఆరోజే బీజం పడిందని అన్నారు. నవంబరు 29న దీక్షా దివస్ సందర్భంగా ఆనాటి చరిత్రను గుర్తు చేశారు. తెలంగాణ అజరామర చరిత్రకు.. వీరోచిత సంతకం దీక్షా దివస్ అని పేర్కొన్నారు. నవంబర్ 29, 2009 తన జీవితంలో మరచిపోలేనని చెప్పారు. హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ మాట్లాడుతూ దశాబ్దాలుగా దగాపడ్డ.. తెలంగాణ తల్లి దాస్య శృంఖలాలను తెంచేందుకు.. కేసీఆర్ నడుం బిగించిన రోజు ఇదని అన్నారు. రాష్ట్రం వచ్చుడో.. కేసీఆర్ సచ్చుడోనని నినదిస్తూ.. ఆమరణ నిరాహార దీక్షకు దిగి.. దిల్లీ పీఠం దిగి వచ్చేందుకు ఆరోజే నాందీ వాచకం పలికారని చెప్పారు. కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు దేశ రాజకీయ వ్యవస్థను ఒప్పించి మెప్పించి కుల మతాలకతీతంగా తెలంగాణ రాష్ట్రం కోసం ఏకం చేసిన ఘనత కేసిఆర్ కే దక్కుతుందన్నారు.తెలంగాణ ప్రజలను కాపాడుకునేందుకు మరో సంకల్ప దీక్ష చేద్దాం తెలంగాణలోని అధికార కాంగ్రెస్ ప్రభుత్వం పై మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్ తీవ్ర విమర్శలు చేశారు.కాంగ్రెస్ కబంధ హస్తాల నుంచి నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలను కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు.ఇందుకోసం మరో సంకల్ప దీక్ష కూడా చేపట్టాల్సిన తరుణమాసన్నమైంది అన్నారు. తెలంగాణలోని అన్ని వర్గాల ప్రజలు కాంగ్రెస్ పాలనలో అణచివేత భయాందోళనలకు గురవుతున్నారని ఆరోపించారు.రేవంత్ రెడ్డి పాలనలో ఉమ్మడి రాష్ట్రం నాటి నిర్బంధాలు మళ్లీ వచ్చాయని ఆరోపించారు. తొమ్మిది ఏళ్లలో బిఆర్ఎస్ పార్టీ పాలన తెలంగాణ రాష్ట్ర ప్రజల కోసం స్వర్ణ యుగమైతే, రేవంత్ రెడ్డి ప్రభుత్వం తొమ్మిది నెలల కాలంలో ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిందని ఘాటుగా విమర్శించారు. హైదరాబాదును ప్రపంచ పటంలో అమెరికా లండన్ మాదిరిగా తీర్చిదిద్దిన ఘనత బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కే దక్కుతుందన్నారు.ఆటో డ్రైవర్ల నుంచి భవన నిర్మాణ కార్మికుల వరకు దారిద్రరేఖకు దిగువనున్న వారి నుంచి సంపన్న వర్గాల వరకు అన్ని వర్గాల ప్రజలు అణచివేత భయాందోళన గురవుతున్నారని విమర్శించారు.కేసీఆర్ ఇచ్చిన స్ఫూర్తితో నేడు మళ్ళీ బిజెపి, కాంగ్రెస్ పార్టీల మెడలు వంచాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు.ఆనాడు వలస పాలకుల వివక్షపై స్వరాష్ట్రం కోసం తెలంగాణ పోరాటం చేశామని ఇప్పుడు మరో పోరాటం చేసేందుకు సిద్ధంగా ఉండాలన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో అసమర్థ పాలన చేస్తుందని విమర్శించారు.కేసీఆర్ నామస్మరణ లేకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ఏమీటింగ్ జరగడం లేదని,రేవంత్ రెడ్డి ప్రతి సభలో కేసిఆర్ స్మరణ చేయడం తప్ప ప్రజలకు ఏంచేస్తాడో చెప్పడం లేదని దుయ్యబట్టారు.దీక్ష దివస్ లో జయప్రదం చేసిన ప్రతి ఒక్క కార్యకర్తకు కృతజ్ఞతలు తెలిపారు.కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి పడకేసిందని హామీలు నీటి మూటలు అయ్యాయని వాటిని ఎండగడతామని స్పష్టం చేశారు.

కెసిఆర్ అనేది పేరు కాదు తెలంగాణ పోరు: కేటీఆర్

(జనసముద్రం న్యూస్ కరీంనగర్ జిల్లా: నవంబర్ 29) బీఆర్ఎస్ పార్టీకి పునర్జన్మ ఇచ్చింది కరీంనగర్‌జిల్లా ప్రజలేనని, టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర సమితికి జన్మస్థలం కరీంనగర్ అని తెలిపారు. కరీంనగర్ జిల్లా అలుగునూరు చౌరస్తాలో శుక్రవారం నిర్వహించిన దీక్షా దివస్ కార్యక్రమానికి కేటీఆర్ హాజరై ప్రసంగిం చారు. రాష్ట్రంలోని పరిస్థితుల కారణంగా మరోసారి పోరాట బాట పట్టాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు.తెలంగాణ ఉద్యమంలో కేసీఆర్ కృషి అనన్య సామాన్యమైనదని కేటీఆర్ కొనియాడారు. కేసీఆర్ పదవులు ఆశించకుండా తెలంగాణ కోసం కృషి చేశారని తెలిపారు. కేసీఆర్ అనేది పేరు కాదు.. తెలంగాణ పోరు అని పేర్కొన్నారు. కేసీఆర్ పోరాటంతోనే తెలంగాణ సాధించామని తెలిపారు. కానీ ఆనాడు ఉద్యమంలో అడ్రస్ లేని వాళ్లు ఇవాళ తెలంగాణ గురించి మాట్లాడుతున్నా రని విమర్శించారు. ఆనాడు ఉద్యమంలో మన మీదకు తుపాకీ తీసుకొచ్చి నోడు ఇవాళ మాట్లాడుతు న్నాడని రేవంత్ రెడ్డిపై ఆగ్రహం వ్యక్తం చేశారు.సోనియా గాంధీ తెలంగాణ ఇవ్వకపోతే మీరు నాంపల్లి దర్గా దగ్గర అడుక్కుతినే వాళ్లని తెలంగాణ ప్రజల గురించి మాట్లాడుతు న్నారని అన్నారు.రేవంత్ రెడ్డి ఇవాళ అదృష్టవంతుడు.. అధికారం ఆయన దగ్గర ఉందని కేటీఆర్ అన్నారు. అధికారం నీ దగ్గర ఉండొచ్చు కానీ.. తెలంగాణ ప్రజల అభిమానం మాత్రం కేసీఆర్‌కు, గులాబీ జెండాకే ఉందని స్పష్టం చేశారు. ఆరు గ్యారంటీలు, 420 హామీలు ఇచ్చి అరచేతిలో వైకుంఠం చూపించారని కాంగ్రెస్ నాయకులపై మండిపడ్డారు. దొంగ మాటలు, సంగనాచి కబుర్లు చెప్పి నువ్వు గెలవచ్చు కానీ.. ఏ రోజుకైనా తెలంగాణ చరిత్ర రాసిన రోజు కేసీఆర్ హిమాలయ పర్వతమంతా ఎత్తులో ఉంటే.. కనీసం ఆయన కాలి గోటికి కూడా సరిపోని పాత్రలో ఉంటావనేది అక్షర సత్యమని చెప్పారు.దమ్ముంటే నీ ఏడాది పాలనపై ప్రజలు ఏమనుకుంటున్నారో తెలుసుకునేందుకు రాష్ట్రంలోని ఏ ఊరికైనా, ఏ తండాకైనా, ఏ బస్తీకైనా వెళ్లమని సవాలు విసిరారు. కాంగ్రెస్ ఏడాది పాలనతో తెలంగాణలో ఏ ఒక్క వర్గం కూడా సంతోషంగా లేరని కేటీఆర్ అన్నారు. ఆఖరకు గురుకులాల్లో ఉండే పిల్లలు కూడా ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి వచ్చిందని విమర్శించారు. హాస్టల్‌లో బువ్వ తిని ఆస్పత్రి పాలయ్యే పరిస్థితి ఉందని మండిపడ్డారు. హాస్టల్ విద్యార్థులు తిండి కోసం అలమటిస్తున్నారని అన్నారు. ఇది ఏడాది పాలనలో రాష్ట్ర పరిస్థితి అని అన్నారు. ఈ పాటి దానికి విజయోత్స వాలు చేసుకుంటున్నారని మండిపడ్డారు. వచ్చే నాలుగేళ్లు ప్రజల పక్షాన ఉద్యమిద్దామని బీఆర్ఎస్ శ్రేణులకు కేటీఆర్ పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమల య్యే వరకు పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు గా ఆచారి నియామించాలి కౌన్సిలర్ దివ్యశ్రీకాంత్ సింగ్.

జనసముద్రం.ప్రతినిది పి శ్రీనివాస్.అమనగల్ పట్టణంలో బిజెపి సమవేశంలో .కౌన్సిలర్ దివ్యశ్రీకాంత్ సింగ్. మాట్లాడుతూ.భారతీయ జనతా పార్టీని నమ్ముకొని,ఎబివిపి.ఆర్.ఎస్ ఎస్. బిజెపి కార్యకర్త స్థాయి నుండి అనుక్షణం పార్టి కోసం, ధర్మం కోసం, దేశం కోసం, ప్రాణాలు సైతం లెక్క చేయకుండా, నక్సల్స్ తుపాకుల తూటాలకు భయపడకుండా, కల్వకుర్తి నియోజక వర్గంలో బిజెపి అంటే తెలువని సమయంలో, ఆర్థికంగా లేకున్నా, తన మేధస్సు కు పదును పెట్టీ, తన శరీరాన్ని కష్టపెట్టి,కార్యకర్తలను ఒక్కొక్కరిగా ఎంచుకొని,6 సార్లు ఎమ్యెలెగా పోటి చేసి గేలుపు అంచులుదాకా వచ్చి ఓటమి పాలైనా వెన అడుగు వేయకుండా పట్టువదలని విక్రమార్కుడిలా .40 సంవత్సరాలుగా బిజెపి పార్టీ జెండాను పల్లే పల్లెల్లో ఎగరవెస్తూ, గత ప్రభుత్వాలు చేస్తున్న తప్పులను ఎత్తి చూపుతూ, అనేక ఉద్యమాలు చేస్తూ, పార్టీ సూచించిన కార్యక్రమాలను తూచ తప్పకుండా పాటిస్తూ, క్రమశిక్షణతో, పార్టీ విధి విధానాలకు అనుగుణంగా పనిచేస్తూ, తన సొంత తల్లి లాంటి పార్టి పై ఏనాడూ కించెత్తు మాట కూడ నోరు జారకుండా, పార్టి కోసం పని చేసిన గొప్ప నాయకుడు తల్లోజు ఆచారి. ఎటువంటి కార్యకర్త నైనా తన తమ్మునిగా, అన్నగా భావించి తనదైన శైలిలో తన వైపు తిప్పుకోగల సమర్థ నాయకత్వం ఉన్న వ్యక్తి ఆచారి. తనను నమ్ముకున్న వారికి అర్ధ రాత్రి అయినా ఏమైన ఆపద వస్తె, అన్నా ఆపద అంటే, నేనున్నా అంటూ భరోసా కల్పించిన భాందవుడు బిజెపి ఆచారి. తన ఇంటి పేరును కూడ బిజెపి అని పిలిపించుకున్న నాయకుడు. బిజెపి ఆచారి అంటే చిన్న పిల్లవాడి దగ్గర నుంచి పండు ముసలి వరకు గుర్తు పట్టని వారు ఉండరు అనేది నగ్న సత్యం. రాష్ట్ర పార్టీలో తనని అనగదొక్కడానికి కొందరు కుట్రలు పన్నినా, చిరు నవ్వు తో తిరస్కరించాడే తప్పా, ఏలాంటి ద్వేషాలు మనసులో పెట్టుకోలేదు.ఇతర పార్టీలు ఎన్నో సార్లు ఆఫర్లు ఇచ్చిన, నా కన్న తల్లి లాంటి పార్టిని వదలను అంటూ, వారు ఇచ్చిన ఆఫర్లను తిరస్కరించాడు.ఒక పేద కుటుంబం లో పుట్టిన పేదింటి బిడ్డ, బీసీ నాయకుడు ఆచారి .కావున కేంద్ర నాయకత్వం పూర్తిగా లోతైన అధ్యయనం చేసి, ఇలాంటి నీతి నిజాయితీ, ధర్మం తెలిసిన సీనియర్ నేతను రాష్ట్ర అధ్యక్షుడిగా నియమిస్తే రాబోయే రోజుల్లో బిజెపి అధికారంలోకి రావడం ఖాయం.అని తెలిపారు..

లింగంపేట్ నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన సుధాకర్

జనసముద్రం న్యూస్ లింగంపేట్ నవంబర్ 29

కామారెడ్డి జిల్లా లింగంపేట్ మండలం పోలీస్ స్టేషన్ నూతన ఎస్సైగా కె సుధాకర్ బాధ్యతలు స్వీకరించారు ఆయన నిజంసాగర్ నుంచి బదిలీపై లింగంపేట్ కు వచ్చినట్టు తెలిపారు గతంలో లింగంపేట్ ఎస్సై గా పనిచేసిన అరుణ్ కుమార్ లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుపడడం గమనార్థం లింగంపేట్ ఎస్సై పోస్ట్ కాళీ అయింది ఆయన స్థానంలో నిజంసాగర్ ఎస్సైగా కె సుధాకర్ విధులు నిర్వహించి. అనంతరం లింగంపేట్ ఎస్సైగా సుధాకర్ నేడు బాధ్యతలు స్వీకరించారు ఈ సందర్భంగా ఎస్సై సుధాకర్ మాట్లాడుతూ మండలంలోని శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తామన్నారు ఆ సాంఘిక కార్యక్రమాలు జూదం అక్రమ మద్యం తరతరాల వాటిపై ప్రత్యేక దృష్టి పెడతామన్నారు ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలని ఆయన సూచించారు ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన సుధాకర్ కి ఏఎస్సై ప్రకాష్ నాయక్ సిబ్బంది స్వాగతం పలికారు

బ్యాంకు అధికారులు, ఏటీఎం ఇన్చార్జీలతో సిఐ సమావేశం

జనసముద్రంన్యూస్. అశ్వరావుపేట.స్థానిక పోలీస్ సర్కిల్ ఆఫీస్ లో సిఐ టి. కరుణాకర్ అశ్వరావుపే దమ్మపేట మండలాల పరిధిలో ప్రభుత్వ ప్రైవేటు బ్యాంకు అధికారులు ఏటీఎం ఇన్చార్జిలతో సమావేశం నిర్వహించారు. దొంగతనాల పట్ల బ్యాంక్ అధికారులుకు పలు సూచనలు చేశారు. సీసీ కెమెరాలు నిత్యం మెయింటెనెన్స్ చేయాలని. అలారం సిస్టం తో పాటు సెక్యూరిటీ గార్డుల సిబ్బంది పర్యవేక్షిస్తూ అనుమాన స్పంద వ్యక్తులు సంచరిస్తే పోలీసులకు సమాచారంఅందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అశ్వరావుపేట సిఐ కరుణాకర్,,ఎస్సైలు యాయాతి రాజు,వి రామ్మూర్తి.దమ్మపేట ఎస్సై సాయి కిషోర్ రెడ్డి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా అయ్యప్ప పూజ

జనసముద్రం. ప్రతినిధి పి శ్రీనివాస్.

ఆమనగల్లు పట్టణ కేంద్రంలోని అయ్యప్ప కొండ అయ్యప్ప ఆలయంలో పాపిశెట్టి శ్వేత రాము పూజా, భిక్ష కార్యక్రమం చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ అందరూ దైవభక్తి మెలగాలని కోరారు . గురుస్వాములు ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో పూజ నిర్వహించారు. గురు స్వాములు బండ కృష్ణయ్య, మొక్తాల అంజయ్య, బండ కృష్ణయ్య, నాగిళ్ళ అశోక్, తల్లోజు యాదగిరి, లక్య నాయక్, గంటి నరసింహ, చుక్కా అల్లాజి గౌడ్. తదితరులు పాల్గొన్నారు

ప్రభుత్వ రిటైర్మెంట్ కార్యాలయంలో జన్మదిన వేడుకలు

జనసంద్రం న్యూస్ నవంబర్ 29
(నియోజకవర్గ ఆర్సి అలవాల రవికుమార్

సీనియర్ సిటిజెన్లు విధిగా వ్యాయామం చేయాలని హుజూర్నగర్ పట్టణానికి చెందిన ప్రముఖ డాక్టర్ బి.ఎస్.జే మనోహర్ సూచించారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వ రిటైర్మెంట్ కార్యాలయంలో సామూహిక జన్మదిన వేడుకలు జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ మనోహర్ మాట్లాడుతూ వృద్ధులు కనీసం అరగంట పాటు వ్యాయామం చేయకపోతే అల్జీమర్స్ కు గురికావడం ఖాయం అన్నారు. 65 సంవత్సరాలు దాటిన వారు తరచుగా రకరకాల ఇన్ఫెక్షన్లు గురి అవు తున్నారని దీని నుండి కాపాడబడాలంటే వ్యాయామం తప్పనిసరి అన్నారు. వృద్ధులు కదలకుండా కూర్చుంటే జీవితం పట్ల నమ్మకం కోల్పోతారన్నారు. ముఖ్యంగా వృద్ధులు కింద పడకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. వృద్ధాప్యంలో ఎముకలు పలుచబడే అవకాశం ఉన్నందున గాయాలయితే మానవన్నారు. అలాగే సీనియర్ సిటిజెన్లు చల్లని ప్రాంతాల నుండి రక్షించబడాలని శీతల పానీయాల జోలికి పోరాదన్నారు. ఈ సందర్భంగా నారాయణన్ రఘునాథ్, పందిరి నారాయణరెడ్డి, వెంకయ్యలను జన్మదిన వేడుకల్లో భాగంగా సన్మానించారు. ప్రియాంక అనే పేద విద్యార్థినికి పెన్షనర్ నారపరాజు వెంకటేశ్వరరావు ల్యాప్టాప్ బహుకరించారు. పేద విద్యార్థులు మహంకాళి జగదీష్, నరేష్ లకు ఫీజులు చెల్లించటానికి హుజూర్నగర్ ప్రభుత్వ

రిటైర్ ఉద్యోగుల సంఘం 3500 నగదు ఆర్థిక సహాయం అందించింది. కార్తీకమాసం సందర్భంగా పెన్షనర్ బెల్లంకొండ రామలక్ష్మి పెన్షనర్ లందరికీ భోజన వసతి కల్పించింది. ఈ సందర్భంగా డాక్టర్ మనోహర్ ను రిటైర్ ఉద్యోగుల సంఘం ఘనంగా సత్కరించింది. కార్యక్రమంలో పెన్షనర్ల సంఘం అధ్యక్షులు చెన్నా సోమయ్య, అంకతి అప్పయ్య, దేవదానం, కొప్పుల వీరారెడ్డి, మొయినవుద్దీన్, చంద్రశేఖర్, థర్మూరి వెంకటేశ్వర్లు, ఎం ఎస్ ఎన్ రాజు, జక్కుల వెంకటేశ్వర్లు, చంద్రయ్య, లక్ష్మయ్య, తాటి ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వ మోసాలను ప్రజలకు తెలియజేయాలి

బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు

(జనసముద్రం న్యూస్ కరీంనగర్ నవంబర్ 29)

బిజెపి ముఖ్య కార్యకర్తల సమావేశం శుక్రవారం రోజు హుజురాబాద్ బిజెపి నియోజకవర్గ కన్వీనర్ మాడ గౌతమ్ రెడ్డి అధ్యక్షతన హుజురాబాద్ పట్టణంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అనేక రకాల హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తవుతున్న ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను తీవ్రంగా మోసం చేయడం జరిగిందని సంపత్ రావు ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన మోసాలను ప్రజలకు తెలియజేయడం కోసం డిసెంబర్ 2,3 తేదీలలో హుజురాబాద్ నియోజకవర్గం వ్యాప్తంగా బైక్ ర్యాలీ చేయడం జరుగుతుందని తెలిపారు.

డిసెంబర్ 5వ తేదీ రోజున హుజురాబాద్ పట్టణంలో బహిరంగ సభ నిర్వహించి కాంగ్రెస్ప్రభుత్వం మోసాలను ప్రజలకు తెలియజేయనున్నట్టు సంపత్ రావు తెలిపారు. బైక్ ర్యాలీ బహిరంగ సభలో ప్రజలు పాల్గొని విజయవంతం చేయడం కోసం బిజెపి కార్యకర్తలు పనిచేయాలని సంపత్ రావు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్టేట్ కౌన్సిల్ మెంబెర్ పుప్పాల రఘు, అసెంబ్లీ కన్వీనర్ గౌతమ్ రెడ్డి, మండల అధ్యక్షులు గంగిశెట్టి రాజు, ఆదిరెడ్డి, జీడీ మల్లేష్, తిరుపతి రెడ్డి, జిల్లా మోర్చా జనరల్ సెక్రటరీ ఆకుల రాజేందర్, జిల్లా అధికార ప్రతినిధి తుమ్మల శోభన్ ప్రజా ప్రతినిధులు, జిల్లా పదాధికారులు, పార్టీ ముఖ్య భాద్యతలున్న నాయకులు పాల్గొనటం జరిగింది..

డిసెంబర్ 6న వరంగల్లో జరిగే జనసభని జయప్రదం చేయండి

సిపిఐ (ఎం.ఎల్) లిబరేషన్ రాష్ట్ర నాయకులు కాజా మొయినుద్దీన్

ఖానాపూర్ నియోజకవర్గం
జనసముద్రం న్యూస్,నవంబర్ 29

డిసెంబర్ 6న వరంగల్లో జరిగే జనసభని జయప్రదం చేయండి అని సిపిఐ (ఎం.ఎల్) లిబరేషన్ రాష్ట్ర నాయకులు కాజా మొయినుద్దీన్ పిలుపునిచ్చారు.జన్నారంలో ముఖ్యకార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ మూడోసారి అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం తన ఫాసిస్టు చర్యలను తీవ్రతరం చేస్తుంది అని దుయ్యబడ్డారు.

ప్రజా తీర్పుని గౌరవించకుండా రాజ్యాంగాన్ని అపహాస్య పాలు చేస్తుంది అని విమర్శించారు. పెరుగుతున్న ధరలను నియంత్రించడంలో విఫలమయ్యారు అని తెలిపారు

ఆదివాసి దళితుల మైనార్టీ ప్రజల మీద దాడులకు పాల్పడుతున్నారు అని తెలిపారు ప్రజల కోసం పాటుపడే లిబరేషన్ పార్టీని బలోపేతం చేయాలని ప్రజలకు తెలిపారు డిసెంబర్ 6న వరంగల్ లో జరిగే జన సభని జయప్రదం చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి కనికారపు లక్ష్మీకాంతం, శనిగరపు వెంకటేష్, బొమ్మిడి లక్ష్మి. బొమ్మిడి తిరుమల బొమ్మిడి శ్రీనివాస్ శనిగారపు శారద శనిగారపు నిరోష తదితరులు పాల్గొన్నారు

జర్నలిస్ట్ నవీన్ గౌడ్ కుమారుడు మనోజ్ గౌడ్ పుట్టినరోజు

సంధర్భంగా సహృదయ అనాథ వృద్ధ ఆశ్రమంలో బ్రెడ్ పంపిణీ

యాదాద్రి భువనగిరి జిల్లా (నవంబర్.29)

జనసముద్రం న్యూస్ మోటకొండూరు మండలం చందేపల్లి గ్రామ వాసి మాజీ ఉప సర్పంచ్ సుదగాని మల్లేష్ గౌడ్ మనవడు సుదగాని మనోజ్ గౌడ్ (జర్నలిస్ట్ సుదగాని శైలజ - నవీన్ గౌడ్ కుమారుడు) పుట్టిన రోజు సందర్భంగారాయగిరిలోనిసహృదయవృద్ధఅనాధాశ్రమంలో బ్రెడ్ ప్యాకెట్స్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మనోజ్ తండ్రి,వుదయం దినపత్రిక జిల్లా స్టాప్ రిపోర్టర్,తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు సూదగాని నవీన్ గౌడ్ మాట్లాడుతూ మా కుమారుడి పుట్టిన రోజు వేడుకలు సహృదయ అనాథ ఆశ్రమంలో చేసుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు.

ప్రతి ఒక్కరూ తమ పుట్టినరోజు వేడుకలు ఆశ్రమంలో జరుపుకోవడం వల్ల అనాధలకు భరోసా కల్పించిన వాళ్లకు అవుతమన్నారు.ప్రతి యేటా మా బాబు పుట్టినరోజు సంధర్భంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుంటం అని తెలిపారు. ఈకార్యక్రమంలోకుటుంబసభ్యులుకళ్లెంవెంకటేశ్‌గౌడ్,సదగానిలావణ్య - రాంబాబు గౌడ్,క్యూ న్యూస్,శనార్తి తెలంగాణ జర్నలిస్ట్,తెలంగాణ జర్నలిస్ట్ యునియన్ (టిజేయు) జిల్లా కార్యదర్శి గుర్రాల నాగరాజు,ఆశ్రమ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు .

డిగ్రీ కాలేజ్ పరిశీలించి డిగ్రీ కళాశాల పరిధిలో ఒక స్టేడియం ఏర్పాటు చేస్తామని మంత్రివర్యులు హామీ ఇచ్చినారు

జనసముద్రం న్యూస్ (నవంబర్.29)
హుజూర్నగర్ నియోజకవర్గం ఆర్సి అలవాల రవికుమార్

తెలంగాణ రాష్ట్రం మంత్రివర్యులు హుజూర్నగర్ నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత కెప్టెన్ ఉత్తంకుమార్ రెడ్డి గారు ఈరోజు ఉన్నటువంటి ప్రభుత్వ జూనియర్ కాలేజీ మరియు డిగ్రీ కాలేజ్ పరిశీలించి జరగవలసిన అభివృద్ధి గురించి అధికారులు అడిగి తెలుసుకోవడం జరిగినది త్వరలోనే ప్రభుత్వం డిగ్రీ కళాశాల పరిధిలోని ఒక స్టేడియం ఏర్పాటుచేస్తామనిమంత్రివర్యులుఈకార్యక్రమంలోపట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుతన్నీరు మల్లికార్జున రావు అధ్యాపక సిబ్బంది తదితరులు అందరూ పాల్గొనడం జరిగినది

జిల్లా ఆసుపత్రిలోని వయోవృద్ధుల ఉచిత ఫిజియో థెరపీ సేవా కేంద్రం ను ప్రజలు వినియోగించుకోవాలి- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

వయోవృద్ధుల ఫిజియో థెరపీ సేవా కేంద్రం పై ప్రకటన విడుదల చేసిన జిల్లా కలెక్టర్

జనసముద్రం న్యూస్ :
నవంబర్ 29 (పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్)

పెద్దపల్లి జిల్లా ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన ఉచిత వయోవృద్ధుల ఫిజియో థెరపీ సేవా కేంద్రం ను అవసరమైన ప్రజలు ఉపయోగించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.

శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి జిల్లా ఆసుపత్రి తనిఖీలో భాగంగా ఉచిత వయోవృద్ధుల ఫిజియో థెరపీ సేవా కేంద్రం ను ప్రత్యేకంగా పరిశీలించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

మాట్లాడుతూ, ఆపరేషన్ జరిగిన వారికి, నడుం నొప్పి, మెడ నొప్పి, దీర్ఘకాలిక నొప్పులు బారిన పడిన వారు, పక్షవాతం, వెన్న పూస సమస్యలు, డిస్క్ సమస్యలు ఉన్నవారు ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన వయోవృద్ధుల ఫిజియో థెరపీ సేవా కేంద్రం ను ఉపయోగించుకోవాలని అన్నారు.

ఫిజియోథెరపీ సేవలు ప్రభుత్వ ఆసుపత్రిలో అందుబాటులో ఉన్నాయని అవసరమైన వారు తప్పనిసరిగావినియోగించుకోవాలని అనవసరంగా ప్రైవేటుఆసుపత్రులలోడబ్బులు వృధా చేసుకోవద్దని కలెక్టర్ తెలిపారు.

ఈ తనిఖీల్లో జిల్లా కలెక్టర్ వెంట ఆర్.ఎం.ఓ రవీందర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

చింతపల్లి మండలంలో అక్రమ వెంచర్ల జోరు కొనసాగుతుంది

నవంబర్ 29 (జనసముద్రంన్యూస్ చింతపల్లి) హైదరాబాద్ మహా నగరానికి అతి సమీపంలో చింతపల్లి మండల కేంద్రం ఉండడంతో ఇక్కడ భూముల వ్యాపారం కోట్లలో ఉంటుంది. ఇది అదునుగా భావించిన రియల్ ఎస్టేట్ వ్యాపారులు అమాయక రైతులను మభ్యపెట్టి తక్కువ ధరలకు భూములను కొనుగోలు చేస్తున్నారు. కొనుగోలు చేసిన భూములలో ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా ప్లాట్లు నిర్వహిస్తూ ధనార్జనే ధ్యేయంగా తమ వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారు.. తాజాగా గత ఆరు నెలల క్రితం చింతపల్లి మండల పరిధిలోని ప్రశాంతపురి తండా గ్రామపంచాయతీ సర్వే నెంబర్131-132-133 లలో ఒక ప్రైవేటు వెంచర్ నిర్వాహకులు 10 ఎకరాల 20గుంటల లో వెంచరు ఏర్పాటు చేశారు. ఈ వెంచర్లో అదే గ్రామానికి చెందిన ఇద్దరు రైతుల 910.5గజాల భూమిని అక్రమంగా ఆక్రమించుకొని వెంచర్ లో కలుపుకున్నట్టు రైతులు మహమ్మద్ యూసుఫ్, మహమ్మద్ ఇస్మాయిల్, తమ గోడును వెళ్లబుచ్చుకున్నారు...

వెంచర్ పై కోర్టులో కేసు నమోదు....

మండలంలోని ప్రశాంతపురి తండా గ్రామపంచాయతీ పరిధిలోని నాగార్జునసాగర్ హైదరాబాద్ రాష్ట్ర రహదారి ఆనుకొని నూతనంగా ఏర్పాటుచేసిన రుస్టిక్ వాలే వెంచర్, ఆమోద డెవలపర్స్ పై ఇటీవల ఇదే గ్రామానికి చెందిన భూ యజమానులు మహమ్మద్ ఇస్మాయిల్,

యూసుఫ్ లుహైకోర్టులో తమ భూమిని ఆక్రమంగా ఈ ప్రైవేటు వెంచర్ యాజమాన్యం ఆక్రమించుకున్నారని ఆరోపిస్తూ కోర్టులో కేసు వేశారు. ఇదిలా ఉండగా వెంచర్ యాజమాన్యం రాజీకి రమ్మని రైతులను కోరుతున్నట్టు సమాచారం. అక్రమంగా రైతుల భూములను ఆక్రమించుకొని రాజకీయ నాయకుల అండదండ దండలతోభూవ్యాపారులురైతులనుభయాందోళన కు గురిచేస్తున్నారు..

భయాందోళనలో ప్లాట్ల కొనుగోలుదారులు..

ప్రశాంతపురి తండా రుష్టిక్ వాలే వెంచర్ లో ప్లాట్లు కొనుగోలు చేసిన బాధితుల పరిస్థితి ఆగమ్య గోచరంగా మారింది. ఇప్పటికే ఈ వెంచర్ పై కోర్టులో కేసు కొనసాగుతుండగా వెంచర్ నిర్వాహకులు ప్రభుత్వా నిబంధనలను తుంగలో తొక్కి వెంచర్ ఏర్పాటు చేసినట్టు ప్లాట్ ల కొనుగోలుదారులకు తెలియడంతో ప్లాట్లు కొనుగోలుచేసినవినియోగదారులులబోదిబోమంటు న్నారు. నిబంధనలకు విరుద్ధంగా వెంచర్ లో సెటర్ ప్లాట్ లను ఏర్పాటు చేయడంతో పాటు వెంచర్లో డ్రైనేజీ, నీటి సదుపాయం విద్యుత్, రోడ్లు, ఆటస్థలాలు కమిటీ హాల్లు లాంటి వసతులు కల్పించకపోవడం విడ్డూరంగా ఉంది. లక్షల రూపాయలు వెచ్చించి వినియోగదారులు ప్లాట్లు కొనుగోలు చేయగా నిర్వాహకులు మాత్రం ఎలాంటి నిబంధనలకు పట్టించుకోకుండా పైపై మెరుపులతో ప్లాట్లను విక్రయిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అక్రమ వెంచర్ పై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు..

ఆన్లైన్లోనే అంతా వ్యాపారం...

ప్రైవేట్ వెంచర్ల వ్యాపారం పూర్తిగా ఆన్లైన్ లోనే కొనసాగుతుంది. ఆదివారం సండే ట్రిప్పుల పేరుతో మందు,విందు,భోజనాలతో రాజధాని నుండి వెంచర్లో ఏర్పాటు చేసే విందు పార్టీలకు ఆహ్వానిస్తూఅమాయకప్రజలనుమభ్యపెడుతున్నారు ఆదివారం వచ్చిందంటే చాలు ప్రైవేట్ వెంచర్లలో మందు, విందు పార్టీల జోరు అంతితకాదు. వందల సంఖ్యలో హైదరాబాద్ నుండి వినియోగదారులను కార్లలో వెంచర్ కు తీసుకువచ్చి మందు,విందు పార్టీలతో చిందులు వేయిస్తున్నారు, ఇలా అమాయక ప్రజలకు గాలం వేస్తూతమవ్యాపారాన్ని జోరుగా కొనసాగిస్తున్నారు..

అధికారులు తమ పనితీరుతో మండల అభివృద్ధికి తోడ్పడాలి రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క

మహాబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ నవంబర్ 29

మహాబుబాబాద్ జిల్లా కొత్తగూడ మండలంలో అధికారులు తమ పనితీరుతో మండల అభివృద్ధికి తోడ్పాటు అందించాలన్నారు.

కొత్తగూడ మండల కేంద్రంలోని రైతు వేదికలో జిల్లాలోనిఅభివృద్ధి సంక్షేమ పథకాలు, ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలపై సంబంధిత అధికారులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు.

గంగారం, కొత్తగూడ మండలాల్లో ఉపాధి హామీ పనులపై పంచాయతీ రాజ్ రోడ్ల పరిస్థితి పై, విద్య, వైద్యం,కరెంటు సరఫరా పై సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రెండు మండలాలలోని గ్రామాల్లో ప్రత్యేక అధికారుల ద్వారా సమీక్షలు నిర్వహించుకొని ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తెలెత్తకుండా టార్గెట్ లను నిర్దేశించుకొని పనిచేయాలన్నారు.

ఐ.టి.డి.ఏ.నిధుల ద్వారా లైబ్రరీ, కమ్యూనిటీ హాల్, నిర్మించుకోవాలని మండల్ కేంద్రంలో పెద్ద హాలు లా50 లక్షలతో ఒక ఫంక్షన్ హాలును నిర్మించాలని

అందులో విద్యార్థులకు,యువతకు నైపుణ్యాతా శిక్షణకార్యక్రమాలు,అధికారికసమావేశాలునిర్వహి ంచుకునేలనిర్మాణంచేపట్టుటకుప్రతిపాదనలుతయా రుచేసి పంపించాలని అన్నారు.

అంగన్ వాడీ కేంద్రాలనుఅధికారులు రోజువారీ తనిఖీచేయాలన్నారు. పిల్లలకు శ్రేష్ఠమైన ఆహారాన్ని అందించాలన్నారు. గర్భిణీ లకు పంపిణీ చేసే వస్తువులకు నాణ్యతతో అందించాలని అన్నారు. ఇరిగేషన్ అధికారులు చెక్ డ్యాములు, చెరువుల పనుల యొక్క ఎస్టిమేషన్లను ఇవ్వాలన్నారు. ఎప్పటికప్పుడు పనులను పర్యవేక్షించాలన్నారు. అధికారులు జిల్లా హెడ్ క్వార్టర్స్ లో ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. పని మీద ఎక్కువ దృష్టి పెట్టాలని అన్నారు.వైద్య శాఖలో రెండు మండలాలకు సంబంధించిన ఖాళీల వివరాలు తెలపాలని, ప్రజలకు అందుబాటులో ఉండి నాణ్యమైన వైద్యాన్ని అందించాలని అన్నారు.

సీజనల్ వ్యాధులకు సంబంధించిన మందులను అందుబాటులో ఉంచుకోవాలని అన్నారు.

గ్రామాలలో పర్యటించి ప్రజలకు వైద్య సేవలందించాలన్నారు. పాఠశాలలో,సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు పరిశుభ్రమైన ఆహారం అందించాలని అన్నారు. ఎట్టి పరిస్థితుల్లోను నిర్లక్ష్యం చేయరాదన్నారు. మండల ప్రాంత ప్రజలకు అందుబాటులో ఉండి అధికారులు పనులలో నిర్లక్ష్యం వహించకుండా పూర్తి చేయాలని అన్నారు.

ఈసమీక్షలోడి.ఆర్.డి.ఓ.మధుసూదనరాజు,.డి.పి. ఓ హరిప్రసాద్, పంచాయతీ రాజ్ ఎస్.ఈ అజయ్ కుమార్, ఈ.ఈ విద్యాసాగర్, ఎలక్ట్రిసిటీ ఎస్.ఈ నరేష్,గంగారం ఎం.పి.డి.ఓ అప్పారావు,డి.హెచ్. ఎస్.ఓమరియన్న,కొత్తగూడఎమ్మార్వోరమాదేవి,ఇత ర మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు

వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన శాసనసభ్యులు డా.భూక్యా మురళీ నాయక్

రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి-ఎమ్మెల్యే డా.మురళీ నాయక్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ నవంబర్ 29

మహబూబాబాద్ జిల్లాకేసముద్రం మండలం, అన్నారం గ్రామంలో అన్నదాతల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ధ్యేయంగా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్నిప్రారంభించినమహబూబాబాద్శాసనస భ్యులు డా.భూక్యా మురళీ నాయక్

ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా.మురళీ నాయక్ మాట్లాడుతూ రైతు సంక్షేమమే సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వ ధ్యేయం అని తెలిపారుబి అన్నదాతలు పండించిన ప్రతి ధాన్యం గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని, ప్రభుత్వ కొనుగోలుకేంద్రాలనుసద్వినియోగం చేసుకోవాలని రైతులకు సూచించారు, మిల్లర్లు రైతులను ఇబ్బంది పెడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు, రైతులను రాజు చేయడమే తెలంగాణ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు

పేదలందరికీ జనవరి మాసం నుండి సన్న బియ్యం పంపిణీ చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని, సన్న వడ్లు పండించిన రైతులకు 500 రూపాయల

బోనస్ సైతం ప్రభుత్వం అందిస్తున్నదని అన్నారు. ఇప్పటికే 18 వేల కోట్ల రూపాయలను రైతు రుణమాఫీ పథకంలో పంపిణీ చేశామని, రానున్న రోజులలో మరో 13 వేల కోట్ల రూపాయలు కేటాయించిరుణమాఫీ కానీ రైతులకు అందిస్తామని అన్నారు.

ఎమ్మెల్యే వెంట ఈ కార్యక్రమంలో కేసముద్ర మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి, డిసిసి ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, కేసముద్రం మండల పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు, మాజీ పిసిసి సభ్యులు దాత్రు, మాజీ జెడ్పిటిసి బండారి వెంకన్న, మాజీ ఎంపీపీ కదిరే సురేందర్ గ్రామ పార్టీ అధ్యక్షులు పృద్వి, జిల్లా నాయకులు, మండల నాయకులు, గ్రామ నాయకులు,కార్యకర్తలు, రైతులు,మాజీ ప్రజా ప్రతినిధులు,అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

దీక్షా దివాస్ కు తరలి వెళ్లిన బిఆర్ఎస్ శ్రేణులు

జనసముద్రం న్యూస్ కరీంనగర్ నవంబర్ 29
అల్లునూరులో శుక్రవారం జరిగిన దీక్షా దివాస్ కార్యక్రమానికి హుజురాబాద్ పట్టణం 30 వ వార్డు నుండి బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు బిఆర్ఎస్ పార్టీకి అనుకూలంగా నినాదాలు చేశారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో దీక్షా దివాస్ కార్యక్రమం తెలంగాణ ప్రజలు మర్చిపోలేని ముఖ్యమైన ఘట్టమని 30వ వార్డ్ బి ఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కేసరి మధుకర్ రావు గుర్తు చేశారు. ఆనాడు అలుగునూర్ లో జరిగిన ఆ సంఘటనతోనే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు అంకురార్పణ జరిగి పునాదులు పడ్డాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో 30 వ వార్డు బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కేసరి మధుకర్ రావు తో పాటునాయకులు దిల్ శ్రీనివాస్, ఎర్ర రాజ్ కుమార్, ఎర్ర శ్రీధర్, ఎర్ర సంపత్, పూసల శేషాద్రి రెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.

విజయచిత్ర సినీ పేపర్లో కర్మ సినిమాలో యమధర్మరాజు పాత్రలో డాక్టర్ గుంటి పిచ్చయ్య

జనసముద్రం న్యూస్ అక్టోబర్ 30 హుజూర్నగర్ నియోజకవర్గం
స్వాతిఆర్థిక క్రియేషన్స్ టీవీ సినీ విశిష్ట అవార్డు డిసెంబర్ 5న ముఖ్యఅతిథిగా సీతక్కను ఆహ్వానించడం జరిగినది ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు సురేష్ కుమార్ ప్రకాష్ గిరిబాబు తదితరులు పాల్గొన్నారు

హుజూర్ నగర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు జక్కుల మల్లయ్య గారు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

జనసముద్రం న్యూస్ అక్టోబర్ 30 హుజూర్నగర్ నియోజకవర్గం
కార్తీకమాసంలోఅరుణాచలంతమిళనాడులోని శివయ్యను దర్శనం చేసుకొని పూలమాలలు వేసి శివుడి దర్శనం వచ్చిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు చెప్పుల మల్లయ్య గారి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం జరిగినది ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు జక్కుల శంబయ్య రెండో వార్డ్ కౌన్సిలర్ జక్కుల నవీన్ నాగమణి నమ్ముతా అంజలి మరియు దేవస్థాన కమిటీ సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు

రైతు పండుగను విజయవంతం చేయండి

తలకొండపల్లి యువనాయకుడు పెరుమాండ్లసురేష్

వెల్దండ,నవంబర్,30(జనసముద్రం న్యూస్)
తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులకు రైతులకు రైతు పండుగ శుభాకాంక్షలు తెలుపుతూ ఈనెల30వ తారీకు శనివారం రోజున మహబూబ్ నగర్ జిల్లాలోని భూత్పూర్ సమీపంలో నిర్వహించే రైతు పండుగ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మన కల్వకుర్తి ముద్దుబిడ్డ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి మరియు మంత్రిమండలి ఎమ్మెల్యే లు ఎమ్మెల్సీలు కాంగ్రెస్ కుటుంబ సభ్యులు విచ్చేయుచున్న శుభ సందర్భంగా తలకొండపల్లి మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు రైతులు పెద్ద ఎత్తున స్వచ్ఛందంగా ఇట్టి రైతు పండుగ కార్యక్రమంలో పాలుపంచుకోవాలని ఈ సమావేశంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ఇప్పటికే లక్ష 50వేల రూపాయలు/-రుణమాఫీ చేయడం జరిగింది ప్రస్తుతం రెండు లక్షలు అప్పు ఉన్న రైతులకు 30వ తారీకు రోజున రుణమాఫీని ప్రకటించి దాంతోపాటు రైతు భరోసా 7500/-రూపాయలను రైతులకు జమ చేయడం జరుగుతుంది ఏక మొత్తంలో ఇంత పెద్ద అప్పుల నుండి రైతులకు విముక్తి కలిగించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ రేపు జరగబోయే రైతు పండుగ ప్రజా పాలన విజయోత్సవ సంబరాలను విజయవంతం చేయగలరు

కల్వల మోడల్ స్కూల్ మరియు జూనియర్ కళాశాల లో ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే భూఖ్య మురళి నాయక్

మహాబూబబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ నవంబర్ 29
మహబూబాబాద్ జిల్లాకేసముద్రం మండలం కాల్వల గ్రామంలో టీఎస్ మోడల్ హై స్కూల్ మరియు కళాశాలలో ఆస్మికతనిఖీచేసిన మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్యామురళీనాయక్ అనంతరం మధ్యాహ్నం భోజనం ఏర్పాట్లు పై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు..
విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టాలని ప్రధానోపాధ్యాయులకు సూచించారు..
ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అల్లం నాగేశ్వర్ రావు,పిసిసి సభ్యులు దర్శు నాయక్,డిసిసి ఉపాధ్యక్షుడు మహేందర్ రెడ్డి,మాజీ పిఎసిఎస్ చైర్మన్ బండారు వెంకన్న,బండారు దయాకర్,గ్రామ కమిటీ అధ్యక్షుడు గండి శ్రీనివాస్,వేముల శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ గంట అశోక్ రెడ్డి,చింతకుంట్ల యాదగిరి, తదితరులు పాల్గొన్నారు..

భారత రాజ్యాంగం పై అవగాహన కలిగి ఉండాలి

జన్నారం రిపోర్టర్ జన సముద్రం న్యూస్ నవంబర్ 29.
భారత రాజ్యాంగంపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని జన్నారం మండల తాసిల్దార్ రాజమానవరెడ్డి అన్నారు. భారత రాజ్యాంగం ఏర్పడి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా శుక్రవారం మధ్యాహ్నం జన్నారం మండలంలోని మురిమడుగు జడ్పీ పాఠశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా భారత రాజ్యాంగం విశిష్టత తదితర అంశాలపై విద్యార్థులకు ఆయన అవగాహన కల్పించారు. అనంతరం మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు.

పాఠశాలలను అంగన్వాడి కేంద్రాలను సందర్శించిన గూడూరు నిఖిల్ రెడ్డి

యాదాద్రి భువనగిరి జిల్లా
నవంబర్.29,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:
జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండలం గూడూరు గ్రామంలో ఉన్నటువంటి ప్రాథమిక ఉన్నత పాఠశాల మరియు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులతో కాంగ్రెస్ పార్టీ యూత్ కాంగ్రెస్ స్టేట్ లీగల్ సెల్ కోఆర్డినేటర్ మరియు యాదాద్రి భువనగిరి జిల్లా నాయకులు గూడూరు నిఖిల్ రెడ్డి మాట్లాడి వారికీ ఉన్న సమస్యలు తెలుసుకొనీ,అక్కడానే భోజనం చేయడం జరిగింది.మరియు అంగన్వాడీ కేంద్రాలను కుడా సందర్శిచి వారికి ఉన్న సమస్యలను తెలుసుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ ఉపాధక్షులు దొనకొండ శ్రీనివాస్,యూత్ కాంగ్రెస్ బీబీనగర్ మండల్ జనరల్ సెక్రటరీ భాషబోయిన సురేష్ ముదిరాజ్,అంకర్ల ప్రభాకర్,బింగి మధుసూందర్ వనం రాము,కావడి ఉదయ్ పాల్గొన్నారు.

కామారెడ్డి దీక్ష దివాస్ లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యేలు బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు నాయకులు

దీక్ష దివాస్ లో మాట్లాడుతున్న ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్

జనసముద్రం న్యూస్ కామారెడ్డి నవంబర్ 29
కామారెడ్డి జిల్లా కేంద్రం సత్య గార్డెన్ లో దీక్ష దివస్ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర నాయకులు ఆర్,ఎస్ ప్రవీణ్ కుమార్ మరియు ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ పాల్గొన్నారు ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేస్తుందని ఎన్నికలలో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమయిందని రైతు భరోసా ఇస్తామని సంవత్సరం గడిచిన రైతు భరోసా జాడ లేదన్నారు మరియు మహిళలకు నెలకు 2500 ఇస్తామని చెప్పి మోసం చేశారు అని మండిపడ్డారు ఈ కార్యక్రమంలో మాజీ ప్రభుత్వ విప్, గంప గోవర్ధన్. జడ్పి చైర్మన్ దాఫెదర్ రాజు శోభ, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ముజ్జిభోద్దీన్ మరియుఅన్నినియోజకవర్గాలనాయకులు,ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు మరియు ప్రజలు పాల్గొన్నారు...

68వ "ఎస్ జి ఎఫ్ ఐ" రాష్ట్రస్థాయి "యూ-14" హాకీ టోర్నమెంట్ కు మాటూరి అవిఘ్ను ఎంపిక.

బిబిహర్షం వ్యక్తం చేసిన సీనియర్ హాకీ క్రీడాకారులు..

(జనసముద్రం న్యూస్ కరీంనగర్ నవంబర్ 29)
కరీంనగర్ జిల్లా హుజురాబాద్ లో ఈనెల 29 నుండి ఆగస్టు 01 వరకు జరగబోయే బాయ్స్ అండ్ గర్ల్స్,68వ ఎస్. జి. ఎఫ్ ఐ రాష్ట్రస్థాయి అండర్-14 హాకీ టోర్నమెంట్ కు సీనియర్ హాకీ క్రీడాకారులు మాటూరి రాజేష్ ప్రథమ కుమార్తె, హుజురాబాద్ పట్టణ కేంద్రంలో మాంటెస్సోరి స్కూల్లో ఏడవ తరగతి చదువుతున్న మాటూరి అవిఘ్ను ఎంపిక అయింది..తన ఎంపిక పట్ల బండ శ్రీనివాస్, కొలిపాక శ్రీనివాస్,,తోట రాజేంద్ర ప్రసాద్, చింత శ్రీనివాస్,,గుడ్డేలుగుల సమ్మయ్య, భూసారపు శంకర్, వేముల రవికుమార్, శ్యామ్, భీమగొని సురేష్, గణిశెట్టి ఉమా మహేశ్వర్, ,టీ శ్రీనివాస్, సజ్జు, ,తాళ్లపెల్లి శ్రీనివాస్ , బోడిగే తిరుపతి , కుమార్ ,నిమ్మటూరి సాయికృష్ణ,వేణు,రమేష్,వినయ్ రాజేష్, ప్రదీప్, విక్రమ్ సాంబ,పరబ్రహ్మం సీనియర్ క్రీడాకారులందరూ మరియు కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

కావడిగుండ్ల గ్రామంలో జన వన భోజనాలు

15 సంవత్సరాలుగా కుల మతాలకు అతీతంగా ఐకమత్యాన్ని చాటుతున్న గ్రామం

జనసముద్రం న్యూస్ అశ్వారావుపేట : కార్తీక మాసం వచ్చిందంటే గ్రామాల్లో పట్టణాల్లో కులాల వారిగా మతాల వారీగా కార్తీక వన సమారాధన కార్యక్రమాలు నిర్వహించటం నిత్యం మనం చూస్తున్నాం. కానీ దీనికి భిన్నంగా గత 15 సంవత్సరాల నుండి కులాలకు మతాలకు అతీతంగా గ్రామస్తులంతా కలిసి ఐకమత్యంగా వన భోజనాలు నిర్వహిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు కావడి గుండ్ల గ్రామస్తులు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అశ్వారావుపేట మండలంలోని మారుమూల గ్రామం కావడిగుండ్ల. ప్రతి సంవత్సరం కార్తీకమాసం రాగానే వీరు గ్రామ ప్రజల ఐక్యతను చాటుతున్నారు. గ్రామస్తులంతా కలిసి సమావేశం ఏర్పాటు చేసుకొని తలా ఇంత చందా వేసుకొని ఒకే వేదికపై వనభోజనాలు నిర్వహిస్తూ స్నేహపూర్వక వాతావరణాన్ని కొనసాగిస్తున్నారు. కులాల వారిగా మతాలవారీగా విడిపోయి ఎవరికి వారే యమునా తీరే అన్నట్లుగా కులాల వారిగా వనభోజనాలు నిర్వహిస్తూ ఐక్యతను కోల్పోతున్న ఈ తరుణంలో కావడిగుండ్ల గ్రామంలో మాత్రం గత 15 సంవత్సరాలుగా ఐక్యతను చాటుతూ నూతన సాంప్రదాయాన్ని కొనసాగిస్తున్నారు. గతంలో అడవిలో ఉసిరి చెట్టు వద్ద ఈ విధమైన జన భోజనాలు నిర్వహిస్తున్న గ్రామస్తులు కొన్ని సంవత్సరాలుగా కావడిగుండ్ల సరిహద్దు ప్రాంతంలో నిర్మించిన చిన్న గుబ్బల మంగమ్మ తల్లి ఆలయం వద్ద ఈ జన భోజనాలను నిర్వహిస్తుండటం విశేషం. అంతేకాకుండా కావడిగుండ్ల గ్రామానికి అనేక విషయాల్లో ఒక ఐక్యత ప్రదర్శిస్తున్న చరిత్ర ఉన్నది. గతంలో గ్రామ పంచాయతీ ఎన్నికలలో సర్పంచులను ఏకగ్రీవంగా ఎన్నుకునేవారు. అంతేకాకుండా గతంలో గ్రామస్తుల అందరి ఐక్యతతో సంపూర్ణ మద్యపాన నిషేధాన్ని కూడా అమలుపరిచారు. ఇప్పటికీ కూడా గ్రామపంచాయతీలో రైతులు పండించిన పత్తి పంటను నిల్వచేసి సమిష్టిగా మంచి రేటుకు అమ్ముకునే సాంప్రదాయం కూడా ఉంది. జిల్లాలోనే ఒక ఆదర్శ గ్రామంగా కూడా కావడిగుండ్ల వెలుగొందింది. ప్రస్తుతం నడుస్తున్న రాజకీయాలు ప్రజలను అనేక ప్రలోభాలతో విడదీసి ప్రజల మధ్య ఐక్యతను దెబ్బతీస్తున్న తరుణంలో కూడా మండలంలోని మిగతా గ్రామాలకు భిన్నంగా కావడిగుండ్ల గ్రామంలో స్నేహపూర్వక సంబంధాలు ప్రతిబింబిస్తున్నాయి. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు కంగాల కల్లయ్య, మేన్ని పాండురాజు, ఈదర మోహన్ రావు, ప్రసాదు తదితరులు మాట్లాడుతూ కావడిగుడ్ల గ్రామంలో ప్రతి ఒక్కరం కూడా కలిసిమెలిసి ఐకమత్యంతో ముందుకు సాగుతామని గత పదిహేను సంవత్సరాలుగా కూడా వనభోజనాలు గ్రామస్తులంతా కలిసి నిర్వహించుకుంటున్నామని, భవిష్యత్తులో కూడా ఇదే పద్ధతిని అనుసరిస్తామని, కుల మత రాజకీయాలకు అతీతంగా కార్తీక మాసంలో వనభోజనాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. వనభోజనాల సందర్భంగా గ్రామస్తులంతా కలిసి ఆహ్లాదకరమైన వాతావరణంలో వంటలు వండుకొని సహపంక్తి భోజనాలు చేశారు. ఈ కార్యక్రమానికి గ్రామస్తులు, వివిధ శాఖల అధికారులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

చర్లమండలంలో ముమ్మరంగా తేదేప సభ్యత్వ నమోదు

జనసముద్రం న్యూస్ నవంబర్ 29 బ్యూరో :
భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గం
చర్లలో తెలుగుదేశం పార్టీ సభ్యత ప్రారంభం పార్టీ సీనియర్ నాయకులు కొత్తపల్లి ఆంజనేయ గారి నివాసంలో చర్ల మండల తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు సమావేశం జరిగినది.
ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మహబూబాద్ పార్లమెంట్ కమిటీ సభ్యులు కొడాలి శ్రీనివాసన్, కోనేరు రాము పాల్గొని ఈ సమావేశం ఉద్దేశించి తెలుగుదేశం పార్టీ హయాంలో భద్రాచలం నియోజకవర్గం లో అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు జరిగాయని భద్రాచలం నుండి లొట్టిపిట్ట గండి వరకు రహదారుల నిర్మాణం స్కూల్స్ హాస్పిటల్స్ తాళి పేరుపై బ్రిడ్జి నిర్మాణం అనేక సంక్షేమ పథకాలు ఎన్టీఆర్ మరియు చంద్రబాబు గారి నాయుడు నాయకత్వంలో జరిగాయని మనం చేసిన అభివృద్ధి పనులు ప్రజల్లోకి తీసుకుని వెళ్లి తెలుగుదేశం పార్టీ సభ్యులుగా చేర్చవలసిన దిగా కోరారు.
ఈ సమావేశంలో కొత్తపల్లి. ఆంజనేయులు, ఎడారి. సత్యనారాయణ, వేములపల్లి .ప్రవీణ్, నల్లూరి.మురళి, కాకర్ల. సుందరం, వడ్ల. చిన్నబాబు, సుధాకర్, సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.
తెలుగుదేశం పార్టీ సభ్యులుగా చేరితే ఐదు లక్షల రూపాయల బీమా సౌకర్యం కలదని కావున తెలుగుదేశం పార్టీ అభిమానులు నాయకులు, కార్యకర్తలు మహిళలు పెద్ద ఎత్తున తెలుగుదేశం పార్టీ సభ్యులుగా చేర్పించవలసిందిగా
ఈ సందర్భంగా వక్తలుకోరారు.

టేకుర్తి గ్రామంలో కానరాని సిసి రోడ్లు

గత పాలకుల సమయంలో కూడా కనపడని సిసి రోడ్డు

జనసముద్రంన్యూస్, నవంబర్29
జమ్మికుంట (టౌన్) ప్రతినిధి:
కరీంనగర్ జిల్లాలోని హుజురాబాద్ నియోజకవర్గం పరిధిలోగల ఇల్లందకుంట (అపర భద్రాద్రి) మండలం "టేకుర్తి" గ్రామంలో సిసి రోడ్లకు మోక్షం లభించడంలేదనిగ్రామస్తులు, సామాజిక కార్యకర్తలు, ఓటర్లుమొరపెట్టుకుంటున్నారు."టేకుర్తి"గ్రామంలోని ఐదవ, ఆరవ వార్డు సమీపంలో గల పోచమ్మ టెంపుల్ నుండి ట్రాన్స్ ఫార్మర్ వరకు గల రోడ్డు పూర్తిగా మట్టితో నిండుకుపోవడం పలువురిని ఆశ్చర్యానికి గురి చేసింది. టేకుర్తి గ్రామ పంచాయతీ కార్యదర్శి సురేష్, స్పెషల్ ఆఫీసర్ దివ్య మేడం, ఇల్లందకుంట మండలం ఎంపిఓ, ఎంపీడీవో, తహసీల్దార్, జిల్లా పంచాయతీ అధికారి (డి.పి.ఒ) తక్షణమే స్పందించి అభివృద్ధి పనులపై దృష్టి పెట్టాలని గ్రామస్తులు కోరుకుంటున్నారు.
టేకుర్తి గ్రామంలో స్పెషల్ ఆఫీసర్ పాలన కాలంలో నిర్వహించిన సభలు , తీర్మానాలు, క్షేత్రస్థాయిలో అమలు చేసే విధంగా అధికారులు ప్రత్యేక చొరవ తీసుకోవాలనిగ్రామస్థులు,సామాజికకార్యకర్తలు,ఓటర్లు తమ ఆవేదనను వెల్లడిస్తున్నారు.

జాతీయ రహదారి భూములలో ట్రెంచ్ కటింగ్ పనులు ప్రారంభం-:జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

కన్నాల, కందులపల్లి గ్రామాలలో ట్రెంచ్ కటింగ్ ప్రారంభించిన ఎన్.హెచ్.ఏ.ఐ

జనసముద్రం న్యూస్ : నవంబర్ 29 (పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్)
వరంగల్ -మంచిర్యాల జాతీయ రహదారి ఎన్.హెచ్ 163 జీ నిర్మాణానికి సేకరించిన భూములలో జాతీయ రహదారుల అథారిటీ ట్రెంచ్ కటింగ్ పనులు ప్రారంభించిందని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.
మంచిర్యాల- వరంగల్ -ఖమ్మం జిల్లాలను కలిపే 4 లైన్ల గ్రీన్ ఫీల్డ్ హైవే సేకరించిన భూమిని జాతీయ రహదారుల అథారిటీ అప్పగించామని, మంథని మండలం కన్నాల, కందులపల్లి గ్రామాలలో ట్రెంచ్ కటింగ్ నేడు ప్రారంభించిందని, జాతీయ రహదారి నిర్మాణ పనులు సకాలంలో పనులను జాతీయ రహదారుల అథారిటీ నుంచి పూర్తి సహకారం అందిస్తామని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు. పూర్తి అయ్యేలా జిల్లా యంత్రాంగం తరపు

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram

నవాబుపేట గ్రామంలో పలు నూతన భవనాలను ప్రారంభించిన మంత్రి పొన్నం

(జనసముద్రం న్యూస్ కరీంనగర్ నవంబర్ 29) చిగురుమామిడి మండలం నవాబుపేట గ్రామంలో పలు నూతన భవనాలను ప్రారంభించిన మంత్రి పొన్నం ప్రభాకర్.. నవాబుపేట గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ భవనం, రజక సంఘ భవనం, యాదవ సంఘ భవనం ప్రారంభించారు కార్యక్రమాన్ని ఉద్దేశించి పొన్నం మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలతోపాటు ఎన్నికల్లో ఇవ్వని హామీలను కూడా చేస్తుందని, కొంతమంది పని కట్టుకొని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బదనం చేయాలని చూస్తున్నారు అని పొన్నమన్నారు,.ఎన్ని కుట్రలు కుతంత్రాలు చేసినా ఏమి చేయలేరని పొన్నం మాట్లాడారు.ఇట్టి కార్యక్రమం లో మండల అధ్యక్షులు కంది తిరుపతి రెడ్డి (హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్) మరియు గ్రామ శాఖ అధ్యక్షులు ఇనుగాలశ్రీనివాసరెడ్డి ,కాంగ్రెస్ కార్యకర్తలు అభిమానులు పాల్గొనడం జరిగింది

ప్రభుత్వ ఉన్నత పాఠశాలల బాలికలకు బోనగిరి రోటరీ క్లబ్ తరపున సైకిళ్ల పంపిణీ

జనసముద్రం న్యూస్ ప్రతినిధి:

భువనగిరి రోటరీ క్లబ్ తరపున ప్రభుత్వ పాఠశాలల్లోని బాలికలకు విద్యను ప్రోత్సహించే నిమిత్తం ఈ సైకిల్ పంపిణీ జరిగింది భువనగిరి రోటరీ అధ్యక్షులు హరిప్రియ నరసింహారావు నరసింహ రావు అధ్యక్షతన జరిగినఈసమావేశంలోకార్యదర్శికూచిపట్లసత్యనారాయణ రెడ్డి జిల్లా కలెక్టర్ శ్రీ హనుమంతరావు ముఖ్య అతిథిగా విచ్చేశారు డిస్ట్రిక్ట్ గవర్నర్ శరత్ బాబు సైకిలు దాత జూలూరు కృష్ణమూర్తి డిప్యూటీ గవర్నర్ ఎస్ నరసింహ యాదవ్ అసిస్టెంట్ గవర్నర్ వై వెంకట్ రెడ్డి కోశాధికారి ఇటికాల దేవేంద్ర చారి మాజీ అసిస్టెంట్ గవర్నర్ స్థాపక సభ్యులు శెట్టి బాలయ్య యాదవ్ కాలేజీ ప్రిన్సిపాల్ పాపిరెడ్డి మాజీ అధ్యక్షులు వరుసగా పడమటి జగన్మోహన్ రెడ్డి పి లింగారెడ్డి చెన్న లక్ష్మణ్ మరియు రొటీరియల్ అశోక్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యను ప్రోత్సహించే నిమిత్తం మీరు పాఠశాలలకు సకాలంలో వెళ్లడానికి ఎంతో ఔదార్యంతో బోనగిరి రోటరీ క్లబ్ మీకు సైకిల్ అందిస్తుందని దాని సద్వినా చేసుకొని బాగా చదువుకొని వారి పేరు నిలబెట్టాలని కోరారు సమీప భవిష్యత్తులో ఒక గ్రామీణ పాఠశాలలను దత్తత తీసుకోవాలని దాని పేరు నేనే సూచిస్తానని అన్నారు టీడీజి శరత్ బాబు మాట్లాడుతూ ఏదైనా ప్రాజెక్టు చేపడితే నేను సహకరించి అది అమలు చేస్తానని చెప్పారు ఈ సమావేశంలో 50 మంది బాలికలకు పది పాఠశాలల్లో ఈ సైకిల్ అందించారు ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు రోటరీ మాజీ అధ్యక్షులు గౌరవ రొటేరియన్లు కాలేజీ లెక్చరర్లు తదితరులు పాల్గొన్నారు.

వసతి గృహ సంక్షేమాధికారులు అందుబాటులో ఉండాలి. -ఎస్సీ డీ డీ రవీందర్ రెడ్డి

జనసముద్రంన్యూస్:లక్షెట్టిపేట: నవంబర్ 29: వసతిగృహసంక్షేమాధికారులుఅందుబాటులోఉండాలని,జిల్లాలోని ఎస్సీ వసతి గృహల్లో ఏర్పాటు చేస్తున్న ఫుడ్ సేఫ్టీ కమిటీనియమనిబంధనలనువసతిగృహసంక్షేమాధికారులు పాటించాలని ఆ శాఖ డిప్యూటీ డైరెక్టర్ పోటు రవీందర్ రెడ్డి ఆదేశించారు. శుక్రవారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఫుడ్ సేఫ్టీ కమిటీ ఏర్పాటు సమావేశంలో హేచ్ డబ్ల్యూ ఓ లకు ఫుడ్ సేఫ్టీ కమిటీ పై మార్గనిర్దేశం చేశారు. ఇటీవల రాష్ట్ర వ్యాప్తంగా పలు వసతి గృహాల్లో ఫుడ్ పాజయినింగ్ పై ప్రభుత్వం కఠిన నిర్ణయాల్లో భాగంగా ప్రతి గృహంలో ఫుడ్ సేఫ్టీ కమిటీ లను నియమించాలని ఆదేశాలిచ్చిందన్నారు. దీనిలో భాగంగా ఫుడ్ సేఫ్టీ కమిటీ లు వేస్తున్నట్లు వివరించారు. ఈ కమిటీ లో ఆయా వసతి గృహ సంక్షేమాధికారి, కామటి, కుక్, వాచ్ మన్ లు సభ్యులుగా ఉంటారని తెలిపారు. ఈ కమిటీ సభ్యులు ఆహార నాణ్యతను పరిశీలించి ఆమోదం తెలిపిన తర్వాతనే విద్యార్థులకు ఆహారాన్ని వడ్డించాలన్నారు.ఉదయం టిఫిన్,మధ్యాహ్నం, రాత్రి భోజనాలకు ఖచ్చితంగా విద్యార్థుల సమక్షంలో రుచి చూసి, నిర్ధారించాకే విద్యార్థులకు వడ్డించాలన్నారు. అంతేకాకుండా విద్యార్థులు బయట నుంచి గాని తమ ఇండ్ల నుంచి తెచ్చుకున్న ఆహార పదార్థాలను అనుమతించవద్దని కూడా తెలిపారు.

ఎప్పటికప్పుడువిద్యార్థులట్రంక్‌పెట్టెలనుపరిశీలించాలన్నారు.విద్యార్థుల్లో ఆరోగ్య సమస్యలు ఎక్కువ కాకముందే పటిష్ట చర్యలు తీసుకునే బాధ్యత ఆయా వార్డెన్ లేదేనని స్పష్టం చేశారు. అదే విధంగా విద్యార్థులకు అందించే మందులను ఎప్పటికప్పుడు పరిశీలించి గడువు దాటిన మందులను ఎట్టి పరిస్థితిలో వినియోగించవద్దన్నారు. ముఖ్యంగావసతిగృహసంక్షేమాధికారులు అందుబాటులో ఉండి, ఉన్నతాధికారులు ఎవరు వచ్చిన అందుబాటులో ఉండాలని ఆదేశించారు.ఆదేశాలను పాటించని వార్డెన్ లపై శాఖపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో సహాయ సాంఘిక సంక్షేమాధికారి రవీందర్ గౌడ్,ఆయా వసతి గృహల సంక్షేమాధికారులు పాల్గొన్నారు.

సికిల్ సెల్ వ్యాధిపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి : డాక్టర్ దుర్గాభవాని

జనసముద్రం న్యూస్,పినపాక , నవంబర్ 29. మానవ శరీరంలోని రక్తంలో వంశపారపర్యంగా ఏర్పడే రక్త రుగ్మత అని దీనిని సికిల్ సెల్ అంటారని పినపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి దుర్గా భవాని తెలిపారు. శుక్రవారం మండల పరిధిలోని పాతిరెడ్డిపాలెం సబ్ సెంటర్ పరిధిలో జరుగుతున్న సికిల్ సెల్ పరీక్షలను పరిశీలించిన అనంతరం మాట్లాడుతూ ఈ వ్యాధికి గురైనవాళ్లలో ఎర్ర రక్త కణాలు ప్రత్యేకమైన సికిల్ (కొడవలి) రూపాన్ని సంతరించుకుంటాయన్నారు. ఇవి సాధారణంగా 125 రోజులు బతకాల్సి ఉండగా 25 రోజుల్లోపే చనిపోతాయని దానివల్ల న్యుమోనియా, తీవ్రమైన కీళ్లనొప్పులు, అవయవాల వాపులు, స్ట్రోక్ వంటివి వ్యాధి లక్షణాలు కనిపిస్తాయని సరైన చికిత్స చేయనట్లయితే శరీరంలోని పలు అవయవాలను ఇది దెబ్బతీస్తుందని వివరించారు. సికిల్ సెల్ పరీక్షలకు ప్రజలు సహకరించాలని కోరారు.సికిల్ సెల్ వ్యాధి అనేది ఒక జన్యు రక్త వ్యాధి అని ఇది బాధిత రోగి యొక్క మొత్తం జీవితాన్ని ప్రభావితం చేస్తుందన్నారు . ఇది భారతదేశంలోని గిరిజన జనాభాలో సర్వసాధారణం కానీ కానీ గిరిజనేతరులలో కూడా సంభవిస్తుందన్నారు. ఈ కార్యక్రమం సున్నా నుండి 18 సంవత్సరాల వయస్సు వరకు మొత్తం జనాభాను కవర్ చేసే మిషన్ మోడ్‌లో నిర్వహించబడుతుందన్నారు.

అనంతరం పినపాక మండల పరిధిలోగల ఎల్జిరెడ్డిపల్లి, మినీ గురుకులం పాఠశాలలో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలియజేశారు. విద్యార్థులందరూ ఆరోగ్య జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. విద్యార్థులకు చలికాలంలో తీసుకోవలసిన జాగ్రత్తలు వివరించారు. అనారోగ్య సమస్యలు ఉంటే వార్డెన్ సహాయంతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి రావాలని సూచించారు. ఫుడ్ పాయిజన్ కాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది, ఆశాలు పాల్గొన్నారు.

బంగ్లాదేశ్ ఇస్కాన్ చిన్మయ్ కృష్ణదాస్ అరెస్ట్ అప్రజాస్వామికం

- బంగ్లాదేశ్, కెనడాలో హిందువులపై జరుగుతున్న దాడి అమానుషం.

- శంతన్ రామరాజు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి.

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి

జనసముద్రం న్యూస్ నవంబర్ 29

మహబూబాబాద్‌పట్టణ పరిధిలో వేణుగోపాలస్వామీ, అయ్యప్ప స్వామీ దేవాలయ ప్రాంగణం.

బంగ్లాదేశ్ ఇస్కాన్ ప్రతినిధి చిన్మయ్ కృష్ణదాస్ అరెస్ట్ అప్రజాస్వామికమని జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి శంతన్ రామరాజు అన్నారు. బంగ్లాదేశ్ లో మైనార్టీలపై జరుగుతున్న దాడికి నిరసనగా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం మహబూబాబాద్ అధ్యక్షులు సింగని అశోక్ స్వామి ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమంలో శంతన్ రామరాజు పాల్గొన్నారు.

ఈసందర్భంగా శంతన్ రామరాజు మాట్లాడుతూ మనదేశం ఇరుగుపొరుగు దేశాలతో ఎన్నో సమస్యలు ఎదుర్కొంటోందన్నారు. భారత అనుకూల షేఖ్ హసీనా ప్రభుత్వం కూలిపోయిన తర్వాత బంగ్లాదేశ్ లో హిందువులపై, ఆలయాలపై దాడులు పెరగడందారుణమన్నారు.ప్రపంచానికి కృష్ణతత్వాన్ని బోదిస్తూ కొన్ని కోట్లమందికి అన్నం పెడుతూ, విపత్తుల సమయంలో ప్రజలకూ ప్రభుత్వాలకు అపన్నహస్తం అందిస్తున్న ఇస్కాన్ సంస్థపై కక్ష కట్టడం సరైంది కాదన్నారు. ప్రేమతత్వాన్ని బోధించే ఇస్కాన్ సంస్థపై దేశద్రోహం కేసుపెట్టి సంస్థ ప్రతినిధి చిన్మయ్ క్రిష్ణదాస్ ను అరెస్ట్ చెయ్యడం హిందూ మైనార్టీలపై బంగ్లా ప్రభుత్వ నిరంకుశత్వ వైఖరిని తెలియజేస్తోందన్నారు. నిత్యం మనపై బురద జల్లే పాకిస్థాన్ తో పాటు ప్రపంచ వ్యాప్తంగా 150కిపైగాదేశాలలో ఇస్కాన్ సేవలందిస్తోందన్నారు. అమెరికా, చైనా కుట్రలకు బంగ్లాదేశ్ పావుగా మారిందనే విషయాన్ని అక్కడి పాలకులు గుర్తించక పోవడం దురదృష్టకరమన్నారు. ప్రదాని మహ్మద్ యూనిస్ చర్యలు హిందువుల పట్ల షాపాలుగా మారాయని విచారం వ్యక్తం చేశారు.

బంగ్లా పరిణామాలనుఅంచనా వెయ్యడంలో కేంద్రప్రభుత్వం విఫలమైందన్నారు. కనీసం ఐక్యరాజ్యసమితి అయినా జోక్యం చేసుకుని బంగ్లా మైనార్టీ హిందువులను, బంగ్లా భవిష్యత్తును కాపాడాలన్నారు. అదేవిధంగా కెనెడాలోని జస్టిన్ ట్రూడో ప్రభుత్వం భారత వేర్పాటువాద శక్తులకు అండగా నిలుస్తోందని ఆగ్రహం వెళ్లగక్కారు. అక్కడి హిందువులు, ఆలయాలపై ఖలిస్తానీ మద్దతు దారులతో దాడులు చేయించడం అత్యంత హేయమైన చర్యని అన్నారు. మోడీ సర్కార్ విదేశాంగ విధానంలో అవలంబిస్తున్న కొన్ని పద్ధతులను వ్యతిరేకించే శక్తులు అంతిమంగా సనాతన ధర్మాన్ని లక్ష్యంగా మార్చుకోవడం పట్ల ఆందోళన వెలుబుచ్చారు.

ఏదేమైనా ప్రపంచ వ్యాప్తంగా హిందూ సమాజంపై జరుగుతున్న దాడిని ప్రతి భారతీయుడు వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు.

ఇంకా ఈ కార్యక్రమంలో నలమాస విక్రం గౌడ్, గంధ్రాతి మల్లేష్, బయ్య రామకృష్ణ, కొండి సాయికిరణ్ నేత, అయోధ్య శ్రీనివాస్, రమేష్, పుచ్చ బాలక్రిష్ణ, కిరణ్ తేజ్, శ్రీనివాస్ లతో పాటు అయ్యప్పస్వామి భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ సిబ్బంది సాయిలు కుటుంబానికి సమ్మి గౌడ్ ఫౌండేషన్ పరామర్శ

మహాబూబాబాద్ జిల్లా ప్రతినిధి

జనసముద్రం న్యూస్ నవంబర్ 29

మహాబూబబాద్ జిల్లా కేసముద్రం మండలంలో పేదల కుటుంబాలకు సమ్మయ్య గౌడ్ సేవలు అభినందనీయం – యువ నాయకులు బత్తుల నరేష్ అనంతరం సాయిలు కుటుంబానికి 1క్వింటా బియ్యం నెలసరి నిత్యావసర వస్తువులు అందజేత

కేసముద్రం మండలం అర్పణ పల్లి గ్రామానికి చెందిన పందుల సాయిలు గత 30 సంవత్సరాల నుండి గ్రామపంచాయతీ సిబ్బంది గా పనిచేస్తున్న తను ఇటీవల అనారోగ్యంతో మరణించగా సాయిలు భార్య ఉప్పలమ్మ, కుమార్తెలు కనక లక్ష్మి శాంతమ్మ,ఎల్లమ్మ, దేవమ్మ లను పరామర్శించి సాయిలు పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని నివాళులుఅర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించారు గోపా డివిజన్ అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్.అనంతరం వారి కుటుంబానికి 1క్వింటా బియ్యం నెలకు సరిపడా నిత్యవసర వస్తువులను అందజేసి వారి కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటానని భరోసా కల్పించారు.

ఈ సందర్భంగా యువ నాయకులు బత్తుల నరేష్ మాట్లాడుతూ సమ్మయ్య గౌడ్ బడుగు బలహీన అట్టడుగువర్గాలకుఆశాజ్యోతిగాకులమతాలకతీతంగా , రాజకీయాల కతీతంగా పేద కుటుంబాలకు ఆపద్బాంధవుడిగా అండగా ఉంటూ వారికి సహాయంఅందిస్తున్న సమ్మయ్య గౌడ్ మంచితనాన్ని, ఔన్నత్యాన్ని అభినందిస్తూ కృతజ్ఞతలు తెలిపారు..

ఈ పరామర్శలో సమ్మి గౌడ్ వెంట ఫౌండేషన్ గౌరవ సలహాదారులు సామల నర్సయ్య,ఎర్రం శెట్టి అశోక్,కొండేటికళాధర్,పబ్బతిప్రశాంత్‌గౌడ్,బబ్బురు ఉప్పలయ్య,మోడం రాజు,ఎస్కే జాని,వెలుగొండ కరుణాకర్‌బిర్రు సుదర్శన్,గుండాల కృష్ణస్వామి,మచ్చ భద్రయ్య,ఎండి సైదులు, గంధం వెంకన్న, గంధసిరి యాదగిరి,వేల్పుగొండఅశోక్, వేముల నవీన్,లాజరు, గుర్రాల భద్రయ్య,గంధం సంతోష్,శ్రీనివాస్, కాటయ్య,సురేష్, యాకయ్య,కంచ కటయ్య,దుర్గమ్మ తదితరులు పాల్గొన్నారు..

ఉద్యోగి సర్వీస్ రిజిస్టర్ ఇవ్వకూడదా ?

- సదరు ఉద్యోగి ప్రభుత్వ ఉద్యోగి కాదా ?

- ప్రజలు కట్టే పన్నుల ద్వారానే ప్రభుత్వ అధికారులకు జీతం రావట్లేదా?

జనసముద్రం న్యూస్ : నవంబర్ 29

పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్)

పెద్దపల్లి మద్య నిషేధ (అబ్కారి) ఇన్స్పెక్టర్ కార్యాలయంలోని ఈ సరిత అధికారికి సంబంధించి సర్వీస్ రిజిస్టర్ నకలు వివరాలు ఇవ్వాలని స.హ.చట్టం కార్యకర్త , సోషల్ వర్కర్ బొబ్బిలి సత్యనారాయణ తేదీ:15 అక్టోబర్ 2024 రోజున పెద్దపల్లి జిల్లా మద్య నిషేధ మద్యపాన అధికారి కార్యాలయానికి ఆర్టిఐ దరఖాస్తు చేశారు. అట్టి దరఖాస్తుపై జిల్లా మద్య నిషేధ మద్యపాన అధికారి కార్యాలయం పెద్దపల్లి ప్రజా సమాచార అధికారికె.సునీతసమాచారలేఖఆర్.సి.సి.నెం.06/2024/పి అండ్ ఇఎక్స్/పిడిపిల్ తేదీ:12 నవంబర్ 2024లేఖను పంపించారు. అట్టి లేఖ తేదీ:18 నవంబర్ 2024 రోజున బొబ్బిలి సత్యనారాయణకు చేరింది. ఆ లేఖలో ఆర్టిఐ సెక్షన్ 7 , 8 ప్రకారం సర్వీస్ పుస్తకం అనేది ఎంప్లాయ్ వ్యక్తిగత వివరాలు అయినప్పటికీని ఇటి సమాచారం వలన ప్రజా ప్రయోజనం లేనందున వివరాలు ఇవ్వడం జరగదని తెలిపారు. ఇట్టి లేఖ పై బొబ్బిలి సత్యనారాయణ మాట్లాడుతూ జిల్లా మద్య నిషేధ మద్యపాన అధికారి కార్యాలయం పెద్దపల్లి ప్రజా సమాచార అధికారి కె.సునీత పంపించిన లేఖలో నేను కోరిన అంశాల వివరాలు లేఖలో ఎక్కడ తెలుపలేదని ఆర్టిఐ సబ్ సెక్షన్లను కూడా లేఖలో తెలుపలేదని దరఖాస్తుదారునికి పంపించే లేఖలో సమాచారాన్ని వారికి నచ్చినట్టుగా రాసుకున్నారు.

కార్యాలయంలో ఆర్టిఐ దరఖాస్తు తీసుకోలేని అధికారులు ప్రజా ప్రయోజనం గురించి ఎలా మాట్లాడుతారు..!

మొదటగా బొబ్బిలి సత్యనారాయణ తాను ఆర్టిఐ దరఖాస్తు చేసే క్రమంలో పెద్దపల్లి జిల్లా మద్య నిషేధ మద్యపాన అధికారి కార్యాలయానికి ప్రత్యక్షంగా వెళ్లి ఆర్టిఐ దరఖాస్తు పెడితే అసలు కార్యాలయంలో ఎవ్వరి కూడా తన దరఖాస్తు తీసుకోలేదని కార్యాలయంలో ఉన్న సిబ్బంది , పై అధికారులకు ఫోన్ చేసి అడగడంతో పై అధికారి తీసుకోవద్దని చెప్పడంతో తన ఆర్టిఐ దరఖాస్తు కార్యాలయంలో తీసుకోలేదని తాను రిజిస్టర్ పోస్టు ద్వారా మళ్ళీ తన దరఖాస్తును అదే రోజు పంపించారనిఒకఆర్టిఐ దరఖాస్తును కార్యాలయంలో తీసుకోలేని జిల్లా మద్య నిషేధ, మద్యపాన నిషేధ అధికారి కార్యాలయం పెద్దపల్లి వారు ప్రజా ప్రయోజనం గురించి ఎలా మాట్లాడతారని బొబ్బిలి సత్యనారాయణ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగం అనేది వ్యక్తిగతం కాదు ?

ప్రజలకు జవాబుదారితనంగా ఉండాల్సిన బాధ్యత ప్రభుత్వ అధికారులదే పన్నుల రూపంలో ప్రజలు కట్టే ప్రతి రూపాయి ద్వారానే ప్రభుత్వ పాలన , ప్రభుత్వం నడుస్తుంది ప్రభుత్వ అధికారులకు జీతం వస్తుందని మరిచిపోవద్దని ఏ ఉన్నత అధికారులు , రాజకీయ నాయకులు ప్రభుత్వ ఉద్యోగులకు జీతం ఇవ్వరని ఆ విషయాన్ని గమనించాలని పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా ఉన్న గ్రామాలలో అక్రమ బెల్ట్ షాపుల నిర్వహణ జరుగుతుందని వారి వారి గ్రామాల నుండి ప్రజలు ఫిర్యాదులు ఇస్తే ఎక్కడ తనిఖీలు చేశారని ? గ్రామాల్లో విపరీతంగా అక్రమ బెల్ట్ షాపుల నిర్వహణ జరుగుతుందని ప్రజా ప్రయోజనం పరంగా అక్రమ బెల్ట్ షాపుల నిర్మూలన చేస్తున్నారా ? అని బొబ్బిలి సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు.

యథా స్థానంలోకే కూరగాయల మార్కెట్.

పాత కూర గాయల మార్కెట్లో గిరాకీ అంతంత మాత్రమే.

జనసముద్రంన్యూస్ ,29 నవంబర్

జమ్మికుంట (టౌన్) ప్రతినిధి:

కరీంనగర్ జిల్లాలోని హుజురాబాద్ నియోజకవర్గం లో గల ప్రముఖ వ్యాపార కేంద్రమైన జమ్మికుంటలో కూరగాయల మార్కెట్ యథా స్థానంలోకి రావడం జరిగింది. జన సమ్మర్థం గల జమ్మికుంట గాంధీ చౌరస్తా ఆవాస ప్రాంతంలోనే కూరగాయల వ్యాపారం కొనసాగించడంతో గిరాకీ మెండుగా వస్తున్నట్లు తెలుస్తోంది.

గతంలో జమ్మికుంట మున్సిపల్ శాఖ పాత వ్యవసాయమార్కెట్ ఆవాస ప్రాంతంలో కూరగాయల వ్యాపారం కొనసాగించాలని ఆదేశించడంతో కూరగాయలకు గిరాకీ లేకపోవడంతో వ్యాపారం సాగక పోవడంతో విలవిల్లాడారు. పూర్వకాలం నుండి ఈ ప్రాంతంలోనే కూరగాయల వ్యాపారం కొనసాగించిన సాంప్రదాయాలు ఉన్న విషయం విధిథమే. చిరు వ్యాపారులపై చిన్న చూపు చూడడం తగదని వ్యాపారస్తులుతమతమఆవేదనను వెల్లబోసుకుంటున్నారు.

ప్రతి వారంలో మంగళవారం జరిగే వారసంతలో జమ్మికుంట– వీణవంక మార్గంలో రద్దీగా వ్యాపారం కొనసాగుతున్న అంశంలో ప్రత్యామ్నాయ మార్గాలు అన్వేషించాలని వ్యాపారస్తులు, కొనుగోలు దారులు జమ్మికుంట మున్సిపల్ శాఖను వేడుకుంటున్నారు. జమ్మికుంట మున్సిపల్ శాఖ, పోలీస్ శాఖ ఏ మేరకు స్పందిస్తదో వేచి చూడాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది.

ధాన్యం డబ్బులు త్వరగా చెల్లించేలా చర్యలు: మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

జనసముద్రం న్యూస్ జైపూర్:
ధాన్యం విక్రయించిన రైతులకు వెంటనే ఆన్ లైన్ చేసి త్వరగా డబ్బులు వచ్చేలా చర్యలు తీసుకోవాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అధికారులను ఆదేశించారు.
శుక్రవారం రోజున భీమారం మండలం లోని మద్దికల్ ఆరేపల్లి పోలంపల్లిసుంకరపల్లిధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు ఇప్పటివరకు భీమారం మండలంలో చేపట్టిన ధాన్యం కొనుగోలు మిల్లులకుతరలింపు ఆన్లైన్ నమోదు రైతులకు నగదు చెల్లింపులగురించిఅధికారులనుఅడిగితెలుసుకున్నారు జిల్లాలో ధాన్యం విక్రయించిన రైతులకు నగదు

చెల్లింపులోఎలాంటి ్యం లేకుండా చూడాలన్నారు సన్న రకంధాన్యానికి ప్రభుత్వం ప్రకటించిన బోనస్ డబ్బులు కూడా వెంటనే జమ అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు వారి వెంట భీమారం తహసిల్దార్ సదానందం ఏపీవో త్రయంబకేశ్వర్ భీమారం రెవెన్యూ ఇన్స్పెక్టర్ స్రవంతి ఉన్నారు

రైతు సేవా సహకార సంఘంపై అవినీతి ఆరోపణలు చేసిన డైరెక్టర్ ధర్మారెడ్డి

మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (నవంబర్.29)
జనసముద్రం న్యూస్
ఘట్కేసర్ మండల్ ఘట్కేసర్ రైతు సేవా సహకార సంఘం లిమిటెడ్ ఘట్కేసర్ మండల్ శుక్రవారం రోజున సహకార సంఘం డైరెక్టర్ల సమావేశము చైర్మన్ అధ్యక్షతన నిర్వహించినారు.
ఈ కార్యక్రమానికి అందరూ డైరెక్టర్లు హాజరైనారు రైతుసమస్యలను చర్చిస్తున్న సమయంలో ఏ దులాబాదు డైరెక్టర్ చందుపట్ల ధర్మారెడ్డి సహకార సంఘంలో జరుగుతున్న అవినీతి అక్రమాల విషయములో ప్రస్తావిస్తుండగా చైర్మన్ అతని వాదన వినిన తర్వాత బయటికి వెళ్ళు లేకుంటే పోలీసులు పిలిపిస్తానని అతన్ని మందలించినారు.సమావేశంలో పాల్గొన్నప్పుడు రిజిస్టర్ లో సంతకం చేయాలి కానీ ధర్మారెడ్డి సంతకం చేయడానికి నిరాకరించడంతో రిజిస్టర్లో సంతకం కూడా చేయనీయకుండా బయటికి వెళ్ళమని హెచ్చరించినారు.సమావేశంలో తోటి డైరెక్టర్లు మరియు వైస్ చైర్మన్ కూడా ఉన్నారు ఎవరూ కూడా స్పందించలేదని రైతుల పక్షపాతినైన నన్నే బయటికి వెళ్ళిపో అని చైర్మన్ చెప్పడం ఎంతవరకు సమంజసమని తన ఆవేదన మీడియా ముందుకు తెలియపరిచారు.ఈ సందర్భంగా మీడియా వారు చైర్మన్ ను అడుగగా వివరణ ఇస్తూ ప్రతి సమావేశంలో ధర్మారెడ్డి ఏదో ఒక అంశం లేవనెత్తుతూ దానిపై రాద్ధాంతం చేస్తున్నాడని తనకు పై నాయకుల అండదండలు ఉన్నాయని అందుకే ప్రతిసారి మీటింగులో గొడవకు దిగుతున్నాడు అని చైర్మన్ మరియుతోటి డైరెక్టర్లుఅన్నారు.

మహిళల హక్కులకై ఉద్యమించండి

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ నవంబర్ 29
మహాబూబబాద్ జిల్లా ప్రగతిశీల మహిళా సంఘం (పిఓడబ్ల్యు).మహిళలు తమకు సాధనకై సమరశీల పోరాటాలు నిర్వహించాలని ప్రగతిశీల మహిళా సంఘం(పి ఓ డబ్ల్యు) జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఊకె పద్మ, గుజ్జు కృష్ణవేణి లు పిలుపునిచ్చారు. ప్రగతిశీల మహిళా సంఘం మహబూబాబాద్ పట్టణ మహాసభ శివారపు శారద అధ్యక్షతన నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళ లకు 33 శాతం రిజర్వేషన్లు పకడ్బందీగా అమలుచేయాలనివాటినిమహిళలుఉపయోగించుకొని వారి హక్కుల సాధనకై ప్రగతిశీల ఉద్యమలు చేయాలని రాష్ట్రంలో దేశంలో మహిళలపై జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. అనంతరం పట్టణ నూతన కమిటీని

ఎన్నుకున్నారు.
పట్టణ కమిటీ అధ్యక్షురాలు బట్టుబిన్నమ్మ కార్యదర్శి పొన్నం రమ ఉపాధ్యక్షురాలు శివారపు శారద సహాయ కార్యదర్శి ధనసరి నాగమణి కోశాధికారి చిలుక మౌనిక పట్టణ సభ్యురాలు జర్పుల అరుణ ,మాలోత్ ప్రమీల, పద్మ, పత్రి రాధమ్మ, హైమ, మనీషా,మాధవి ,ఈశ్వరమ్మ, సునీత, రాజేశ్వరి లను ఎన్నుకొన్నారు

వంట శాలను పరిశుభ్రంగా ఉంచాలి

జనసముద్రం న్యూస్ నవంబర్ 29
చిన్నశంకరంపేట్మండలం మెదక్ జిల్లా: విద్యార్థులకు వడ్డించే పాత్రలను పరిశుభ్రంగా ఉంచాలని చిన్నశంకరంపేట మండలం మడూరు జడ్.పి.హెచ్.ఎస్ ఉన్నత పాఠశాల కాంప్లెక్స్ హెచ్ఎం రవీందర్ రెడ్డి సూచించారు. శుక్రవారం గజగట్లపల్లి లోని ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేసి, వంటశాలను పరిశీలించి నిర్వాహకులకు సూచనలు చేశారు. పరిశుభ్రమైన కూరగాయలను తెచ్చి వండాలని, నాణ్యమైన భోజనాన్ని పెట్టకపోతే చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో గజగట్లపల్లి స్కూల్ హెచ్ఎం గాలయ్య పాఠశాల సిబ్బంది ఉన్నారు.

దీక్ష దివస్ కార్యక్రమంలో పాల్గొన్న బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చింతల

యాదాద్రి జిల్లా భువనగిరి నవంబర్.29,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి: జనసముద్రం న్యూస్ భువనగిరి పట్టణంలో దీక్ష దివస్ కార్యక్రమంలో పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ కెసిఆర్ నవంబర్ 29,2009 దీక్ష దివాస్, దివాస్ అంటే రోజు ఆ రోజు నుండి కెసిఆర్ దీక్ష చేస్తేనే తెలంగాణ రాష్ట్ర వచ్చింది.అలాంటి వ్యక్తిని మనం కడుపులో పెట్టుకొని కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరి మీదా ఉంది.బిఆర్ఎస్ కార్యకర్తలు ఎవ్వరికీ భయపడొద్దు ధైర్యంగా ఉండాలి.రానున్న కాలంలో ప్రజలే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తిరస్కరిస్తారు.వచ్చే ఎన్నికల్లో మన పార్టీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా బిఆర్ఎస్ నాయకులు కుతడి సురేష్,వాల్లపు విజయ్,గాజుల నవీన్,మనోహర్ ఉన్నారు.

జిల్లా గ్రంథాలయ చైర్మన్ అవేస్ చిస్తీకి ఘన సన్మానం

యాదాద్రిభువనగిరిజిల్లా నవంబర్.29, భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి: జనసముద్రం న్యూస్ భువనగిరి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పట్టణ ఉపాధ్యక్షులు పోకల యాదగిరి ఆధ్వర్యంలో జిల్లా గ్రంథాలయ కమిటీ చైర్మన్ ఎండి.అవేస్ చిస్తీకి ఘనంగా సన్మానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

స్టేట్ లెవల్ హ్యాండ్ బాల్ జూనియర్ మీట్ కు ఎంపికైన సైనిక్ స్కూల్ విద్యార్థులు

చొప్పదండి(జనసముద్రం న్యూస్):
తేది:29.11.2024 సిరిసిల్లలో జరిగిన డిస్ట్రిక్ట్ అసోసియేషన్ హ్యాండ్ బాల్ జూనియర్ మీట్ సెలెక్షన్స్ లో మహబూబ్నగర్ జిల్లాలోని జడ్చర్లలో ఈనెల 29వ తేదీ నుండి డిసెంబర్ 1వ తేదీ వరకు జరిగే స్టేట్ లెవల్ అసోసియేషన్ హ్యాండ్ బాల్ జూనియర్ మీట్ కు చొప్పదండి మండల కేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల సైనిక పాఠశాల రుక్మాపూర్ కు చెందిన ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం విద్యార్థి మాస్టర్ హేమంత్ మరియు రెండో సంవత్సరం విద్యార్థి మాస్టర్ రిషి ప్రీతం ఎంపికయ్యారు. ఈ విద్యార్థులను పాఠశాల డైరెక్టర్ కర్నల్ కేసి.రావు, ప్రిన్సిపల్ జి.కాళహస్తి, శ్రీనివాస్ ఎస్పిపి, పిడి. ఇనాక్ బాలసుందర్రావు, పిఈటి విక్రమ్ మరియు సిబ్బంది అభినందించారు.

అంగన్వాడి కేంద్రంలో శుక్రవారం సభ

చొప్పదండి(జనసముద్రం న్యూస్)నవంబర్.29,:
చొప్పదండి మున్సిపల్ పరిధిలోని తొమ్మిదవ అంగన్వాడి కేంద్రంలో శుక్రవారం సభ నిర్వహించాము ఈ కార్యక్రమంలో పోషకాహార ప్రాముఖ్యత పోషకాహార లోపంతో ఉన్న పిల్లలు, రక్తహీనత, పూర్వ ప్రాథమిక విద్య ప్రభుత్వ ఆస్పత్రి ప్రసవాలు నార్మల్ డెలివరీ ఆరోగ్య మహిళ ప్రోగ్రాం గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమాలలో పిల్లలకి కౌన్సిలర్ మానస దుస్తుల పంపిణీ కార్యక్రమం జరిపించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ రమాదేవి, డాక్టర్ సమత, వెంకటస్వామి, అంగన్వాడి టీచర్ కోమలా మల్లీశ్వరి ఏఎన్ఎం విజయ, మున్సిపల్ వార్డ్ ఆఫీసర్ మధుసూదన్ ఆయా అంజమ్మ లావణ్య ఉమా ఆశ కార్యకర్తలు తల్లులు హాజరయ్యారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

జనసముద్రం న్యూస్,నవంబర్.29,
జైపూర్ మండలంలోని టేకుమట్ల గ్రామంలో డిసిఎంఎస్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రారంభించారు టేకుమట్ల మాజీ సర్పంచ్ గోనె నరసయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల వారిగా ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు చేసిందని కావున రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు ధాన్యం విక్రయించి లాభాలు పొందాలని సన్న రకం ధాన్యం కు క్వింటాల్ కు 500 బోనస్ ఇవ్వడం జరుగుతుందని దీని రైతుల సద్వినియోగం చేసుకోవాలని కోరారు
ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు

మహమ్మద్ ఫయాజ్ చల్ల విశ్వంబర్ రెడ్డి మార్త మారుతి బల్ల వెంకటేష్ గూడెల్లి శ్రీనివాస్ రెడ్డి నడిపెల్లి శ్రీనివాసరావు పాత ప్రశాంత్ పాల్గొన్నారు

దీక్ష దివస్ కార్యక్రమంలో పాల్గొన్న బీబీనగర్ నాయకులు

యాదాద్రి భువనగిరి జిల్లా
నవంబర్.29,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి: జనసముద్రం న్యూస్ భువనగిరి పట్టణంలోని ప్రిన్స్ చౌరస్తాలో భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైల శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన దీక్ష దివస్ కార్యక్రమంలో బీబీనగర్మండలానికిచెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఎరుకల సుధాకర్ గౌడ్,మండల మాజీ రైతు సమన్వయ సమితి కోఆర్డినేటర్ బొక్క జైపాల్ రెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ కొంతం లింగయ్య గౌడ్,రాష్ట్ర నాయకులు గాదే నరేందర్ రెడ్డి,ఆకుల ప్రభాకర్,మండల పార్టీ అధ్యక్షులు రాచమల్ల శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి చింతల సుదర్శన్ రెడ్డి,మాజీ మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు తంతరపల్లి అంజయ్య గౌడ్,మంచాల రవికుమార్,మండల గొర్రెల మేకల పెంపకదారుల సంఘం అధ్యక్షులు సోము రమేష్ కురుమ,నాయకులు జక్కి నాగేష్,బద్దం శేఖర్ రెడ్డి,ఎర్ర శేఖర్ రెడ్డి,ముసుకుంట్ల సత్యనారాయణ గౌడ్,ఆల్వ లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బిఆర్ఎస్ సభ్యత్వ బీమా చెక్కును అందజేసిన మాజీ ఎమ్మెల్యే పైళ్ల

యాదాద్రి భువనగిరి జిల్లా
భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:
జనసముద్రం న్యూస్ ,నవంబర్.29,
వలిగొండ మండలం నాగారం గ్రామానికి చెందిన టిఆర్ఎస్ పార్టీ కార్యకర్త దేశపాక యాదగిరి మరణించడంతో అతనికి బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వం ఉండడంతో శుక్రవారం రోజున బిఆర్ఎస్ సభ్యత్వ బీమా రెండు లక్షల రూపాయల చెక్కును భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి చేతుల మీదుగా వారి అన్న సైదులుకు అందజేయడం జరిగింది.

దీక్ష దివస్ కార్యక్రమంలో పాల్గొన్న నెమరగోముల జియాపల్లి నాయకులు

యాదాద్రి భువనగిరి జిల్లా నవంబర్.29,
భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:
జనసముద్రం న్యూస్ బీబీనగర్:-
భువనగిరి పట్టణంలోని ప్రిన్స్ చౌరస్తాలో భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన దీక్ష దివస్ కార్యక్రమంలో బీబీనగర్ మండలం నెమరగోముల, జియాపల్లి గ్రామాలకు చెందిన మాజీ సర్పంచ్ & పిఎసిఎస్ డైరెక్టర్ సంకూరి నాగరాజు,మాజీ ఎంపిటిసి ఎరుకల బాలకృష్ణ గౌడ్,మాజీ సర్పంచ్ వరిగంటి కుమార్,నాయకులు ఆమిదాల శ్రీధర్ గౌడ్,గొట్టిముక్కల నరేందర్ రెడ్డి,కొరిమీల్ల గణేష్ రెడ్డి,ఆమిదాల సౌశిల్ గౌడ్,ఎండి యూసుఫ్,జంగయ్య,గోవింద్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

హోటల్ లో ఫుడ్ సేఫ్టీ అధికారులు తనిఖీలు

యాదాద్రి భువనగిరి జిల్లా
భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:
జనసముద్రం న్యూస్,నవంబర్.29,
భువనగిరి పట్టణంలోని రామస్వామి హోటల్ లో ఫుడ్ సేఫ్టీ అధికారులు భోజనం చేస్తుండగా అన్నంలో వెంట్రుకలు రావడంతో తనిఖీలు చేశారు.నాణ్యత ప్రమాణాలు పాటించడం లేదని జరిమానా విధించారు. తనిఖీల్లో ఉమ్మడి నల్లగొండ జిల్లా ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ జ్యోతిర్మయి,యాదాద్రి భువనగిరి జిల్లా ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ స్వాతి,సుమన్,కళ్యాణ్ పాల్గొన్నారు.

అన్నదాన ట్రస్టుకు విరాళం అందజేత

చొప్పదండి(జనసముద్రం న్యూస్):
చొప్పదండిలోని శ్రీ వేంకటేశ్వర మణికంఠ ఆలయ అన్నదాన ట్రస్టు ఏర్పాటు కు చొప్పదండి పట్టణానికి చెందిన గుర్రం విజయలక్ష్మి- చంద్రారెడ్డి కుటుంబ సభ్యులు రూ. 54,116/- ఆలయ కమిటీ అధ్యక్షులు బొడిగె వెంకటేష్ గౌడ్ మరియు కమిటీ సభ్యులకు అందజేశారు.
ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ మాట్లాడుతూ శ్రీ వెంకటేశ్వర మణికంఠ ఆలయ అన్నదాన ట్రస్ట్ ఏర్పాటుకు దాతలు స్వచ్ఛందంగా ముందుకు రావడం అభినందనీయమని అన్నారు. దాతలు ముందుకు వచ్చి ఆలయ అభివృద్ధికి తోడ్పడాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన కార్యదర్శి చేపూరి సత్యనారాయణ, ఉపాధ్యక్షులు బొడిగె వెంకన్న, ఎన్నం మునిందర్, దండె సత్యానందం, పోరండ్ల భాస్కర్, కత్తి రమేష్, గుర్రం శ్రీనివాస్ రెడ్డి, పిట్టల మల్లేశం మరియు ఆలయ కమిటీ సభ్యులు, స్వాములు పాల్గొన్నారు.

H.O. Mobile : 9494184136
JANASAMUDRAM NEWS
Telugu Daily
RNI APTEL : 16151
జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
Published by Rajeshwari Publications
www.janasamudram.com fb/janasamudram 9494184136

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram